# వి.ఐ. లెనిన్

# రెండవ ఇంటర్నేషనల్ పతనం



బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్టు

వి. ఐ. లెనిన్

# రెండవ ఇంటర్నేషనల్ పతనం

బత్తుల వెంకటేశ్వర రావు
మెమోరియల్ ట్రస్టు
రిజిష్టరు నెం. 181/83
సత్తుపల్లి- ఖమ్మం జిల్లా

-0037

"ప్రగతి" ప్రచురణాలయం
మాస్కో 1976

అనువాదం: రాచమల్లు రామచంద్రారెడ్డి

ఈ అనువాదం లెనిన్ సంపూర్ణ రచనల రష్యన్ అయిదవ కూర్పు పాఠాన్ని అనుసరించింది.

ప్రచురణకర్తలు

౩౬౦౦ -

© తెలుగు అనువాదం "ప్రగతి" ప్రచురణాలయం 1976

సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది

Л $\frac{10102-282}{014(01)\ 76}$ 652—76

ఇంటర్నేషనల్ పతనం ఒకోసారి కేవలం ఆ విషయంయొక్క లాంఛనగత పార్శ్వంగా గ్రహించబడుతుంది — యుద్ధమగ్న దేశాల సోషలిస్టు పార్టీల మధ్య అంతర్జాతీయ సంబంధాలలో అంతరాయమూ, ఒక అంతర్జాతీయ కాన్ఫరెన్సును గానీ, "అంతర్జాతీయ సోషలిస్టు బ్యూరో"ను[1] గానీ సమావేశపరచడం అసాధ్యం కావడమూ, వగైరాగా. చిన్న తటస్థ దేశాలలోని కొందరు సోషలిస్టులకూ, బహుశా ఆ దేశాలలోని అధికారిక పార్టీలలో మెజారిటీకి కూడా, అలాగే అవకాశవాదులకూ, వాళ్ల సమర్థకులకూ వున్న అభిప్రాయం యిది. ప్రగాఢమైన కృతజ్ఞతకు అర్హమైన నిస్సంకోచత్వంతో యీ స్థావరాన్ని వి. కొసోవ్స్కీ రష్యన్ పత్రికావళిలో సమర్థించినాడు — బుండ్‌కు చెందిన 'సమాచార పత్రిక'[2] నం. 8లో. దీని సంపాదకులు తాము రచయితతో విభేదించినట్లు సూచించేదేమీ అనలేదు. జాతీయవాదాన్ని సమర్థించడంలో కొసోవ్స్కీ యుద్ధ పద్దులకు వోటుచేసిన జర్మన్ సోషల్ డెమోక్రట్లను సమర్థించడం వరకు పోయినాడు. అనేక కార్మికులు చివరకు బుండ్‌యొక్క బూర్జువా జాతీయవాద స్వభావాన్ని గుర్తించడానికి యిది తోడ్పడుతుందని ఆశించుదాం.

వర్గచైతన్య పూరిత కార్మికులకు సోషలిజం అనేది గురుతరమైన విశ్వాసం — పెటీ బూర్జువా రాజీ ధోరణి ఆకాంక్షలనూ, జాతీయవాద ప్రతిపక్ష ఆకాంక్షలనూ కప్పిపుచ్చడానికి అనుకూలమైన ముసుగు కాదు. ఇంటర్నేషనల్ పతనంద్వారా వాళ్లు తమ విశ్వాసాలకు అత్యధిక భాగం సోషల్ డెమోక్రటిక్ పార్టీలు చేసిన లజ్జాకరమైన ద్రోహాన్ని, ష్టుట్‌గార్ట్, బాసెల్ అంతర్జాతీయ మహాసభలలో[3] అవి చేసిన ఉపన్యాసాలలోనూ, యీ మహాసభల తీర్మానాలలోనూ, వగైరాలలోని అత్యంత ఆడంబరమైన ప్రకటనలకు చేసిన ద్రోహాన్ని, అర్థం చేసుకుంటారు. యీ ద్రోహాన్ని యెవరూ గమనించరంటే, దీనిని గమనించ గోరని వాళ్లూ, గమనించడం తమకు అనుకూలంగా వుండనట్టివాళ్లూ మాత్రమే. సమస్యను మనం శాస్త్రీయ పద్ధతిలో రూపొందిస్తే, అనగా ఆధునిక సమాజంలోని వర్గ సంబంధాల దృష్ట్యా రూపొందిస్తే, అత్యధిక భాగం సోషల్ డెమోక్రటిక్ పార్టీలూ, ప్రప్రథమంగా

వాటి అగ్రభాగాన జర్మన్ పార్టీ — రెండవ ఇంటర్నేషనల్ పార్టీలలో కెల్లా పెద్దదీ, పలుకుబడి గలదీ — కార్మికవర్గానికి వ్యతిరేకంగా తమ మిలిటరీ అధిష్ఠాన వర్గాల, తమ ప్రభుత్వాల, తమ బూర్జువావర్గాల పక్షం వహించినాయని చెప్పవలసి వుంటుంది. యిది చరిత్రాత్మక ప్రాముఖ్యం గల ఘటన, అత్యంత సమగ్రమైన పరిశీలనను అపేక్షించేది. యుద్ధాలు యెంత బీభత్సాన్నీ, దైన్యాన్నీ కలిగించినా, అవి అంతో యింతో ముఖ్యమైన యీకింది ఉపకారం చేస్తాయని చాలా కాలంగా అంగీకరింపబడింది — మానవ సంస్థలలో కలుషితమైన, కాలం తీరిన, చచ్చిన చాలా భాగాన్ని అవి నిర్దాక్షిణ్యంగా వెల్లడిస్తాయి, ముసుగు తొలగిస్తాయి, ధ్వంసం చేస్తాయి. 1914–1915 నాటి యూరపియన్ యుద్ధం నాగరిక దేశాల పురోగామి వర్గానికి తన పార్టీలలో యెంత కుళ్లి కంపుకొట్టే పుండు పుట్టిందీ, దానిలోనుండి యెంత దుర్భరమైన దుర్గంధం వచ్చేదీ వెల్లడించడంద్వారా నిస్సందేహంగా కొంత మేలు చేయడం ప్రారంభించింది.

## I

యూరప్‌యొక్క ప్రధాన సోషలిస్టు పార్టీలు తమ సకల విశ్వాసాలకూ, కర్తవ్యాలకూ ద్రోహం చేయడం వాస్తవమా? సహజంగానే యిది ద్రోహులు గానీ, వాళ్లపట్ల సుహృద్భావంగా, ఓర్పుగా తాము వుండవలసి వుంటుందని పూర్తిగా గుర్తించేవాళ్లు — లేదా అనుమానించేవాళ్లు — గానీ నిస్సంకోచంగా చర్చించేది కాదు. రెండవ ఇంటర్నేషనల్‌లోని వివిధ "అధికారు'"లకూ, రష్యన్ సోషల్ డెమోక్రట్లలోని వాళ్ల సహయోచనాశీలురకూ అది యెంత అనాహ్లాదంగా వున్నా, మనం వాస్తవాలను యెదుర్కోవాలి, విషయాలను సరైన పేర్లతో పిలవాలి; మనం కార్మికులకు సత్యం చెప్పాలి.

ప్రస్తుత యుద్ధానికి ముందు, యీ యుద్ధం వస్తుందనే ఊహతో, సోషలిస్టు పార్టీలు తమ కర్తవ్యాలూ, తమ యెత్తుగడలూ యెలా వుండాలని అనుకొన్నదీ తెలిపే వాస్తవాలేమైనా వున్నాయా? నిశ్చయంగా వున్నాయి. 1912 నాటి బాసెల్ అంతర్జాతీయ సోషలిస్టు మహాసభ అవలంబించిన తీర్మానం వుంది. అదే సంవత్సరం జరిగిన జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీయొక్క హెమ్నిత్స్ మహాసభలో అవలంబించబడిన తీర్మానంతో[4] కలిపి ఆ తీర్మానాన్ని, సోషలిజంయొక్క "విస్మృత ఆదర్శాల" జ్ఞాపికగా, పునర్ముద్రిస్తున్నాం. సకల దేశాలలోని విస్తారమైన యుద్ధవ్యతిరేక ప్రచార, ఆందోళన సారస్వతాన్ని క్రోడీకరించే ఆ తీర్మానం యుద్ధంమీదా, యుద్ధంపట్ల అవలంబించవలసిన యెత్తుగడలమీదా సోషలిస్టు అభిప్రాయాలకు అత్యంత సంపూర్ణమైన, కచ్చితమైన, అత్యంత గంభీరమైన, లాంఛనపూర్వకమైన వివరణ. నిన్నటి ఇంటర్నేషనల్‌యొక్క, యీనాటి సోషల్ జాతీయ దురహంకారంయొక్క అధికారులలో యెవ్వరికీ — హైండ్‌మన్‌కు గానీ, గెడ్‌కు గానీ, కౌట్స్కీకి గానీ, ప్లెహానొవ్‌కు

గానీ — ఆ తీర్మానాన్ని తమ పాఠకులకు జ్ఞాపకంచేసే సాహసం లేకపోవడాన్ని ద్రోహం అని వర్ణించక తప్పదు. వాళ్లు దాన్ని గురించి మౌనం వహిస్తారు, లేదా (కాట్స్కీలాగ) అముఖ్యమైన ఖండికలను ఉల్లేఖించి, నిజంగా ప్రాముఖ్యం గల ప్రతిదాన్నీ దాటవేస్తారు. ఒక వైపున అత్యంత ''వామపక్ష,'' మహా మహా విప్లవాత్మక తీర్మానాలు, మరొక వైపున యీ తీర్మానాల విషయంలో అత్యంత లజ్జారహితమైన విస్మరణ, లేదా విసర్జన — యిది ఇంటర్నేషనల్ పతనంయొక్క అత్యంతం కన్నులకు కట్టే వ్యక్తీకరణలలో ఒకటి; అదే సమయంలో యిది మునుపటి కాపట్యాన్ని శాశ్వతపరచాలనే కుయుక్తి పూరిత వాంఛకు దరిదాపుల్లో వున్న అరుదైన సరళ బుద్ధి గలవాళ్లు మాత్రమే కేవలం తీర్మానాలతో సోషలిజం ''సరిదిద్దబడ''గలదనీ, ''దాని పంథా చక్కజేయబడ''గలదనీ ప్రస్తుతం నమ్మగల రనేదానికి అత్యంత విశ్వాసకరమైన రుజువు.

యుద్ధానికి ముందు, నిన్ననే అనవచ్చు, హైండ్‌మన్ సామ్రాజ్యవాద సమర్థనవైపు మళ్లినప్పుడు, ''గౌరవనీయ'' సోషలిస్టు లందరూ అతన్ని మనస్తిమితం తప్పినవాణ్నిగా పరిగణించినారు, అతన్ని గురించి యేహ్యాభావంతో తప్ప యెవరూ మాట్లాడలేదు. యీనాడు సకల దేశాలకూ చెందిన అత్యంత ప్రముఖ సోషల్ డెమోక్రటిక్ నాయకులు పూర్తిగా హైండ్‌మన్ స్థావరానికి దిగజారినారు — అభిప్రాయాల ఛాయలలోనూ, మనస్తత్వాలలోనూ మాత్రమే వాళ్లలో వాళ్లకు భేదా లున్నాయి. ''మిస్టర్'' హైండ్‌మన్‌ను గురించి యేహ్యాభావంతో రాస్తూ, ''కామ్రేడ్'' కాట్స్కీని గురించి గౌరవంతో (లేక దాస్యభావంతోనా?) మాట్లాడేవాళ్లు — లేదా యేమీ మాట్లాడనివాళ్లు — ఉదాహరణకు 'నాషె స్లోవా'[5] రచయితల లాంటివాళ్లు, ధైర్యాన్ని అంచనా వేయడానికి, లేదా వర్ణించడానికి అంతో యింతో అనువైన పార్లమెంటరీ నుడికారం మాకు కనిపించలేదు. సోషలిజంపట్ల గౌరవమూ, దరహంమీద విశ్వాసాలూ అలాంటి వైఖరితో రాజీపడగలవా? హైండ్‌మన్‌యొక్క జాతీయ దురహంకారం బూటకమనీ, విధ్వంసకరమనీ మీకు నమ్మకముంటే, అలాంటి అభిప్రాయాలకు మరింత పలుకుబడి గల, మరింత ప్రమాదకరమైన సమర్థకుడైన కాట్స్కీమీదికి మీ విమర్శనూ, దాడులనూ యెక్కుపెట్టాలని దానినుండి యేర్పడదా?

గెడ్ అభిప్రాయాలను యిటీవల, బహుశా యెక్కడా లేనంత సవివరంగా, 'మనం కోరే శాంతి' అనే పుస్తకంలో గెడిస్టు అయిన షార్ల్ ద్యూమా వ్యక్తం చేసినాడు. పుస్తకం ముఖపత్రంమీద ''జూల్ గెడ్ ఆఫీసుయొక్క ప్రధానాధికారి'' అని తన్ను తాను వర్ణించుకున్న యితను, సహజంగానే సోషలిస్టుల మునుపటి దేశభక్తియుత ప్రకటనలను ''ఉల్లేఖిస్తాడు'' (జర్మన్ సోషల్ జాతీయ దురహంకారి డేవిడ్ మాతృదేశ రక్షణమీద అతను రాసిన తాజా పుస్తకంలో అదే పని చేస్తాడు), కానీ అతను బాసెల్ ప్రణాళికను ప్రస్తావించడు! అసాధారణంగా స్వయంసంతృప్తమైన వైఖరితో జాతీయ దురహంకార చెత్త మాట్లాడే స్లైహ

నావ్ అలాగే ఆ ప్రణాళికను గురించి మౌనంగా వున్నాడు. కౌట్స్కీ సరిగ్గా ప్లెహానావ్‌లాగే ప్రవర్తిస్తాడు: బాసెల్ ప్రణాళికనుండి ఉల్లేఖించడంలో అతను విప్లవాత్మక ఖండిక లన్నిటినీ (అనగా ప్రాణపదమైన సార మంతటినీ) తొలగిస్తాడు, బహుశా సెన్సర్‌షిప్ నిబంధనల సాకుతో.... వర్గ పోరాటాన్ని గానీ, విప్లవాన్ని గానీ ప్రస్తావించడాన్ని నిషేధించే సెన్సర్‌షిప్ నిబంధనలతో పోలీసు, మిలిటరీ అధికారులు సోషలిజం ద్రోహులకు సకాలంలో సహాయం చేసినారు!

బహుశా బాసెల్ ప్రణాళిక యీనాటి నిర్దిష్ట యుద్ధంతో సూటి సంబంధం గల నిర్దిష్టమైన సారం యేదీ, చారిత్రకమైనది గానీ, యెత్తుగడలకు సంబంధించినది గానీ లేని వట్టి విజ్ఞప్తి కాబోలు?

కాదు. బాసెల్ తీర్మానంలో యితర తీర్మానాలలోకంటె తక్కువ పొద్దుబోని వాగ్గుంఫనా, యెక్కువ నిర్దిష్టమైన సారమూ వున్నాయి. యిప్పుడు యే యుద్ధం ప్రారంభమైందో అదే యుద్ధం గురించీ, 1914–1915లో ప్రజ్వలించిన సామ్రాజ్యవాద ఘర్షణల గురించీ బాసెల్ తీర్మానం చెపుతుంది. బాల్కన్ల గురించి ఆస్ట్రియాకూ, సెర్బియాకూ మధ్య ఘర్షణ, ఆల్బేనియా గురించి ఆస్ట్రియాకూ, ఇటలీకీ మధ్య ఘర్షణ, మార్కెట్ల గురించీ, దరహంమీద వలసల గురించీ బ్రిటన్‌కూ, జర్మనీకీ మధ్య ఘర్షణ, ఆర్మీనియా గురించీ, కాన్‌స్టంటినోపుల్ గురించీ రష్యాకూ, టర్కీ, మొదలైనవాటికీ మధ్య ఘర్షణ — ప్రస్తుత యుద్ధాన్ని ముందుగా ఊహించి బాసెల్ తీర్మానం చెప్పేది యీ అన్నిటిని గురించీ. "యూరప్‌లోని గొప్ప రాజ్యాల" మధ్య జరిగే ప్రస్తుత యుద్ధం "ప్రజల ప్రయోజనాలకు కించిత్తైనా అనుగుణంగా వుందనే స్వల్పమైన సాకుతో కూడా సమర్థింపబడజాల"దని ఆ తీర్మానంనుండి యేర్పడుతుంది.

ప్లెహానావ్‌నూ, కౌట్స్కీనీ, అత్యంత అచ్చమైన, ఆధికారికమైన సోషలిస్టులలో యిద్దరిని, మనకు బాగా తెలిసినవాళ్లను తీసుకుందాం; వీళ్లలో ఒకరు రష్యన్ భాషలో రాసినారు, మరొకరు రద్దువాదులచేత[6] రష్యన్ భాషలోకి అనువదింపబడినారు. వీళ్లు యిప్పుడు (అక్సెల్‌రోడ్ సహాయంతో) యుద్ధానికి రకరకాల "జనరంజకమైన సమర్థన"లను (లేక బూర్జువా మురికి పత్రికలనుండి తీసుకొన్న వెకిలి సమర్థనలను) వెదకుతున్నారంటే, పాండిత్య భంగిమతో, మార్క్సునుండి బోలెడు బూటకపు ఉల్లేఖనలతో వీళ్లు "మార్గదర్శక ఘటనల"ను, 1813, 1870 యుద్ధాలను (ప్లెహానావ్), లేక 1854–1871, 1876–1877, 1897 యుద్ధాలను (కౌట్స్కీ), ప్రస్తావిస్తే, వాస్తవంలో, సోషలిస్టు విశ్వాసం ఛాయామాత్రంగా కూడా, సోషలిస్టు అంతరాత్మ కించిత్తు కూడా లేనివాళ్లు మాత్రమే అలాంటి వాదాలను "గురుతరంగా" తీసుకోగలరు, వాటిని సాటి లేని వంచన అనీ, కపటం అనీ,

సోషలిజంను సానివృత్తికి దించడం అనీ అనకుండా వుండగలరు! మేరింగ్, రోజా లుక్సెం బుర్గ్గుల కొత్త పత్రిక ('ఇంటర్నేషనల్'[7]) కౌట్స్కీని చిత్తశుద్ధితో విమర్శించినందుకు జర్మన్ పార్టీయొక్క కార్యనిర్వాహక వర్గం (Vorstand) దానిని శపించనీ గాక; వాండెర్ వెల్డె, ప్లెహానొవ్, హైండ్‌మన్ అండ్ కంపెనీవాళ్లు, ట్రైపుల్ ఆంటాంట్[8] పోలీసుల సాయంతో, తమ శత్రువులను అదే విధంగా శపించనీ గాక. కేవలం బాసెల్ ప్రణాళికను పునర్ముద్రించడంద్వారా మనం సమాధానం యిస్తాం; ద్రోహం అని మాత్రమే అనబడగల మార్గాన్ని నాయకులు యెన్నుకొన్నారని అది తెలియజేస్తుంది.

బాసెల్ తీర్మానం జాతీయ యుద్ధం గురించీ, ప్రజల యుద్ధం గురించీ మాట్లాడదు; యీ యుద్ధాల ఉదాహరణలు యూరప్‌లో వుండినాయి, 1789–1871 దశకు విలక్షణంగా కూడా వుండినాయి. ఆ తీర్మానం విప్లవ యుద్ధాన్ని గురించి మాట్లాడదు; యిలాంటి యుద్ధాన్ని సోషల్ డెమొక్రట్లు యెప్పుడూ విసర్జించలేదు. ఆ తీర్మానం మాట్లాడేది ప్రస్తుత యుద్ధాన్ని గురించి "పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం"యొక్క, "రాజవంశ ప్రయోజనాల"యొక్క ఫలితమూ, యుద్ధమగ్న రాజ్యాల బృందాలు రెండూ — ఆస్ట్రో-జర్మన్ బృందమూ, ఆంగ్లో-ఫ్రాంకో-రష్యన్ బృందమూ — అనుసరించిన "దురాక్రమణ విధాన"పు ఫలితమూ అయిన ప్రస్తుత యుద్ధాన్ని గురించి. వలసల కొరకు జరిగే యీ సామ్రాజ్యవాద, పరభక్షణాత్మక యుద్ధాన్ని, ప్రజల యుద్ధంగా, (యే పక్షానికైనా) ఆత్మరక్షణ యుద్ధంగా చిత్రించడానికి తన సర్వశక్తితోనూ పాటుపడుతున్న సకల దేశాల బూర్జువావర్గపు స్వార్థపూరిత అబద్ధాన్ని ప్లెహానొవ్, కౌట్స్కీ అండ్ కంపెనీవాళ్లు పునశ్చరణ చేసినప్పుడు, సామ్రాజ్యవాదేతర యుద్ధాల చారిత్రక ఉదాహరణలు ఉటంకించడంద్వారా వాళ్లు యీ యుద్ధాన్ని సమర్థించజూసినప్పుడు, వాళ్లు కార్మికులను బాహాటంగా మోసగిస్తున్నారు.

ప్రస్తుత యుద్ధంయొక్క సామ్రాజ్యవాద, పరభక్షణాత్మక, కార్మికవర్గవ్యతిరేక స్వభావానికి సంబంధించిన సమస్య యేనాడో సిద్ధాంత దశను దాటి పెరిగింది. సామ్రాజ్యవాదంయొక్క ప్రధాన లక్షణాలన్నీ, ప్రపంచ పంపకం కొరకూ, "చిన్న" జాతుల బానిసీకరణ కొరకూ వార్ధక్య పీడిత, మరణోన్ముఖ బూర్జువావర్గం చేస్తున్న పోరాటంగా, సిద్ధాంతరీత్యా అంచనా వేయబడడం మాత్రమే కాదు. యీ నిర్ధారణలు సకల దేశాల సోషలిస్టు పత్రికావళిలో వేలసార్లు పునశ్చరణ చేయబడడం మాత్రమే కాదు. ఉదాహరణకు, ఫ్రెంచి దేశస్థుడు డెలేసి, మన "మిత్ర" జాతులలో ఒకదాని ప్రతినిధి, 'ముంచుకొస్తున్న యుద్ధం' (1911!) అనే పుస్తకంలో ప్రస్తుత యుద్ధపు పరభక్షణాత్మక స్వభావం గురించి, ఫ్రెంచి బూర్జువా వర్గానికి సంబంధించి కూడా, సరళమైన మాటలలో వివరించడం మాత్రమే కాదు. యివన్నీ జరగడం మాత్రమే కాదు. బాసెల్‌లో సకల దేశాల కార్మికవర్గ పార్టీల ప్రతినిధులు సామ్రా

జ్యవాద స్వభావం గల యుద్ధం ముంచుకొస్తున్నదనే తమ అచంచల విశ్వాసాన్ని యేకగ్రీవంగా, లాంఛనపూర్వకంగా వ్యక్తం చేసి, దానినుండి యెత్తుగడలకు సంబంధించిన నిర్ధారణలు లాగినారు. యితర కారణాలతోపాటు యీ కారణంవలన మనం జాతీయ, అంతర్జాతీయ యెత్తుగడల మధ్య గల భేదంమీది అరకొర చర్చకూ (చూ: 'నాషె స్లోవొ' నం. 87, 90లలో అక్సెల్‌రోడ్ తాజా ఇంటర్వ్యూ), వగైరా, వగైరాలకు ప్రస్తావన లన్నిటినీ కూటతర్కంగా బేషరతుగా నిరాకరించాలి. యిది కూటతర్కం; యెందుకంటే, సామ్రాజ్యవాదంయొక్క సమగ్ర శాస్త్రీయ పరిశీలన వేరు — ఆ పరిశీలన యింకా జరుగుతూ వుంది, అది సారభూతంగా శాస్త్ర విజ్ఞానంలాగే అనంతమైనది. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదంతో పోరాడే సోషలిస్టు యెత్తుగడల సూత్రాలు వేరు — యివి సోషల్ డెమోక్రటిక్ వార్తాపత్రికల లక్షోపలక్షల ప్రతులలోనూ, ఇంటర్నేషనల్ తీర్మానాలలోనూ చెప్పబడినాయి. సోషలిస్టు పార్టీలు చర్చలు జరిపే క్లబ్బులు కాదు, అవి పోరాడే కార్మికవర్గపు సంస్థలు. కొన్ని సైనిక దళాలు శత్రువువైపుకు పోయినప్పుడు, వాటిని ద్రోహులని పిలవాలి, ముద్రవేయాలి. సామ్రాజ్యవాదాన్ని "అందరూ ఒకే విధంగా గ్రహించరు" అని గానీ, జాతీయ దురహంకారి కౌట్స్కీ, జాతీయ దురహంకారి క్యూనొవ్ దాన్ని గురించి అనేక సంపుటాలు రాయగలరని గానీ, ఆ సమస్య "అరకొరగా చర్చింపబడింది" అని గానీ, వగైరా, వగైరా గానీ చేసే కపటపు ఉద్ఘాటనలకు మనం మోసపోకూడదు. పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క పరభక్షణాత్మక స్వభావపు వ్యక్తీకరణ లన్నీ, దాని చారిత్రక అభివృద్ధికీ, జాతీయ లక్షణాలకూ చెందిన సూక్ష్మాతిసూక్ష్మ శాఖోపశాఖ లన్నీ సంపూర్ణంగా, నిశ్శేషంగా యెన్నడూ అధ్యయనం చేయబడవు. పండితులు (ముఖ్యంగా ఛాందస పండితులు) వివరాలను గురించి వాదించుకోవడం యెప్పుడూ ఆపరు. "ఆ కారణాలవల్ల" పెట్టుబడిదారీ వ్యవస్థమీద పోరాటాన్ని విసర్జించడమూ, ఆ పోరాటానికి ద్రోహం చేసినవాళ్లను వ్యతిరేకించకుండా వుండడమూ అపహాస్యమౌతుంది. ఆ పోరాటానికి ద్రోహం చేయడానికి కాక, కౌట్స్కీ, క్యూనొవ్, అక్సెల్‌రోడ్‌లూ, వాళ్లలాంటివాళ్లూ మనల్ని యే పనికి ఆహ్వానిస్తున్నారు?

యిప్పుడు, యుద్ధం ప్రారంభమైన తర్వాత, బాసెల్ తీర్మానాన్ని పరీక్షించడానికీ, అది తప్పు అని రుజువు చేయడానికీ యెవరూ ప్రయత్నం కూడా చేయలేదు.

II

కానీ, బహుశా, చిత్తశుద్ధిగల సోషలిస్టులు యుద్ధం విప్లవ సన్నివేశాన్ని సృష్టిస్తుందనే ఊహతో బాసెల్ తీర్మానాన్ని బలపరచగా, విప్లవం అసంభవమై, ఘటనలు వాళ్లను పూర్వపక్షం చేసినాయా?

యిలాంటి కూటతర్కంతోనే క్యూనావ్ ('పార్టీ పతనమా?' అనే పుస్తకంలోనూ, ఒక వ్యాస పరంపరలోనూ) బూర్జువావర్గ శిబిరానికి తాను పారిపోవడాన్ని సమర్థించుకోడానికి ప్రయత్నించినాడు. కౌట్స్కీ అగ్రేసరత్వాన వున్న దాదాపు యితర సోషల్ జాతీయ దురహంకారు లందరి రచనలూ యిదే విధమైన "వాదాల"ను సూచిస్తాయి. విప్లవ ఆశలు భ్రమ అని తేలింది, భ్రమల కోసం పోరాడడం మార్క్సిస్టుల పని కాదు, అని క్యూనావ్ వాదిస్తాడు. కానీ, బాసెల్ ప్రణాళికమీద సంతకాలు చేసినవాళ్లందరికీ వుండిన "భ్రమలను" గురించి యీ స్ట్రూవిస్టు[9] ఒక్క మాట కూడా చెప్పడు. మహా నిజాయితీపరునిలాగ యితను పన్నెకుక్, రాడెక్ లాంటి అతివాద వామపక్షీయులమీద నేరం వేస్తాడు!

బాసెల్ ప్రణాళిక రచయితలు మనస్ఫూర్తిగా విప్లవం వస్తుందని అనుకున్నారనీ, కానీ ఘటనలు వాళ్లను పూర్వపక్షం చేసినాయనీ అనే వాదాల సారాన్ని చూద్దాం. బాసెల్ ప్రణాళిక యిలా చెప్తుంది: (1) యుద్ధం ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని సృష్టిస్తుందనీ; (2) కార్మికులు తాము యుద్ధంలో పాల్గొనడాన్ని నేరంగా పరిగణిస్తారనీ, "పెట్టుబడిదార్ల లాభం కొరకూ, రాజవంశాల గౌరవం కొరకూ, రహస్య దౌత్య సంధుల కొరకూ ఒకరి నొకరు కాల్చివేసుకోడాన్ని" నేరంగా పరిగణిస్తారనీ, యుద్ధం కార్మికులలో "కోపాన్నీ, అసహ్యాన్నీ" కలిగిస్తుందనీ; (3) "ప్రజలను రేపడానికీ, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనాన్ని త్వరపరచడానికీ" యీ సంక్షోభాన్నీ, కార్మికుల మనస్థితినీ వినియోగించుకోవడం సోషలిస్టుల విధి అనీ; (4) మినహాయింపు లేకుండా అన్ని "ప్రభుత్వాలూ" "ఆత్మ వినాశం" కొరకు మాత్రమే యుద్ధాన్ని ప్రారంభించగలవనీ; (5) ప్రభుత్వాలు "కార్మికవర్గ విప్లవానికి భయపడినా"యనీ; (6) ప్రభుత్వాలు పారిస్ కమ్యూన్‌నూ (అనగా అంతర్యుద్ధాన్నీ), రష్యాలోని 1905 విప్లవాన్నీ, మొదలైనవాటిని "జ్ఞాపకం వుంచుకోవా"లనీ. యివన్నీ పరమ స్పష్టమైన భావాలు; యివి విప్లవం జరుగుతుందని హామీ చేయవు, కానీ వాస్తవాల, ధోరణుల కచ్చితమైన గుణ నిర్ధారణను నొక్కిచెప్తాయి. యీ భావాల, వాదాల విషయంలో, ఊహించబడిన విప్లవం భ్రమగా తేలిందని ప్రకటించేవా డెవడైనా విప్లవంపట్ల మార్క్సిస్టు వైఖరి ప్రదర్శించడం లేదు, స్ట్రూవిస్టు వైఖరినీ, పోలీసు ద్రోహి వైఖరినీ ప్రదర్శిస్తున్నాడు.

విప్లవ సన్నివేశం లేకుండా విప్లవం అసంభవమనేది మార్క్సిస్టుకు నిర్వివాదం; అంతే కాక, ప్రతి విప్లవ సన్నివేశమూ విప్లవానికి దారితీయదు. దరహంమీద, విప్లవ సన్నివేశపు లక్షణా లేమిటి? యీకింది మూడు ముఖ్య లక్షణాలను సూచిస్తే మాది పొరపాటుగా వుండదు: (1) యే మార్పూ లేకుండా తమ పాలనను సాగించడం పాలక వర్గాలకు అసాధ్య మైనప్పుడు; "పై వర్గాల"లో యేదో ఒక రూపంలో సంక్షోభం — పీడిత వర్గాల అసంతృప్తీ, ఆగ్రహమూ కట్టలు తెంచుకొని దుమికే పగులుకు దారితీసేటట్లుగా పాలక వర్గ విధానంలో సంక్షోభం —

వున్నప్పుడు. విప్లవం జరగడానికి, పాత పద్ధతిలో జీవించాలని "కింది వర్గాలు కోరకపోవడం" సాధారణంగా చాలదు; పాత పద్ధతిలో జీవించడం "పై వర్గాలకు చేత కాకపోవడం" కూడా అవసరం. (2) పీడిత వర్గాల బాధలూ, లేమిడీ మామూలుకంటె యెక్కువ తీవ్రమై నప్పుడు. (3) పై కారణాల ఫలితంగా జనాల కార్యశీలతలో గణనీయమైన పెరుగుదల వున్నప్పుడు. జనాలు "శాంతి కాలం"లో మౌనంగా దోచుకోబడుతుంటారు, కానీ కల్లోల కాలంలో సంక్షోభపు సకల పరిస్థితులచేతా, స్వయంగా "పై వర్గాలచేతా" స్వతంత్ర చారిత్రక కార్యాచరణలోకి లాగబడతారు.

వ్యష్టి బృందాలయొక్కా, పార్టీలయొక్కా యిచ్ఛమీదనే కాక, వ్యష్టి వర్గాల యిచ్ఛ మీద కూడా ఆధారపడని యీ వస్తుగత మార్పులు లేకుండా, సాధారణంగా, విప్లవం అసంభవం. యీ వస్తుగత మార్పులన్నీ కలిసి విప్లవ సన్నివేశం అనబడతాయి. అలాంటి సన్నివేశం రష్యాలో 1905లో వుండింది, పశ్చిమ దేశాలలో అన్ని విప్లవ కాలాలలోనూ వుండింది. అది గత శతాబ్ది అరవైలలో జర్మనీలోనూ, 1859–1861లోనూ, 1879–1880లోనూ రష్యాలోనూ కూడా వుండింది; కానీ యీ సందర్భాలలో విప్లవం జరగలేదు. యెందుకు? యెందుకంటే, ప్రతి విప్లవ సన్నివేశమూ విప్లవాన్ని ఉత్పన్నం చేయదు గనుక; పైన చెప్పిన వస్తుగత మార్పులకు తోడుగా ఒక ఆత్మగత మార్పు కూడా వున్న సన్నివేశంనుండి మాత్రమే విప్లవం ఉత్పన్న మౌతుంది. ఆ మార్పు యేదంటే, పాత ప్రభుత్వాన్ని బ్రద్దలు చేయడానికి (లేదా పదవినుండి తొలగించడానికి) తగినంత బలమైన విప్లవకర సామూహిక చర్యను తీసుకోడానికి విప్లవకర వర్గంయొక్క సామర్థ్యం — పాత ప్రభుత్వం కూలదోయబడితే తప్ప యెప్పుడూ, సంక్షోభ కాలంలో కూడా, కూలిపోదు.

యివి విప్లవంమీద మార్క్సిస్టు అభిప్రాయాలు, చాలా చాలా సార్లు అభివృద్ధి చేయబడినట్టివి, మార్క్సిస్టు లందరిచేతా నిర్వివాదమైనవిగా అంగీకరింపబడినట్టివి, రష్యన్లమైన మనకు 1905 అనుభవంచేత మరీ కొట్టవచ్చినట్లు ధ్రువపరచబడినట్టివి. అయితే మరి, యీ విషయంలో 1912లో బాసెల్ ప్రణాళిక అనుకున్న దేమిటి, 1914–1915లో జరిగిం దేమిటి?

"ఆర్థిక, రాజకీయ సంక్షోభం" అని అది సంక్షేపంగా వర్ణించినట్టి విప్లవ సన్నివేశం ఉత్పన్నమౌతుందని అది అనుకుంది. అలాంటి సన్నివేశం ఉత్పన్నమైందా? నిస్సందేహంగా ఉత్పన్నమైంది. కపటులైన క్యూనొవ్, కౌట్స్కీ, ప్లెహానొవ్ అండ్ కంపెనీ వాళ్ళకంటె నిర్మొగమోటంగా, బాహాటంగా, చిత్తశుద్ధిగా జాతీయ దురహంకారవాదాన్ని సమర్థించే సోషల్ జాతీయ దురహంకారవాది లెన్ష్ యిలా చెప్పేటంతవరకు పోయినాడు: "మన మిప్పుడు గడుస్తున్నది ఒక విధమైన విప్లవం" (పుట 6, అతని పుస్తకం 'జర్మన్ సోషల్ డెమోక్రసీ, యుద్ధమూ,' బెర్లిన్, 1915). రాజకీయ సంక్షోభం వుంది: యే ప్రభుత్వానికీ రేపటిని

గురించి నమ్మకం లేదు, ఆర్థిక పతనమూ, భూభాగ నష్టమూ, తన దేశంనుండి (బెల్జియం ప్రభుత్వం బహిష్కరింపబడినట్లు) బహిష్కరింపబడడమూ అనే ప్రమాదంనుండియే ప్రభుత్వానికీ రక్షణ లేదు. అన్ని ప్రభుత్వాలూ అగ్నిపర్వతంమీద నివసిస్తున్నాయి; చొరవనూ, వీరత్వాన్నీ ప్రదర్శించండని జనాలకు అన్ని ప్రభుత్వాలూ అవే విజ్ఞప్తి చేస్తున్నాయి. యూరప్‌యొక్క రాజకీయ వ్యవస్థ యావత్తూ చలించింది, అపారమైన రాజకీయ ఉత్పతనాల దశలో మనం ప్రవేశించినామని (అంతకంతకూ లోతుగా ప్రవేశించినామని – ఇటలీ యుద్ధం ప్రకటించిన రోజున నేనిది రాస్తున్నాను) యెవరూ నిరాకరించరు. యుద్ధం ప్రకటించబడిన తర్వాత రెండు నెలలకు, "యుద్ధ ప్రారంభంలో వున్నంత బలంగా ప్రభుత్వం యెప్పుడూ లేదు, అప్పుడున్నంత బలహీనంగా పార్టీలు యెప్పుడూ లేవు" అని (అక్టోబర్ 2, 1914, *Die Neue Zeit*[10]) కౌట్స్కీ రాసినప్పుడు, స్యూడెకుమ్‌లనూ, యితర అవకాశవాదులనూ సంతోషపెట్టడానికి కౌట్స్కీ చారిత్రక శాస్త్రానికి చేసిన అబద్ధీకరణకు యిదొక మచ్చు. మొదటిది, ప్రభుత్వాలకు పాలక వర్గాల పార్టీ లన్నిటితోనూ అంగీకారానికి వచ్చే అవసరం గానీ, ఆ పాలనకు పీడిత వర్గాల "శాంతియుత" లొంగుబాటు అవసరం గానీ యుద్ధ కాలంలో వున్నంతగా యెప్పుడూ వుండదు. రెండవది, "యుద్ధ ప్రారంభంలో," ముఖ్యంగా సత్వర విజయాన్ని యెదురుచూసే దేశంలో, ప్రభుత్వం సర్వశక్తివంతంగా కనిపించినప్పటికీ, ప్రపంచంలో యెవరూ విప్లవ సన్నివేశం యేర్పడుతుందనే ఊహను కేవలం యుద్ధ "ప్రారంభం"తో ముడిపెట్టలేదు; "కనిపించేదీ" వాస్తవమూ ఒకటేనని యెవరూ యెప్పుడూ అసలే అనుకోలేదు.

యూరపియన్ యుద్ధం గతంలో యే యుద్ధమూ లేనంత తీవ్రంగా వుంటుందని దరహంమీద అందరికీ తెలుసు, అందరూ గ్రహించినారు, అంగీకరించినారు. యుద్ధ అనుభవం దీనిని అంతకంతకూ యెక్కువగా రుజువు చేస్తున్నది. యుద్ధం వ్యాపిస్తున్నది. యూరప్ రాజకీయ పునాదులు అంతకంతకూ యెక్కువగా వూగుతున్నాయి. జనాల బాధలు దారుణంగా వున్నాయి, యీ బాధలను మూసిపెట్టడానికి ప్రభుత్వాలూ, బూర్జువాలూ, అవకాశవాదులూ చేసే ప్రయత్నాలు అంతకంతకూ నిరర్థక మౌతున్నాయి. పెట్టుబడిదార్ల బృందాలు కొన్ని సంపాయించే యుద్ధ లాభాలు అమానుషమైనంత విపరీతంగా వున్నాయి. అంతర్వైరుధ్యాలు మహా తీవ్రమౌతున్నాయి. జనాలలో కుమిలే ఆగ్రహమూ, కరుణామయమైన ("ప్రజాతంత్ర") శాంతి కొరకు సమాజంలోని అణగదొక్కబడిన, అజ్ఞానపు పొరల అస్పష్ట ఆకాంక్ష, "కింది వర్గాల"లో అసంతృప్తి ప్రారంభమూ – యివన్నీ వాస్తవాలు. యుద్ధం దీర్ఘంగా సాగేకొద్దీ, తీవ్రమయ్యేకొద్దీ, ప్రభుత్వాలే జనాల కార్యశీలతకు దోహదం చేస్తాయి – చేయక తప్పదు; అసాధారణమైన కృషీ, త్యాగమూ చేయండని అవి జనాలను కోరుతాయి. యుద్ధ అనుభవం – చరిత్రలో యేదైనా సంక్షోభంయొక్క, గొప్ప విపత్తు

యొక్క, మానవ జీవితంలో హఠాత్తు మలుపుయొక్క అనుభవంలాగే — కొంతమందిని నిర్విణ్ణపరచి, హతాశులను చేస్తుంది, కానీ మరి కొందరిని విజ్ఞాన ప్రబుద్ధం చేసి, కాకలు దీరుస్తుంది. మొత్తంమీద చూస్తే, ప్రపంచ చరిత్రను మొత్తంగా పరిగణిస్తే, రెండవ రకంవాళ్ల సంఖ్యా, బలమూ — యేదో ఒక రాజ్యం క్షీణించడమూ, పతనం చెందడమూ జరిగిన వ్యష్టి సందర్భాలలో తప్ప — మొదటి రకంవాళ్ల సంఖ్యకంటె, బలంకంటె యెక్కువగా వున్నట్లు తేలింది.

శాంతి సంధి చేసుకోవడం యీ బాధలన్నిటినీ, యీ అంతర్వైరుధ్యాల పెరుగుదల అంతటినీ "వెంటనే" అంతం చేయదు సరికదా, అనేక విషయాలలో యీ బాధలను ప్రజానీకంలోని అత్యంత వెనుకబడిన జనాలు మరింత తీవ్రంగా, మరింత ప్రత్యక్షంగా అనుభవించేటట్లు చేస్తుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే, యూరప్‌లోని పురోగామి దేశాలలో, గొప్ప రాజ్యాలలో అత్యధిక భాగంలో విప్లవ సన్నివేశం వుంది. యీ విషయంలో బాసెల్ ప్రణాళిక జోస్యం సంపూర్ణంగా ధ్రువపరచబడింది. యీ సత్యాన్ని ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నిరాకరించడమంటే, లేక క్యూనొవ్, ప్లెహానొవ్, కౌట్స్కీ అండ్ కంపెనీవాళ్లు చేసినట్లు ఉపేక్షించడమంటే, పెద్ద అబద్ధం చెప్పడం, కార్మికవర్గాన్ని మోసగించడం, బూర్జువావర్గానికి సేవ చేయడం. విప్లవానికి భయపడేవాళ్లు — పెటీబూర్జువా క్రైస్తవ మతగురువులూ, మిలిటరీ అధిష్ఠానవర్గాలూ, కోటీశ్వరుల వార్తాపత్రికలూ — యూరప్‌లో విప్లవ సన్నివేశపు లక్షణాలు వున్నాయని అంగీకరించక తప్పలేదని రుజువు చేసే వాస్తవాలను మేము 'సోత్సియాల్ డెమొక్రట్'[11] (నం. 34, 40, 41)లో ఉటంకించినాము.

యీ సన్నివేశం చాలా కాలం వుంటుందా? యిది యింకా యెంత తీవ్రం అవుతుంది? యిది విప్లవానికి దారితీస్తుందా? యీ విషయం మనకు తెలియనిది, యెవరికీ తెలియజాలనిది. విప్లవకర మనస్థితి అభివృద్ధి చెందే కాలంలోనూ, పురోగామి వర్గమైన కార్మికవర్గంయొక్క విప్లవ కార్యాచరణకు పరివర్తన జరిగే కాలంలోనూ లభించే అనుభవం మాత్రమే జవాబు సమకూర్చగలదు. యీ సందర్భంలో "భ్రమలూ," పూర్వపక్షం చేయడమూ సోదెలోకి రావు. యెందుకంటే, యీ యుద్ధమే (తరువాతిది కాదు), యీనాటి విప్లవ సన్నివేశమే (రేపటిది కాదు) విప్లవాన్ని ఉత్పన్నం చేస్తుందని యే సోషలిస్టూ యెప్పుడూ యెక్కడా హామీ యివ్వలేదు. మనం మాట్లాడుతున్నది సకల సోషలిస్టుల నిర్వివాదమైన, మౌలికమైన విధిని — విప్లవ సన్నివేశం వుందని జనాలకు వెల్లడించడమూ, దాని విస్తృతినీ, లోతునూ వివరించడమూ, కార్మికవర్గపు విప్లవ చైతన్యాన్నీ, విప్లవ దీక్షనూ మేల్కొల్పడమూ, విప్లవ కార్యాచరణకు మారడానికి ఆ వర్గానికి తోడ్పడడమూ, ఆ పనికి గాను విప్లవ సన్నివేశానికి తగిన సంస్థలను యేర్పరచడమూ అనే విధిని.

పలుకుబడి గల యే సోషలిస్టు గానీ, బాధ్యత గల యే సోషలిస్టు గానీ యిది సోషలిస్టు పార్టీల విధి అనేదాన్ని సందేహించే సాహసం యెప్పుడూ చేయలేదు. బాసెల్ ప్రణాళిక అత్యంత స్వల్పమైన "భ్రమల"ను కూడా వ్యాప్తి చేయకుండా, వాటికి తావీయకుండా సోషలిస్టుల యీ విధిని గురించి నిర్దిష్టంగా చెప్పింది — ప్రజలను రేపడమూ, పురికొల్పడమూ (ప్లెహానొవ్, అక్సెల్‌రోడ్, కౌట్స్కీ చేసినట్లు వాళ్లను జాతీయ దురహంకారంతో జోకొట్టడం కాదు), పెట్టుబడిదారీ వ్యవస్థ పతనాన్ని "త్వరపరచేటట్లుగా" సంక్షోభాన్ని "వినియోగించుకోవడమూ," కమ్యూన్, 1905 అక్టోబర్—డిసెంబర్ల ఉదాహరణల మార్గాన్ని అనుసరించడమూ అనే విధిని గురించి. ప్రస్తుత పార్టీలు ఆ విధిని నిర్వహించక పోవడానికి అర్థం వాటి ద్రోహం, రాజకీయ మరణం, తమ సొంత పాత్రను విసర్జించడం, బూర్జువావర్గంవైపుకు పారిపోవడం.

## III

కానీ, రెండవ ఇంటర్నేషనల్‌యొక్క అత్యంత ప్రముఖ ప్రతినిధులూ, నాయకులూ సోషలిజంకు ద్రోహం చేయడం యెలా జరగ గలిగింది? యీ ప్రశ్నను తరువాత వివరంగా చర్చిస్తాం — యీ ద్రోహానికి "సిద్ధాంత" సమర్థన యిచ్చే ప్రయత్నాలను పరీక్షించిన తర్వాత. మేము సోషల్ జాతీయ దురహంకారవాదపు ప్రధాన సిద్ధాంతాలను గుణ నిర్ధారణ చేయడానికి ప్రయత్నిస్తాము. యీ సిద్ధాంతాలకు ప్లెహానొవ్‌నూ (యితను మొత్తంమీద ఆంగ్లో ఫ్రెంచి జాతీయ దురహంకారులయొక్క, హైండ్‌మన్‌యొక్క, అతని కొత్త అనుచరులయొక్క వాదాలను పునరుద్ఘాటిస్తాడు), కౌట్స్కీనీ (యితను యింకా చాలా "నిగూఢమైన" వాదాలను, యింకా యెంతో సిద్ధాంత గాంభీర్యపు బాహ్యరూపంగలవాటిని, ముందుకు తెస్తాడు) ప్రతినిధులుగా పరిగణించవచ్చు.

యీ సిద్ధాంతాలలో కెల్ల ఆదిమమైనది బహుశా "యెవరు ప్రారంభించినారు?" అనే సిద్ధాంతం. దీనిని యీ విధంగా మాటలలో పెట్టవచ్చు: మామీద దాడి జరిగింది, మేము ఆత్మరక్షణ చేసుకుంటున్నాము; యూరప్‌లో శాంతి భంగం చేసినవాళ్లకు శాస్తి చేయడం కార్మికవర్గ ప్రయోజనాలకు అవసరం. యిది కేవలం అన్ని ప్రభుత్వాలూ చేసిన ప్రకటనలనూ, ప్రపంచ మంతటా బూర్జువా పత్రికలూ, మురికి పత్రికలూ వేసిన పొలికేకలనూ తిరగజెప్పడమే. యీ పాతబడిన వెకిలితనాన్ని కూడా ప్లెహానొవ్ "పరస్పరవాదా"నికి తన సహజమైన మాయావి ప్రస్తావనతో అలంకరిస్తాడు: నిర్దిష్టమైన సన్నివేశాన్ని అంచనా వేయడానికి, మనం మొట్టమొదట దానిని యెవరు ప్రారంభించిందీ కనుక్కొని, వాణ్ణి శిక్షించాలట; మరొక సన్నివేశం ఉత్పన్నమైందాకా యితర సమస్యలన్నీ ఆగవలసి వుందట. (చూ: ప్లెహానొవ్ పుస్తకం 'యుద్ధం,' పారిస్, 1914; 'గోలొస్'[12] నం. 86, 87లో

అదే వాదాలకు అక్సెల్‌రోడ్ పునశ్చరణ). పరస్పరవాదాన్ని తొలగించి, దాని స్థానంలో కూటతర్కాన్ని పెట్టే ఉదాత్తమైన క్రీడలో ప్లెహానోవ్ కొత్త రికార్డు స్థాపించినాడు. కూటతార్కికుడు అనేక "వాదాల"లో ఒకదానిని దొరకపుచ్చుకుంటాడు. ప్రపంచంలో దేన్నైనా సరే రుజువు చేయడానికి "వాదాలు" దొరుకుతాయని హేగెల్ యేనాడో చాలా సముచితంగా అన్నాడు. నిర్దిష్ట సామాజిక ఘటనను దాని అభివృద్ధిలో బహుముఖమైన పరిశీలన చేయాలనీ, బాహ్యమైనదానినీ, కండ్లకు కనిపిస్తున్నదానినీ విశ్లేషించి, మౌలిక చోదక శక్తులనూ, ఉత్పాదక శక్తుల అభివృద్ధినీ, వర్గ పోరాటాన్నీ గ్రహించాలనీ పరస్పరవాదం కోరుతుంది. జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పత్రికావళినుండి ప్లెహానోవ్ ఒక ఉల్లేఖన గిల్లుకున్నాడు: ఆస్ట్రియా, జర్మనీ "దానిని ప్రారంభించినా"యని యుద్ధానికి ముందు జర్మన్లే ఒప్పుకున్నారు, చూశారా, అంటాడు అతను. గలీషియా, ఆర్మీనియా, వగైరాను ఆక్రమించుకోడానికి వేసిన జారిస్టు పథకాలను రష్యన్ సోషలిస్టులు పదేపదే బట్టబయలు చేసిన విషయాన్ని అతను ప్రస్తావించడు. కనీసం గత మూడు దశాబ్దాల ఆర్థిక, దౌత్య చరిత్రను అధ్యయనం చేయడానికి అతను కించిత్తు ప్రయత్నం కూడా చేయడు. వలసలను ఆక్రమించుకోవడమూ, పరాయి భూభాగాలను కొల్లగొట్టడమూ, యెక్కువ విజయం పొందిన పోటీదార్లను తొలగించడమూ, నాశనం చేయడమూ ప్రస్తుత యుద్ధమగ్న దేశాలకు చెందిన ఉభయ బృందాలయొక్క రాజకీయాలకు వెన్నెముకగా వుండినాయని ఆ చరిత్ర తిరుగు లేకుండా రుజువు చేస్తుంది.*

---

* సోషలిస్టుగా నటించడానికి విముఖుడు కాని బ్రిటిష్ శాంతివాది బ్రేల్స్‌ఫర్డ్ రచించిన 'ఉక్కు, బంగారుల యుద్ధం' (లండన్, 1914 – మార్చి 1914 తేదీగల పుస్తకం!) చాలా జ్ఞానదాయకంగా వుంది. జాతీయ సమస్యలు యిప్పుడు వెనుకపాటున వున్నాయనీ, అవి పరిష్కరింపబడినాయనీ (పుట 35), యిది ప్రస్తుత సమస్య కాదనీ, "ఆధునిక దౌత్యనీతియొక్క విలక్షణ సమస్య" (పుట 36) యేమిటంటే, బాగ్దాద్ రైల్వే, దాని రైలు కమ్మీలకు కాంట్రాక్టులూ, మొరాకో గనులూ, యింకా అలాంటివీ, అనీ రచయిత స్పష్టంగా గుర్తిస్తాడు. వలస పలుకుబడి మండలాల పంపకం గురించీ, పారిస్ మార్కెట్‌లో జర్మన్ సెక్యూరిటీల ధర గురించీ చేసుకొనే ఒప్పందం ప్రాతిపదికమీద జర్మనీతో రాజీ చేసుకోడానికి కాయ్యో (1911లోనూ, 1913లోనూ) చేసిన ప్రయత్నాలతో ఫ్రెంచి దేశభక్తులూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదులూ పోరాడడం "యూరపియన్ దౌత్యనీతియొక్క యిటీవలి చరిత్రలోని అత్యంత జ్ఞానదాయకమైన ఘటనల"లో ఒకటి అని రచయిత సరిగా భావిస్తాడు. బ్రిటిష్, ఫ్రెంచి బూర్జువాలు అలాంటి ఒప్పందాన్ని భగ్నం చేసినారు (పుటలు 38–40). బలహీన దేశాలకు పెట్టుబడిని యెగుమతి చేయడం సామ్రాజ్యవాదపు లక్ష్యం (పుట 74). బ్రిటన్‌లో, అలాంటి పెట్టుబడినుండి వచ్చిన లాభం 1899లో

యుద్ధాలకు సంబంధించి, పరస్పరవాదపు ప్రధాన సూత్రం, బూర్జువావర్గాన్ని సంతోషపెట్టడానికి ప్లెహానొవ్ అంత లజ్జారహితంగా వికృతపరచినట్టిది, యేమిటంటే, "యుద్ధం అనేది కేవలం యితర" (అనగా దౌర్జన్యపూరిత) "పద్ధతులద్వారా రాజకీయాల కొనసాగింపు" అనేది. యుద్ధ చరిత్రమీద అందరికంటె గొప్ప రచయితలలో ఒకడైన క్లాసెవిట్జ్

---

9,00,00,000 పౌండ్లకూ, 10,00,00,000 పౌండ్లకూ మధ్య (డ్జిఫెన్), 1909లో 14,00,00,000 పౌండ్లు (పైష్); దీనికి మేమొక మాట కలపాలి -- యిటీవలి ఒక ఉపన్యాసంలో లాయిడ్ జార్జ్ దీనిని 20,00,00,000 పౌండ్లుగా లెక్కవేసినాడు, అనగా దాదాపు 200 కోట్ల రూబుళ్ళు. — కుచ్చితపు పితలాటకాలూ, గొప్ప పదవులలో వున్న టర్కీవాళ్లకు లంచాలు యివ్వడమూ, బ్రిటిష్ ప్రభువుల చిన్న కొడుకులకు భారతదేశంలోనూ, ఈజిప్టులోనూ పూలపాన్పులాంటి ఉద్యోగాలూ — యిలాంటివి ప్రధాన లక్షణాలు (పుటలు 85–87). తృణప్రాయమైన మైనారిటీ ఆయుధాలవల్లా, యుద్ధాలవల్లా లాభ పడుతుంది, కానీ ఆ మైనారిటీకి "ఉన్నత సమాజమూ," ఫైనాన్షర్లూ ఆపు వున్నారు, కానీ శాంతి అనుయాయుల వెనుక అనైక్య ప్రజానీకం వుంది, అని అతను అంటాడు (పుట 93). యీనాడు శాంతిని గురించీ, నిరాయుధీకరణ గురించీ మాట్లాడే శాంతివాది రేపు పూర్తిగా యుద్ధ కాంట్రాక్టర్లమీద ఆధారపడే పార్టీలో సభ్యు డౌతాడు (పుట 161). ట్రిపుల్ ఆంటాంట్ గెలిస్తే అది మొరాకోను గుంజుకొని, పర్షియాను పంచుకుంటుంది; ట్రిపుల్ అలయన్స్[13] గెలిస్తే, అది ట్రిపోలీని వశపరచుకొని, బొస్నియామీద తన పట్టును దృఢపరచుకొని, టర్కీని లోబరచుకుంటుంది (పుట 167). 1906 మార్చిలో లండనూ, పారిసూ రష్యాకు వందల కోట్లు డబ్బు యిచ్చి, స్వేచ్ఛా ఉద్యమాన్ని నలిపివేయడానికి జారిజంకు తోడ్పడినాయి (పుటలు 225–228); పర్షియా గొంతు నులమడానికి రష్యాకు యీనాడు బ్రిటన్ తోడ్పడుతున్నది (పుట 229). బాల్కన్ యుద్ధాన్ని రష్యా యెసకొల్పింది (పుట 230). దీనిలో కొత్త యేమీ లేదు, కదూ? యిదంతా అందరికీ తెలిసిందే, ప్రపంచమంతటా సోషల్ డెమోక్రటిక్ వార్తాపత్రికలలో వెయ్యిసార్లు వర్ణించబడిందే. యుద్ధ ప్రాంగణంలో, ఒక బ్రిటిష్ బూర్జువాకు యిదంతా యెంత స్పష్టంగా సాధ్యమో అంత స్పష్టంగా కనపడుతుంది. యీ సరళమైన, సర్వవిదితమైన వాస్తవాల యెదుట జర్మనీ నేరం గురించి ప్లెహానొవూ, పోత్రేసొవూ చెప్పే సిద్ధాంతాలు, లేదా పెట్టుబడిదారీ వ్యవస్థలో నిరాయుధీకరణయొక్కా, చిరస్థాయి అయిన శాంతి యొక్కా "అవకాశాల"ను గురించి కౌట్స్కీ సిద్ధాంతం యెలాంటి సొళ్లు కబుర్లు, యెంత స్వయంసంతృప్తమైన కాపట్యం, యెంత ధారాళమైన అబద్ధాలు!

సూత్రం యిది;* యితని ఆలోచనా విధానం హేగెల్‌చేత ఉద్దీపితం చేయబడింది. మార్క్స్, ఎంగెల్సుల అభిప్రాయం యెప్పుడూ యిదే. యే యుద్ధమైనా ఒక నిశ్చిత కాలంలో ఆయా రాజ్యాలయొక్క — ఆ దేశాలలోని వివిధ వర్గాలయొక్క — రాజకీయాల కొనసాగింపుగా వాళ్లు పరిగణించినారు.

ప్లెహానావ్‌యొక్క మొరటు జాతీయ దురహంకారమూ, కౌట్స్కీయొక్క మరింత నిగూఢమైన, తేనె పూసిన రాజీ ధోరణి జాతీయ దురహంకారమూ ఒకే సిద్ధాంత స్థావరంమీద ఆధారపడినాయి. సకల దేశాల సోషలిస్టులూ తమ "సొంత" పెట్టుబడిదార్ల వైపుకు పారి పోవడాన్ని కౌట్స్కీ ఆశీర్వదించినప్పుడు, అతను యీకింది వాదాలను ఉపయోగిస్తాడు:

> "తన మాతృదేశాన్ని రక్షించడం ప్రతిఒక్కరి హక్కూ, విధీ. నా జాతితో యుద్ధం చేసే జాతితో సహా సకల జాతుల సోషలిస్టులకూ యీ హక్కు వుందని గుర్తించడమే అసలైన అంతర్జాతీయత.... (చూ: *Die Neue Zeit*, అక్టోబర్ 2, 1914, ఆ రచయితవే యితర కృతులూ.)

యీ సాటి లేని తర్కం సోషలిజంకు యెంత అవాచ్యమైన వికృతీకరణ అంటే, ఒక వైపున రెండవ విల్‌హెల్మ్‌దీ, రెండవ నీకొలస్‌దీ, మరొక వైపున ప్లెహానావ్‌దీ, కౌట్స్కీదీ బొమ్మలు చెక్కిన పతకం తయారుచేయడం దానికి అత్యుత్తమమైన సమాధానంగా వుంటుంది. అసలైన అంతర్జాతీయత అంటే, "మాతృదేశ రక్షణ" పేరుతో జర్మన్ కార్మికులు ఫ్రెంచి కార్మికులనూ, ఫ్రెంచి కార్మికులు జర్మన్ కార్మికులనూ కాల్చుకోవడాన్ని మనం సమర్థించడమట!

కానీ, కౌట్స్కీ తర్కంలోని సిద్ధాంత ఆధారాలను మరింత గాఢంగా పరీక్షిస్తే, యెనబై యేండ్ల క్రితం క్లాసెవిట్జ్ అపహాస్యం చేసిన భావమే వెల్లడౌతుంది; యేదంటే, యుద్ధం ప్రారంభమైనప్పుడు, జాతుల మధ్యా, వర్గాల మధ్యా చారిత్రకంగా సృష్టింపబడిన రాజకీయ సంబంధాలన్నీ ఆగిపోయి, పూర్తిగా కొత్త సన్నివేశం ఉత్పన్న మౌతుందనే భావం! "కేవలం"

---

* Karl von Clausewitz, *Vom Kriege*, Werke, I. Bd., S. 28. Cf. III Bd., S. 139—140: "ప్రభుత్వాలయొక్క, జాతులయొక్క రాజకీయ సంబంధాల వల్లనే యుద్ధాలు కలుగుతాయని అందరికీ తెలుసు; కానీ, యుద్ధ ప్రారంభంతో యీ సంబంధాలు ఆగిపోయి, పూర్తిగా కొత్త సన్నివేశం, తన సొంత నియమాలను అనుసరించే టట్టిది, సృష్టింపబడుతుందని మామూలుగా అనుకుంటారు. తద్భిన్నంగా, మేము చెప్పే దేమంటే, యుద్ధం అనేది యితర పద్ధతుల జోక్యంతో రాజకీయ సంబంధాల కొనసాగింపు తప్ప మరేమీ కాదు."

దాడి చేసేవాళ్లూ, ఆత్మరక్షణ చేసుకొనేవాళ్లూ వున్నారు, "కేవలం" "మాతృదేశ శత్రువులను" యెదుర్కోవడం! గొప్ప సామ్రాజ్యవాద జాతులచేత భూమండలంలో సగానికి పైగా జనాభా గల పలు జాతుల పీడనా; ఆ దేశాల బూర్జువావర్గాల మధ్య కొల్లసొమ్ములో భాగం కొరకు పోటీ; కార్మికవర్గ ఉద్యమాన్ని చీల్చడానికీ, అణచివేయడానికీ పెట్టుబడిదార్ల కోరికా — యివన్నీ ప్లెహానొవ్, కౌట్స్కీల దృష్టిలోనుండి అదృశ్యమైనాయి, వాళ్లే యీ "రాజకీయాల"నే యుద్ధానికి ముందు దశాబ్దాలుగా వర్ణిస్తూ వుండినప్పటికీ.

యీ సందర్భంలో, మార్క్స్, ఎంగెల్సులకు బూటకపు ప్రస్తావనలు చేయడం సోషల్ జాతీయ దురహంకారవాదపు యీ యిద్దరు నాయకుల "తురుపు" వాదం. 1813 నాటి ప్రష్యా జాతీయ యుద్ధాన్నీ, 1870 నాటి జర్మనీ జాతీయ యుద్ధాన్నీ ప్లెహానొవ్ జ్ఞాపకం చేస్తాడు; కాగా కౌట్స్కీ మహా పండిత భంగిమతో, 1854–1855, 1859, 1870–1871 యుద్ధాలలో యెవరి విజయం (అనగా యే బూర్జువా వర్గంయొక్క విజయం) వాంఛనీయమనే ప్రశ్నను మార్క్స్ పరిశీలించినాడనీ, 1876–1877, 1897 యుద్ధాలలో మార్క్సిస్టులు అలాగే చేసినారనీ వాదిస్తాడు. సూత్రరీత్యా పోలిక లేని సన్నివేశాలకు సంబంధించిన ఉదాహరణలు ఉటంకించడం అన్ని కాలాలలోనూ కూటతార్కికుల అలవాటుగా వుంది. వాళ్లు ప్రస్తావనలు చేసే గతకాలపు యుద్ధాలు అనేక సంవత్సరాల తరబడి వుండిన బూర్జువావర్గాల జాతీయ ఉద్యమాలకు చెందిన — పరాయి పెత్తనానికీ, (టర్కిష్, లేదా రష్యన్) నిరంకుశత్వానికీ వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలకు చెందిన — "రాజకీయాల కొనసాగింపు"గా వుండినాయి. ఆ కాలంలో వుండిన ఒకేఒక ప్రశ్న యేమిటంటే, యే బూర్జువావర్గంయొక్క విజయం వాంఛనీయం అనేది. యీ రకం యుద్ధాల కొరకు మార్క్సిస్టులు జాతీయ ద్వేషాన్ని రేకెత్తించి, ప్రజలను ముందుగా రేపగలరు — మార్క్స్ 1848లోనూ, తరువాత రష్యామీద యుద్ధానికి తాను విజ్ఞప్తి చేసినప్పుడూ చేసినట్లు, ఎంగెల్సు 1859లో తమ పీడకులైన మూడవ నెపోలియన్‌పట్లా, రష్యన్ జారిజంపట్లా జర్మన్‌ల జాతీయ ద్వేషాన్ని రేకెత్తించినట్లు.*

---

* వాస్తవంలో విప్లవ ప్రతీఘాతులుగా వెల్లడించుకున్న యూరపియన్ జాతులమీద — "ప్రత్యేకంగా స్లావులమీదా, రష్యన్లమీదా" — విప్లవాత్మక యుద్ధానికి 1848లో అనుకూలంగా వుండిన మార్క్స్ స్థావరానికి 'జిజ్న్'[14]లో గర్దేనిన్ "విప్లవాత్మక జాతీయ దురహంకారం," అయినా జాతీయ దురహంకారం, అని పేరు పెడతాడు. మార్క్స్‌మీద యీ నింద యీ "వామపక్ష" సోషలిస్టు రివల్యూషనరీయొక్క అవకాశవాదాన్ని (లేదా — సముచితంగా చెప్పాలంటే దానితోపాటు — నిరర్థకతనూ) మళ్లీ వెల్లడిస్తుంది. మార్క్సిస్టులం విప్లవ ప్రతీఘాత జాతులమీద విప్లవాత్మక యుద్ధానికి యెల్లప్పుడూ అనుకూలంగా వుండి

ఫ్యూడలిజంతోనూ, నిరంకుశత్వంతోనూ పోరాడే "రాజకీయాల కొనసాగింపు"ను, అనగా స్వేచ్ఛ కొరకు పోరాటంచేసే బూర్జువావర్గపు రాజకీయాల కొనసాగింపును, ముదివగ్గి బూర్జువావర్గపు, అనగా సామ్రాజ్యవాద బూర్జువావర్గపు — అనగా యావత్తు ప్రపంచాన్నీ కొల్లగొట్టిన బూర్జువావర్గపు, ఫ్యూడల్ భూస్వాముల పొత్తుతో కార్మికవర్గాన్ని నలిపివేయడానికి ప్రయత్నించే ప్రగతివ్యతిరేక బూర్జువావర్గపు — "రాజకీయాల కొనసాగింపు"ను పోల్చడమంటే గజాలనూ, మణుములనూ పోల్చడం. "బూర్జువావర్గ ప్రతినిధు"లైన రోబెస్పేర్, గరిబాల్డి, జెల్యాబొవ్‌లను మిలెరాన్, సలాండ్రా, గుచ్‌కోవ్‌లాంటి "బూర్జువా వర్గ ప్రతినిధు"లతో పోల్చడంలాంటిది అది. తమ తమ బూర్జువా "మాతృదేశాల" తరపున మాట్లాడడానికి చరిత్రాత్మకమైన హక్కు కలిగి, ఫ్యూడలిజంమీది పోరాటంలో నూతన జాతులలోని కోట్లమందిని నాగరిక జీవితంవైపు నడిపించిన బూర్జువా మహా విప్లవకారులపట్ల గాఢాతిగాఢమైన గౌరవం లేకుండా యెవడూ మార్క్సిస్టుగా వుండజాలడు. అలాగే, బెల్జియంను జర్మన్ సామ్రాజ్యవాదులు గొంతు నులమడం విషయంలో గానీ, ఆస్ట్రియానూ, టర్కీనీ కొల్లగొట్టడం గురించి బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, ఇటలీల సామ్రాజ్యవాదుల మధ్య జరిగిన ఒప్పందం విషయంలో గానీ "మాతృదేశ రక్షణ"ను గురించి మాట్లాడే ప్లెహానొవ్, కౌట్స్కీల కూటతర్కంపట్ల యేహ్యభావం లేకుండా యెవడూ మార్క్సిస్టుగా వుండజాలడు.

సోషల్ జాతీయ దురహంకారపు "మార్క్సిస్టు" సిద్ధాంతం మరొకటి వుంది, యిలా: సోషలిజం పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క సత్వర అభివృద్ధిమీద ఆధారపడివుంది; నా దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధీ, తత్పర్యవసానంగా అక్కడ సోషలిజం రాకా నా దేశపు విజయంచేత త్వరపరచబడతాయి; నా దేశపు ఓటమి దాని ఆర్థికాభివృద్ధినీ, తత్పర్యవసానంగా సోషలిజం రాకనూ మందగింపజేస్తుంది. యీ స్త్రూవిస్టు సిద్ధాంతం రష్యాలో ప్లెహానొవ్ చేతా, జర్మన్లలో లెన్ష్, తదితరులచేతా అభివృద్ధి చేయబడింది. కౌట్స్కీ యీ మొరటు సిద్ధాంతానికి వ్యతిరేకంగా వాదిస్తాడు — దీనిని బాహాటంగా సమర్థించే లెన్ష్‌కు వ్యతిరేకంగానూ, ప్రచ్ఛన్నంగా సమర్థించే క్యూనొవ్‌కు వ్యతిరేకంగానూ. కానీ కౌట్స్కీయొక్క యేకైక లక్ష్యం యేమిటంటే, అంతకంటె నిగూఢమైన, వంచనాయుతమైన జాతీయ దుర

---

నాం, యింకా వున్నాం. ఉదాహరణకు అమెరికాలో గానీ, యూరప్‌లో గానీ 1920లో సోషలిజం విజయం పొందితే, మాటవరసకు జపానూ, చైనా అప్పుడు తమ బిస్మార్కులను మన మీదికి నడిపిస్తే — మొదట దౌత్యరీత్యా అయినా సరే — నిశ్చయంగా మనం వాటిమీదికి దాడిపూర్వక విప్లవాత్మక యుద్ధానికి అనుకూలంగా వుంటాం. యిది మీకు విడ్డూరంగా వుంది కదూ, గర్డేనిన్‌గారూ? మరి, మీరు రోప్షిన్ రకం విప్లవకారులు గదా!

హంకార సిద్ధాంతపు ప్రాతిపదికమీద సకల దేశాల సోషల్ జాతీయ దురహంకారులనూ రాజీ చేయడం.

యీ మొరటు సిద్ధాంతాన్ని వివరించ నక్కర లేదు. స్ట్రూవె రాసిన 'విమర్శనాత్మక విషయాలు' 1894లో వెలువడింది; విప్లవ సారం ప్రక్షాళనం చేయబడిన ''మార్క్సిజం'' ముసుగులో తమ భావాలను ప్రతిపాదించి తమ కోర్కెలను సిఫారస్ చేసే విజ్ఞాన ప్రబుద్ధ రష్యన్ బూర్జువాల యీ అలవాటు గత యిరవై యేండ్లలో రష్యన్ సోషల్ డెమోక్రట్లకు సమగ్రంగా పరిచయమైంది. స్ట్రూవిజం అనేది మార్క్సిజంను ''దయ''తో చంపడానికీ, తమ ఆలింగనాలలో నలిపివేయడానికీ, మార్క్సిజంలోని ''ఆందోళనాత్మక,'' ''వాగాడంబర,'' ''బ్లాంకిస్టు ఊహాస్వర్గాత్మక'' పార్శ్వాన్ని తప్ప ''నిజంగా శాస్త్రీయమైన'' ''సకల'' పార్శ్వాలనూ, అంశాలనూ అంగీకరించే నటనతో దాన్ని చంపడానికీ బూర్జువా సిద్ధాంత వేత్తలు చేసే కేవల రష్యన్ ప్రయత్నం కాదు, మరి, యిటీవలి ఘటనలు స్పష్టంగా రుజువు చేసినట్లు, అంతర్జాతీయ ప్రయత్నం. మరొక విధంగా చెప్పాలంటే, వాళ్లు మార్క్సిజంనుండి ఉదారవాద బూర్జువావర్గానికి అంగీకారయోగ్యమైనదంతా తీసుకుంటారు, సంస్కరణల కొరకు చేసే పోరాటంతో సహా, (కార్మికవర్గ నియంతృత్వం లేకుండా) వర్గ పోరాటంతో సహా, ''సోషలిస్టు ఆదర్శాల'' ''సాధారణ'' గుర్తింపుతో సహా, పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో ''నూతన వ్యవస్థ''ను పెట్టడంతో సహా; మార్క్సిజంయొక్క సజీవ ఆత్మను ''మాత్రం,'' దాని విప్లవ సారాన్ని ''మాత్రం'' వాళ్లు తోసిపారేస్తారు.

మార్క్సిజం అనేది కార్మికవర్గ విమోచనోద్యమ సిద్ధాంతం. కనుక, మార్క్సిజం స్థానంలో స్ట్రూవిజంను పెట్టడంపట్ల వర్గచైతన్యం గల కార్మికులు గరిష్ఠ శ్రద్ధను చూపించాలనేది స్పష్టం. యిలా స్ట్రూవిజంను పెట్టే ప్రక్రియలోని చోదక శక్తులు వివిధమైనవి, అనేకమైనవి. మూడు ప్రధాన శక్తులను మాత్రం మేము సూచిస్తాం: (1) మార్క్స్ చెప్పింది నిజమని రుజువు చేసే సమాచారాన్ని శాస్త్రవిజ్ఞాన అభివృద్ధి అంతకంతకూ యెక్కువగా సమకూరుస్తున్నది. యిందువలన మార్క్స్‌తో కపటంగా పోరాటం చేయడం అవసరమైంది — మార్క్సిజంయొక్క సూత్రాలను బహిరంగంగా వ్యతిరేకించకుండా, మార్క్సిజంను అంగీకరించినట్లు నటించడమూ, అదే సమయంలో కూటతర్కం చేత దానిని నిర్వీర్యం చేయడమూ, దానిని బూర్జువావర్గానికి నిరపాయకరమైన పవిత్ర ''దేవతా విగ్రహం''గా మార్చడమూ. (2) సోషల్ డెమోక్రటిక్ పార్టీలలోని అవకాశవాద అభివృద్ధి మార్క్సిజంను అలా రూపుదిద్దడాన్ని పోషించి, అవకాశవాదానికి యిచ్చే రకరకాల రాయితీలను సమర్థించేటట్లుగా మార్క్సిజంను సర్దుతుంది. (3) సామ్రాజ్యవాద యుగంలో యితర జాతు లన్నిటినీ పీడించే ''గొప్ప,'' అధిక సౌకర్యయుత జాతుల మధ్య ప్రపంచం పంపకమై వుంటుంది. యీ అధిక సౌకర్యాలయొక్కా, యీ పీడనయొక్కా ఫలి

తంగా లభించిన కొల్లసొమ్ముకు చెందిన మెతుకులు పెటీబూర్జువావర్గంలోని కొన్ని విభాగాల భాగానికీ, కార్మికవర్గ అగ్రవర్ణానికీ, బ్యూరాక్రసీకీ నిస్సందేహంగా రాలుతాయి. కార్మికవర్గంలోనూ, శ్రామిక జనాలలోనూ తృణప్రాయమైన మైనారిటీగా వుండే యీ పొరలు "స్వాతివిజం"వైపు మొగ్గుతాయి; యెందుకంటే, సకల జాతులకూ చెందిన పీడిత జనాలకు వ్యతిరేకంగా తమ "సొంత" జాతీయ బూర్జువావర్గంతో తాము చేసుకొనే పొత్తుకు అది వాళ్లకు సమర్థనను సమకూరుస్తుంది గనుక. ముందు ముందు, ఇంటర్నేషనల్ పతనపు కారణాల సందర్భంగా, దీనిని వివరించే అవకాశం వస్తుంది.

## IV

సోషల్ జాతీయ దురహంకారపు అత్యంత నిగూఢమైన సిద్ధాంతం, శాస్త్రీయంగానూ, అంతర్జాతీయంగానూ కనిపించేటట్లు అత్యంత నేర్పుగా మెరుగులు పెట్టబడినట్టిది, యేమిటంటే, కాట్స్కీ ప్రతిపాదించిన "అధిసామ్రాజ్యవాద" సిద్ధాంతం. యీ సిద్ధాంతం యొక్క అత్యంత స్పష్టమైన, అత్యంత కచ్చితమైన, అత్యంత యిటీవలి వివరణ రచయిత మాటల్లోనే యిక్కడుంది:

> "బ్రిటన్‌లో రక్షణవాద* ఉద్యమం అణగిపోవడమూ, అమెరికాలో సుంకాలను తగ్గించడమూ, నిరాయుధీకరణవైపు మలుపూ, యుద్ధానికి సరిగ్గా ముందరి సంవత్సరాలలో ఫ్రాన్సు, జర్మనీలనుండి పెట్టుబడి యెగుమతి త్వరగా తగ్గిపోవడమూ, చివరి విషయంగా ఫైనాన్స్ పెట్టుబడికి చెందిన వివిధ ముఠాల మధ్య అంతర్జాతీయంగా పెనవేసుకున్న సంబంధాల పెరుగుదలా — యివన్నీ నన్ను ఆలోచించేటట్లు చేసినాయి: ప్రస్తుత సామ్రాజ్యవాద విధానాన్ని తొలగించి, దాని స్థానంలో ఒక కొత్త అధిసామ్రాజ్యవాద విధానం — జాతీయ ఫైనాన్స్ పెట్టుబడుల పరస్పర వైరాలను తొలగించి వాటి స్థానంలో అంతర్జాతీయ సమైక్య ఫైనాన్స్ పెట్టుబడియొక్క సంయుక్త ప్రపంచ దోపిడీని నిలిపే విధానం — రాజాలదా అని. పెట్టుబడిదారీ వ్యవస్థలో యిలాంటి కొత్త దశను కనీసం ఊహించవచ్చు. దీన్ని సాధించగలమా? యీ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి తగినన్ని ఆధారాలు లేవు...." (*Die Neue Zeit*, నం. 5, ఏప్రిల్ 30, 1915, పుట 144).

---

* రక్షణవాదం: స్వదేశ పరిశ్రమల రక్షణార్థం విదేశ సరుకులమీద దిగుమతి సుంకాలు విధించడం. — సం.

"ప్రస్తుత యుద్ధపు గతీ, ఫలితమూ యీ విషయంలో నిర్ణయాత్మకంగా వుండవచ్చు. ఫైనాన్స్ పెట్టుబడిదారుల మధ్య కూడా జాతీయ ద్వేషాన్ని అత్యున్నత ప్రమాణానికి యెగదోయడంద్వారానూ, ఆయుధాల పోటీని తీవ్రపరచడంద్వారానూ, రెండవ ప్రపంచ యుద్ధాన్ని అనివార్యం చేయడంద్వారానూ అది అధిసామ్రాజ్యవాదపు దుర్బల బీజాలను పూర్తిగా నలిపివేయవచ్చు. అలాంటి పరిస్థితులలో, 'అధికారానికి దారి' అన్న నా పుస్తకంలో నేను భవిష్యద్దర్శనం చేసి, సూత్రీకరించినది భయంకరమైన ప్రమాణాలలో నిజవౌతుంది; వర్గ వైరుధ్యాలు అంతకంతకూ తీవ్రమై, దానివెంట పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క నైతిక క్షీణత (శాబ్దికంగా: "వ్యాపారం కోల్పోవడం, Abwirtschaftung" దివాలా తీయడం) వస్తుంది...." (యీ పటాటోపపు పదంద్వారా కాట్స్కీ ఉద్దేశించేది "కార్మికవర్గానికీ, ఫైనాన్స్ పెట్టుబడికీ మధ్య వున్న పొరలకు," అనగా "మేధావివర్గానికీ, పెటీబూర్జువావర్గానికీ, సన్నకారు పెట్టుబడిదార్లకు కూడానూ" పెట్టుబడిదారీ వ్యవస్థపట్ల గల "ద్వేషం" మాత్రమే అని గమనించాలి.) "కానీ యుద్ధం మరొక విధంగా ముగియవచ్చు. అధిసామ్రాజ్యవాదపు దుర్బల బీజాలు బలపడడానికి అది దారితీయవచ్చు.... దాని గుణపాఠాలు (యిది గమనించండి!) శాంతి పరిస్థితులలో మనం యే ఘటనల కొరకు చాలా కాలం ఆగాల్సో ఆ ఘటనలను త్వరపరచవచ్చు. అది దీనికి దారి తీయకపోతే, జాతుల మధ్య ఒప్పందానికీ, నిరాయుధీకరణకూ, చిరస్థాయి అయిన శాంతికీ దారితీయకపోతే, అప్పుడు యుద్ధానికి ముందు పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క పెరుగుతున్న నైతిక క్షీణతకు దారితీసిన కారణాలలో కెల్లా అధ్వాన్నమైనవి అదృశ్యం కావచ్చు." కొత్త దశ సహజంగానే కార్మికవర్గానికి "కొత్త దౌర్భాగ్యాలు," "బహుశా యింకా అధ్వాన్నమైనవి," తెస్తుంది, కానీ "కొంత కాలంపాటే" "అధిసామ్రాజ్యవాదం" "పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రంలోపల కొత్త ఆశల, నిరీక్షితాల యుగాన్ని సృష్టించవచ్చు" (పుట 145).

యీ "సిద్ధాంతం"నుండి సోషల్ జాతీయ దురహంకారానికి సమర్థన యెలా లాగబడింది?

"సిద్ధాంతవేత్త"కు కాస్త విడ్డూరమైన యీ కింది విధంగా:

సామ్రాజ్యవాదమూ, అది ఉత్పన్నం చేసే యుద్ధాలూ యాదృచ్ఛికం కావనీ, ఫైనాన్స్ పెట్టుబడి పెత్తనాన్ని కలిగించిన పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క అనివార్య ఉత్పాదితం అనీ జర్మనీలోని వామపక్ష సోషల్ డెమొక్రట్లు అంటారు. కనుక, విప్లవాత్మక సామూహిక

పోరాటానికి మారడం అవసరం; యెందుకంటే, సాపేక్ష శాంతియుత దశ ముగిసింది గనుక. సామ్రాజ్యవాదం ''అవశ్యం'' గనుక మనం కూడా సామ్రాజ్యవాదులంగా వుండాలి, అని ''దక్షిణ'' పక్ష సోషల్ డెమోక్రట్లు నిర్లజ్జగా ప్రకటిస్తారు. ''సెంటర్'' పాత్రలో కౌట్స్కీ యీ రెండు అభిప్రాయాలనూ రాజీ చేయడానికి ప్రయత్నిస్తాడు.

> ''అతివాద వామపక్షీయులు'' అనివార్యమైన సామ్రాజ్యవాదానికి సోషలిజంను ''పోటీగా పెట్ట'' గోరుతారు, అనగా ''సకల రూపాల పెట్టుబడిదారీ పెత్తనానికీ పోటీగా మనం అర్ధ శతాబ్దిగా సోషలిజం కొరకు సాగిస్తున్న ప్రచారాన్ని మాత్రమే కాక, సోషలిజంను తక్షణం సాధించడాన్ని కూడా''అని కౌట్స్కీ తన పుస్తకం 'జాతీయ రాజ్యమూ, సామ్రాజ్యవాద రాజ్యమూ, రాజ్యాల సమితీ' (న్యూరెంబెర్గ్, 1915)లో రాస్తాడు. ''యిది చాలా తీవ్రమైనదిగా కనిపిస్తుంది, కానీ యిది సోషలిజంను తక్షణం ఆచరణలో సాధించడంమీద నమ్మకం లేని యెవరినైనా సామ్రాజ్యవాద శిబిరంలోకి తరమడానికి మాత్రమే ఉపకరిస్తుంది'' (పుట 17, కిందిగీతలు మావి).

సోషలిజంను తక్షణం సాధించడం గురించి కౌట్స్కీ మాట్లాడే టప్పుడు, అతను జిత్తుకు దిగుతున్నాడు; యెందుకంటే, జర్మనీలో, ముఖ్యంగా మిలిటరీ సెన్సర్‌షిప్‌కింద, విప్లవాత్మక కార్యాచరణను గురించి మాట్లాడకూడదనే విషయాన్ని అతను ఆసరాగా తీసుకుంటున్నాడు. వామపక్షం పార్టీనుండి విప్లవాత్మక కార్యాచరణ కొరకు తక్షణ ప్రచారాన్నీ, సన్నాహాన్నీ డిమాండు చేస్తున్నదనీ, ''సోషలిజంను తక్షణం ఆచరణలో సాధించడం'' కాదనీ కౌట్స్కీకి బాగా తెలుసు.

సామ్రాజ్యవాదపు అవశ్యకతనుండి వామపక్షం విప్లవాత్మక కార్యాచరణ అవశ్యకతను లాగుతుంది. కానీ, ''అధిసామ్రాజ్యవాద సిద్ధాంతం'' కౌట్స్కీ అవకాశవాదులను సమర్థించే సాధనంగా ఉపకరిస్తుంది — అవకాశవాదులు బూర్జువావర్గంవైపుకు పోనట్లూ, కేవలం సోషలిజం వెంటనే రాగలదని ''నమ్మ''నట్లూ, నిరాయుధీకరణకూ, చిరస్థాయి అయిన శాంతికీ చెందిన కొత్త ''యుగం'' ప్రవేశపెట్టబడ ''వచ్చు'' నని యెదురుచూస్తున్నట్లూ అభిప్రాయం సృష్టించే విధంగా పరిస్థితిని చిత్రించే సాధనంగా ఉపకరిస్తుంది. యీ ''సిద్ధాంతం''యొక్క తాత్పర్యం యీ కిందిది, యీ కిందిదిగా మాత్రమే వుండగలదు: అవకాశవాదులూ, అధికారిక సోషల్ డెమోక్రటిక్ పార్టీలూ బూర్జువావర్గానికి అంటిపెట్టుకోవడాన్నీ, వాళ్లు ప్రస్తుత కల్లోల యుగంలో విప్లవాత్మక, అనగా కార్మికవర్గ, యెత్తుగడలను తిరస్కరించడాన్నీ, బాసెల్ తీర్మానపు గంభీర ప్రకటనలు వున్నప్పటికీ యిలా

చేయడాన్నీ సమర్థించడానికి గాను కౌట్స్కీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన నూతన శాంతియుత యుగం వస్తుందనే ఆశను వాడుకుంటున్నాడు.

అంతే కాక, యీ నూతన దశ కొన్ని నిర్దిష్ట పరిస్థితులనుండి యేర్పడుతుందనీ, అవశ్యంగా యేర్పడుతుందనీ కౌట్స్కీ చెప్పడు. తద్వ్యతిరేకంగా, యీ నూతన దశ "సాధ్యమా" కాదా అనేది తానింకా నిర్ణయించను కూడా లేదని అతను నిరాఘాటంగా చెప్తున్నాడు. నూతన యుగానికి అనుకూలమైన "ధోరణులను," కౌట్స్కీ సూచించినవాటిని పర్యాలోచించండి. ఆశ్చర్యం కలిగేటట్లుగా, "నిరాయుధీకరణవైపు మలుపును" రచయిత ఆర్థిక విషయాలలో చేర్చినాడు! దీని అర్థం యేమిటంటే, కౌట్స్కీ అంతర్వైరుధ్యాల తగ్గుదల సిద్ధాంతంతో బొత్తిగా పొసగని నిర్వివాదమైన వాస్తవాలనుండి తప్పించుకొనేటందుకు అమాయక అల్పబుద్ధి మాటల చాటునా, పగటి కలల చాటునా దాక్కోడానికి ప్రయత్నిస్తున్నాడు. కౌట్స్కీయొక్క "అధిసామ్రాజ్యవాదం"లో — అన్నట్లు, రచయిత చెప్పదలచుకున్న దానిని యీ పదం బొత్తిగా వ్యక్తం చేయదు — పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క అంతర్వైరుధ్యాల ప్రచండమైన తగ్గుదల యిమిడివుంది. "బ్రిటన్‌లోనూ, అమెరికాలోనూ రక్షణ వాదం అణగిపోతున్నద"ని అతను అంటాడు. కానీ అక్కడ నూతన యుగానికి అనుకూలమైన ధోరణి కించిత్తైనా యెక్కడుంది? తీవ్రమైన రక్షణవాదం అమెరికాలో యిప్పుడు అణగిపోతున్నది, కానీ రక్షణవాదం నిలిచివుంది; అలాగే బ్రిటన్‌కు చెందిన వలసలలో అధిక సౌకర్యాలూ, ఆ దేశానికి అనుకూలమైన సుంకాలూ నిలిచివున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క మునుపటి "శాంతియుత" దశనుండి ప్రస్తుత సామ్రాజ్యవాద దశకు జరిగిన మార్పు దేనిమీద ఆధారపడిందీ జ్ఞాపకం చేసుకుందాం: నిర్నిబంధ పోటీ స్థానంలో గుత్త పెట్టుబడిదారీ కంబైన్లు వచ్చినాయి, ప్రపంచం పంపకమైంది. యీ రెండు వాస్తవాలూ (అంశాలు కూడా) తేటతెల్లంగా ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యం గలవి: పెట్టుబడి ఆటంకం లేకుండా తన వలసలను పెంచుకోవడమూ, ఆఫ్రికా, వగైరాలలోని అనాక్రమిత భూమిని వశపరచుకోవడమూ చేసే స్థితిలో వుండినంత కాలం, పెట్టుబడి సాంద్రీకరణ దుర్బలంగా వుండి, గుత్త సంస్థలు, అనగా మొత్తం ఒక పరిశ్రమ శాఖమీద పెత్తనం చేయడానికి వీలు కలిగించేటంత ప్రమాణంగల సంస్థలు, యేవీ లేకుండా వుండినంత కాలం నిర్నిబంధ వర్తకమూ, శాంతియుత పోటీ సాధ్యమైనాయి, అవసరమైనాయి. అలాంటి గుత్త సంస్థల అవతరణా, పెరుగుదలా (యీ ప్రక్రియ బ్రిటన్‌లో గానీ, అమెరికాలో గానీ ఆపబడిందా? యుద్ధం దీనిని త్వరపరచిందనీ, తీవ్రపరచిందనీ అనే విషయాన్ని నిరాకరించే సాహసం కౌట్స్కీకి కూడా లేదు) మునుపటి నిర్నిబంధ పోటీని అసాధ్యం చేసినాయి; అవి దాని పాదాల కింది భూమిని తొలగించినాయి, మరొక వైపున ప్రపంచ పంపకం వలసలయొక్కా, పలుకు

బడి మండలాలయొక్క పునఃపంపకం కొరకు శాంతియుత విస్తరణనుండి సాయుధ పోరాటానికి మారేటట్లు పెట్టుబడిదార్లను నిర్బంధిస్తుంది. రెండు దేశాలలో రక్షణవాదం అణగిపోవడం యీ విషయంలో యే మార్పైనా కలిగిస్తుం దనుకోవడం హాస్యాస్పదం.

రెండు దేశాల పెట్టుబడి యెగుమతులు కొద్ది సంవత్సరాల కాలంలో తగ్గిపోవడాన్ని పరీక్షిద్దాం. 1912లో యీ రెండు దేశాలకూ – ఫ్రాన్సుకూ, జర్మనీకీ – ఒక్కొక దానికి 3500 కోట్ల మార్కుల (సుమారు 1700 కోట్ల రూబుళ్ల) విదేశ పెట్టుబడులు వుండినాయి, హార్మ్స్ గణాంక లెక్కల ప్రకారం; కాగా ఒక్క బ్రిటన్‌కే అంత రెండంతల మొత్తం వుండింది.* పెట్టుబడి యెగుమతుల పెరుగుదల పెట్టుబడిదారీ వ్యవస్థలో యెప్పుడూ సమంగా జరగలేదు, అలా జరగడం సాధ్యమూ కాదు. పెట్టుబడి సంచయనం తగ్గిందని గానీ, స్వదేశ మార్కెట్ సామర్థ్యం, ఉదాహరణకు జనాల పరిస్థితులలో పెద్ద మెరుగుదల కలగడంద్వారా, యే ముఖ్యమైన మార్పుకైనా లోబడిందని గానీ సూచన ప్రాయంగా కూడా చెప్పే సాహసం లేదు కౌట్స్కీకి. యీ పరిస్థితులలో, రెండు దేశాల పెట్టుబడి యెగుమతులు పలు సంవత్సరాలమీద తగ్గడమంటే నూతన యుగం వస్తున్నట్లు అర్థం కాజాలదు.

"ఫైనాన్స్ పెట్టుబడికి చెందిన వివిధ ముఠాల మధ్య అంతర్జాతీయంగా పెనవేసుకున్న సంబంధాల పెరుగుదల" ఒక్కటే నిజంగా సార్వత్రికమైన, నిస్సంశయమైన ధోరణి – గత కొద్ది సంవత్సరాల కాలంలోనూ, రెండు దేశాలలోనూ కాదు, మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ మంతటా. కానీ యీ ధోరణి మునుపటిలాగ ఆయుధాల కొరకు ప్రయత్నాన్ని కాక, నిరాయుధీకరణ కొరకు ప్రయత్నాన్ని యెందుకు సృష్టించాలి? ప్రపంచ ప్రసిద్ధమైన ఫిరంగుల (అలాగే ఆయుధాల) ఉత్పత్తిదార్లలో యే సంస్థనైనా, ఉదాహరణకు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను, తీసుకోండి. యీ సంస్థ లాభాలు 1905–1906లోని 6,06,000 పౌండ్ల (సుమారు 60,00,000 రూబుళ్ల)నుండి 1913లోని

---

* చూ: Bernhard Harms, *Probleme der Weltwirtschaft*, Jena, 1912 (బెర్న్‌హార్డ్ హార్మ్స్ 'ప్రపంచ ఆర్థికవ్యవస్థ సమస్యలు,' యేనా, 1912. – సం.); George Paish, *Great Britains Capital Investments in Colonies etc. Journal of the Royal Statistical Society*, Vol. LXXIV, 1910/11, p. 167 (జార్జ్ పైష్ 'వలసలూ, వగైరాలలో గ్రేట్ బ్రిటన్ పెట్టుబడులు,' 'రాయల్ గణాంక సంఘం పత్రిక,' సంపుటి LXXIV, 1910/11, పుట 167. – సం.). 1915 తొలి భాగంలో ఒక ఉపన్యాసంలో లాయిడ్ జార్జ్ విదేశాలలో బ్రిటిష్ పెట్టుబడిని 400 కోట్ల పౌండ్లుగా, అనగా 8000 కోట్ల మార్కులుగా అంచనా వేసినాడు.

8,56,000 పౌండ్లకూ, 1914లోని 9,40,000 పౌండ్ల (90,00,000 రూబుళ్ల)కూ పెరిగినట్లు తెలిపే అంకెలను బ్రిటిష్ 'ఎకనమిస్ట్'[15] యిటీవల (మే 1, 1915) ప్రచురించింది. యిక్కడ, ఫైనాన్స్ పెట్టుబడి పెనవేసుకోవడం మహా ప్రస్ఫుటంగా వుంది, పెరుగుతూ కూడా వుంది; జర్మన్ పెట్టుబడిదార్లకు బ్రిటిష్ వ్యాపార సంస్థలలో హోల్డింగులు వున్నాయి, బ్రిటిష్ వ్యాపార సంస్థలు ఆస్ట్రియా కొరకు జలాంతర్గాములు నిర్మిస్తాయి, యింకా యిలాగే. పెట్టుబడి ప్రపంచవ్యాప్త ప్రమాణంలో పెనవేసుకొని, ఆయుధాలమీదా, యుద్ధాలమీదా వృద్ధిచెందుతున్నది. వ్యష్టి రాజ్యాలలోని పెట్టుబడి అంతర్జాతీయంగా కలవడమూ, పెనవేసుకోవడమూ అనేది నిరాయుధీకరణ వైపు ఆర్థిక మలుపును విధిగా సృష్టిస్తుందని అనుకోవడమంటే, క్రియలో, వర్గ వైరుధ్యాలు వాస్తవంగా తీవ్రవవౌతున్న విషయాన్ని కాదని, దాని స్థానంలోకి వర్గ వైరుధ్యాలు సడలుతాయనే సదుద్దేశపు అల్పబుద్ధి ఆశలను రానివ్వడ మన్నమాట.

## V

కౌట్స్కీ యుద్ధ "గుణపాఠాల" గురించి మాట్లాడేదీ, యుద్ధం కలిగించే దీనావస్థ పట్ల నైతిక వెలపరందృష్ట్యా ఆ గుణపాఠాలను చిత్రించేదీ పూర్తి అల్పబుద్ధి తత్వంలో. ఉదాహరణకు, 'జాతీయ రాజ్యమూ, వగైరా' అనే పుస్తకంలో అతను యెలా వాదించేదీ యిదుగోండి:

> "సార్వత్రిక శాంతిలోనూ, నిరాయుధీకరణలోనూ గొప్పగా ప్రయోజనంగల ప్రజానీకపు పొరలు వున్నాయనేది నిస్సందేహమైనది, రుజువుచేయ నక్కర లేనిది. పెటీబూర్జువాలూ, సన్నకారు రైతులూ, వాళ్లతోపాటు అనేక పెట్టుబడిదారులూ, మేధావులూ కూడానూ యుద్ధ ఫలితంగానూ, ఆయుధాల ఫలితంగానూ తాము పొందే నష్టాన్ని మించిన యే ప్రయోజనాలచేతా సామ్రాజ్యవాదానికి ముడివేయబడివుండలేదు" (పుట 21).

యిది రాసింది 1915 ఫిబ్రవరిలో! ఆస్తిపర వర్గాలన్నీ, పెటీబూర్జువావర్గందాకా, "మేధావివర్గం"దాకా, మూకుమ్మడిగా సామ్రాజ్యవాదులలో కలిసినారని వాస్తవాలు తెలుపుతాయి. కానీ కౌట్స్కీ, గుల్లలో జీవించిన మనిషి[16]లాగ, అసాధారణమైన స్వయంసంతృప్తి వాలకంతోనూ, తేనె పూసిన మాటలతోనూ వాస్తవాలను తోసిపారవేస్తాడు. అతను పెటీబూర్జువావర్గపు ప్రయోజనాలను వాళ్ల ప్రవర్తననుబట్టి కాక, కొందరు పెటీబూర్జువాల మాటలనుబట్టి అంచనావేస్తాడు, అడుగడుగునా ఆ మాటలను చేతలు పూర్వపక్షం చేసినప్పటికీ. అది సరిగ్గా దరహంమీద బూర్జువావర్గ "ప్రయోజనాలను" వాళ్ల

చేతలనుబట్టి కాక, యీనాటి వ్యవస్థ క్రైస్తవమత ఆదర్శాలచేత నిండివుందని బూర్జువా మతగురువులు యిచ్చే పరోపకారపు ఉపన్యాసాలనుబట్టి అంచనావేసినట్లుంది. కౌట్స్కీ మార్క్సిజంను దాని సార మంతటినీ తోడిపారవేసే పద్ధతిలో ప్రయోగిస్తాడు; ఫలితంగా యేదో అలౌకికమైన, లోకాంతరానికి చెందిన అర్థంలో "ప్రయోజనాలు" అనే పడికట్టు మాట మిగులుతుంది; దాని అర్థం నిజమైన అర్థశాస్త్రం కాదు, సర్వజన సంక్షేమం కొరకు అమాయకమైన ఆకాంక్షలు.

మార్క్సిజం నిత్య జీవితంలో వ్యక్తమయ్యే వర్గ వైరుధ్యాలనుబట్టీ, వర్గ పోరాటాన్నిబట్టీ "ప్రయోజనాలను" అంచనావేస్తుంది. పెటీబూర్జువాలు అంతర్వైరుధ్యాల సడలుబాటును గురించి వదరుతారు, కలలు గంటారు, వాటి తీవ్రత "హానికరమైన పర్యవసానా"లకు దారితీస్తుందని "వాదిస్తారు." సామ్రాజ్యవాదమంటే ఆస్తిపర వర్గాల పొరలన్నీ ఫైనాన్స్ పెట్టుబడికి లోబడివుండడమూ, అయిదారు "గొప్ప" రాజ్యాల మధ్య ప్రపంచం పంపకం కావడమూ; వాటిలో అత్యధిక భాగం యిప్పుడు యుద్ధంలో నిమగ్నమైనాయి. గొప్ప రాజ్యాల మధ్య ప్రపంచం పంపకం కావడమంటే, వాటి ఆస్తిపర వర్గాలన్నీ వలసలనూ, పలుకుబడి మండలాలనూ కలిగివుండడంలోనూ, యితర జాతులను పీడించడంలోనూ, "గొప్ప" రాజ్యానికీ, పీడక జాతికీ చెందడంవలన కలిగే అంతో యింతో లాభదాయకమైన పదవులనూ, అధిక సౌకర్యాలనూ సంపాయించడంలోనూ ప్రయోజనం కలిగివుండడం.*

---

* ప్రభుత్వ, మునిసిపల్ రుణాలతో సహా, వాణిజ్య, ఉత్పాదక సంస్థలూ, వగైరాల తనఖాలతో, షేర్లతో సహా, మొత్తం ప్రపంచంలోని సెక్యూరిటీల విలువ 1915 నాటికి 73,200 కోట్ల ఫ్రాంకులుగా లెక్కించబడిందని ఇ. షుల్జె అంటాడు. యీ మొత్తంలో బ్రిటన్ భాగం 13,000 కోట్ల ఫ్రాంకులు, అమెరికా సంయుక్త రాష్ట్రాలది 11,500 కోట్లు, ఫ్రాన్సుది 10,000 కోట్లు, జర్మనీది 7,500 కోట్లు, అనగా నాలుగు గొప్ప రాజ్యాలదీ 42,000 కోట్లు, అనగా సగానికి పైగా. యితర జాతులను మీరిపోయి, వాటిని పీడిస్తూ, కొల్లగొట్టుతూ వుండే ప్రముఖ గొప్ప రాజ్యాలకు చేరే లాభాలనూ, అధిక సౌకర్యాలనూ దీనినిబట్టి తెలుసుకోవచ్చు. (Dr. Ernst Schultze, *Das französische Kapital in Russland — Finanz-Archiv*, Berlin, 1915, Jahrg 32, S. 127 డాక్టర్ ఎర్నెస్ట్ షుల్జె, 'రష్యాలో ఫ్రెంచి పెట్టుబడి' — ఫైనాన్స్ చారిత్రక పత్రాగారం, బెర్లిన్, 1915, 32వ యేటి ప్రచురణ, పుట 127. — సం.) గొప్ప రాజ్యానికి "మాతృదేశ రక్షణ" అంటే పరాయి దేశాలను కొల్లగొట్టడంలో భాగానికి హక్కు. అందరికీ తెలిసినట్లు, రష్యాలో మిలిటరీ ఫ్యూడల్ సామ్రాజ్యవాదంకంటె పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం బలహీనంగా వుంది.

పాత పద్ధతిలో — సాఫీగా అభివృద్ధి చెందుతూ, క్రమక్రమంగా కొత్త దేశాలకు వ్యాపించే పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన సాపేక్షంగా నిశ్చలమైన, సంస్కారయుతమైన, శాంతియుతమైన పరిస్థితులలో — జీవితం కొనసాగ జాలదు. కొత్త యుగం వచ్చింది. ఫైనాన్స్ పెట్టుబడి యేదైనా ఒక దేశాన్ని గొప్ప రాజ్యాల శ్రేణినుండి తొలగిస్తుంది, సంపూర్ణంగా తొలగిస్తుంది (బ్రిటన్‌తో యుద్ధం పెట్టుకున్న జర్మనీ చేయడానికి పూనుకున్నట్లు) దానికి దాని వలసలూ, పలుకుబడి మండలాలూ లేకుండా చేస్తుంది, అది పెటీ బూర్జువావర్గానికి దాని "గొప్ప రాజ్యపు" అధిక సౌకర్యాలూ, అదనపు ఆదాయాలూ లేకుండా చేస్తుంది. యుద్ధం దీనిని రుజువు చేసింది. 'అధికారానికి దారి' అనే తన పుస్తకంలో కాట్స్కీతో సహా అందరూ వైరుధ్యాల యే తీవ్రతను అంగీకరించినారో ఆ తీవ్రతయొక్క ఫలితం యిది.

గొప్ప రాజ్యపు అధిక సౌకర్యాల కొరకు సాయుధ ఘర్షణ యిప్పుడు వాస్తవం అయింది గనుక, కాట్స్కీ యుద్ధం భయానకమైనదనీ, నిరాయుధీకరణ ఉపకారకమైనదనీ నమ్మండని పెట్టుబడిదార్లకూ, పెటీబూర్జువాలకూ నచ్చజెప్ప గోరుతాడు — సరిగ్గా క్రైస్తవ మత గురువు చర్చి వేదికమీదనుండి మాట్లాడుతూ, సోదర మానవ ప్రేమ దైవోక్త ధర్మమనీ, ఆత్మిక తపన అనీ, నాగరికతయొక్క నైతిక నియమమనీ నమ్మమని పెట్టుబడిదారునికి నచ్చజెప్పే విధంగానే, సరిగ్గా అదే ఫలితాలతోనే. "అధిసామ్రాజ్యవాదా"నికి అనుకూలమైన ఆర్థిక ధోరణి అని కాట్స్కీ అనేది కీడు చేయకుండా మానుకోండని ఫైనాన్షర్లకు చేసే పెటీబూర్జువా ఉద్బోధ మాత్రమే.

పెట్టుబడి యెగుమతా? కానీ వలసలకంటె అమెరికా సంయుక్త రాష్ట్రాలలాంటి స్వతంత్ర దేశాలకు యెక్కువ పెట్టుబడి యెగుమతి అయింది. వలసలను వశపరచుకోవడమా? కానీ అవన్నీ వశపరచుకోబడినాయి, దాదాపు అన్నీ విముక్తి కొరకు పాటుపడుతున్నాయి. "భారతదేశం బ్రిటిష్ వలసగా వుండడం ఆగిపోవచ్చు, కానీ అఖండ సామ్రాజ్యంగా అది మరొక పరాయి రాజ్యపు పెత్తనంకిందికి యెప్పుడూ పోదు" (పైన ఉటంకించబడిన పుస్తకంలో పుట 49). "ముడి పదార్థాల విషయంలో తాను యితర దేశాలమీద ఆధారపడకుండా వుండేటట్లు చేసేటంత వలస సామ్రాజ్యాన్ని సంపాయించుకోడానికి యే పారిశ్రామిక పెట్టుబడిదారీ రాజ్యమైనా చేసే యే ప్రయత్నమైనా యితర పెట్టుబడిదారీ రాజ్యాలన్నీ దానికి వ్యతిరేకంగా యేకమయ్యేటట్లు చేయక తప్పదు, దానిని తన గమ్యం దగ్గరికి తీసుకపోకుండా అనంతమైన, ఆయాసకరమైన యుద్ధాలలో మగ్నం చేయక తప్పదు. అలాంటి విధానం ఆ రాజ్యంయొక్క యావత్తు ఆర్థిక జీవితం దివాలా తీయడానికి నిశ్చయమైన బాట" (పుటలు 72–73).

సామ్రాజ్యవాదాన్ని విసర్జించండని ఫైనాన్షర్లకు నచ్చజెప్పే అల్పబుద్ధి ప్రయత్నం కాదా యిది? దివాలా తీసే అవకాశం వుందని పెట్టుబడిదార్లను భయపెట్టే యే ప్రయత్న

మైనా స్టాక్‌యెక్స్ఛేంజిలో షేర్ల సట్టా వ్యాపారంలో "చాలా ఆస్తులు పోయినాయి గనుక" ఆ పని చేయవద్దని హితబోధ చేయడం లాంటిది. పెట్టుబడి పోటీ పెట్టుబడిదారునియొక్క, లేదా పోటీ జాతియొక్క దివాలావల్ల లాభపడుతుంది; యెందుకంటే, యీ విధంగా పెట్టుబడి మరింత సాంద్రీకృత మౌతుంది. కనుక, ఆర్థిక పోటీ, అనగా దివాలావైపు పోటీదారుని ఆర్థికంగా తరమడం, యెంత తీవ్రంగా, "గాఢంగా" వుంటే, అంతగా పెట్టుబడిదార్లు ఆ దిశలో పోటీదారుని తరిమేటందుకు మిలిటరీ ఒత్తిడిని జోడించడానికి పాటుపడతారు. వలసలకు గానీ, టర్కీలాంటి పరతంత్ర రాజ్యాలకు గానీ చేసినంత సౌకర్యదాయకంగా పెట్టుబడి యింకా యెగుమతి చేయబడగల దేశాలు తక్కువయ్యేకొద్దీ — అమెరికా సంయుక్త రాష్ట్రాలలాంటి స్వేచ్ఛాయుత, స్వతంత్ర, నాగరిక దేశాలకు చేసే పెట్టుబడి యెగుమతులకు భిన్నంగా అలాంటి సందర్భాలలో ఫైనాన్షర్‌కు మూడు రెట్లు లాభం వస్తుంది గనుక — టర్కీ, చైనా, వగైరాల అణచివేత కొరకూ, పంపకం కొరకూ జరిగే పోరాటం భీషణంగా వుంటుంది. ఫైనాన్స్ పెట్టుబడికీ, సామ్రాజ్యవాదానికీ చెందిన కాలాన్ని గురించి ఆర్థిక సిద్ధాంతం వెల్లడించేది అది. వాస్తవాలు వెల్లడించేది అది. కానీ కౌట్స్కీ ప్రతిదాన్నీ యీ చౌకబారు పెటీబూర్జువా "నీతి"గా మారుస్తాడు: టర్కీ పంపకం గురించి గానీ, భారత దేశాన్ని వశపరచుకోవడం గురించి గానీ ఆవేశపడడం నిరుపయోగం, యుద్ధానికి దిగడం నిశ్చయంగా నిరుపయోగం; యెందుకంటే అవి "యెలాగూ చాలా కాలం నిలవవు," అంతే కాక, పెట్టుబడిదారీ వ్యవస్థను శాంతియుతంగా అభివృద్ధి చేయడం మేలు.... వేతనాలు పెంచడంద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థను అభివృద్ధి చేయడమూ, స్వదేశ మార్కెట్‌ను విస్తృతపరచడమూ యింకా మేలనుకోండి; యిది బాగా "ఊహ కందుతుంది," ఫైనాన్షర్లకు ఉపదేశించడానికి మతగురువుకు యిది చాలా ఉచితమైన విషయం.... యెలాగూ వలసలు త్వరలో తమ విముక్తిని పొందుతాయి గనుక, ఆ వలసల గురించి బ్రిటన్‌మీద యుద్ధం చేయడం నిరుపయోగమని జర్మన్ ఫైనాన్షర్లకు వచ్చజెప్పడంలో సజ్జనుడైన కౌట్స్కీ దాదాపు కృతకృత్యుడైనాడు!...

1872కూ, 1912కూ మధ్య ఈజిప్టుకు బ్రిటన్ యెగుమతులూ, ఈజిప్టునుండి బ్రిటన్‌కు దిగుమతులూ మొత్తం బ్రిటిష్ యెగుమతుల, దిగుమతుల పెరుగుదలకు సమంగా పెరగలేదు. దీనినుండి "మార్క్సిస్టు" కౌట్స్కీ యీ నీతి లాగుతాడు: "మిలిటరీ ఆక్రమణ లేకుండా, కేవలం ఆర్థిక అంశాల చర్య ఫలితంగా ఈజిప్టుతో బ్రిటిష్ వర్తకం యింతకంటె తక్కువగా అభివృద్ధి చెందివుండేదని అనుకోడానికి మన కే కారణమూ లేదు" (పుట 72). "పెట్టుబడియొక్క విస్తరణ కాంక్షలను... సామ్రాజ్యవాదపు హింసాయుత పద్ధతులద్వారా కాక, శాంతియుత ప్రజాస్వామ్యంద్వారా అత్యుత్తమంగా నెరవేర్చవచ్చు" (పుట 70).

యెంత అసాధారణమైన గురుతర, శాస్త్రీయ, "మార్క్సిస్టు" పరిశీలన! అసమంజసమైన చరిత్రను కాట్స్కీ దివ్యంగా "సరిదిద్దినాడు"; బ్రిటిష్‌వాళ్లు ఫ్రెంచివాళ్లనుండి ఈజిప్టును తీసుకోవలసిన అవసరం లేదనీ, జర్మన్ ఫైనాన్షర్లు యుద్ధం ప్రారంభించడమూ, టర్కిష్ దాడిని యేర్పాటు చేయడమూ, ఈజిప్టునుండి బ్రిటిష్‌వాళ్లను తరిమివేయడానికి యితర చర్యలు తీసుకోవడమూ పరమ నిరుపయోగమనీ అతను "రుజువు చేసినాడు"! యిదంతా కేవలం అపార్థం — ఈజిప్టులో హింసాయుత పద్ధతులు విసర్జించి "శాంతియుత ప్రజాస్వామ్యం" అవలంబించడం (కాట్స్కీ పద్ధతిలో పెట్టుబడి యెగుమతులు పెంచడానికి వీలుగా!) "శ్రేష్ఠంగా" వుంటుందని బ్రిటిష్‌వాళ్ల కింకా బుర్ర కెక్కలేదు.

> "పెట్టుబడిదారీ వ్యవస్థ ఉత్పన్నం చేసిన ఆర్థిక వైరుధ్యాలను నిర్నిబంధ వర్తకం పూర్తిగా తొలగిస్తుందని అనుకోవడం నిశ్చయంగా బూర్జువా నిర్నిబంధ వర్తకవాదుల భ్రమ. నిర్నిబంధ వర్తకం గానీ, ప్రజాస్వామ్యం గానీ వీటిని తొలగించజాలదు. జనాలమీద అత్యంత తక్కువ బాధనూ, త్యాగాన్నీ మోపే రూపాలలో చేసే పోరాటంద్వారా యీ వైరుధ్యాలను తొలగించడంలో మనకు అన్ని విధాలా ఆసక్తి వుంది" (పుట 73).

భగవంతుడు మనల్ని రక్షించుగాక! భగవంతుడు మనల్ని కనికరించుగాక! "అల్పబుద్ధి అంటే యెవడు?" అని లాసాల్ ప్రశ్నవేసి, సుప్రసిద్ధ కవి చెప్పిన యీ మాటలను ఉల్లేఖించడంద్వారా జవాబు చెప్పేవాడు: "అల్పబుద్ధి అంటే భయమూ, భగవంతుడు తనను కనికరిస్తాడనే ఆశా తప్ప యేమీ లేని పేగు."[17]

కాట్స్కీ మార్క్సిజంను సాటిలేని సానివృత్తికి దించినాడు, తాను నిజమైన మతగురువుగా మారినాడు. యీ మతగురువు శాంతియుత ప్రజాస్వామ్యాన్ని అవలంబించండని పెట్టుబడిదార్లకు నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తాడు — దీనిని పరస్పరవాదం అంటాడు: మొదట నిర్నిబంధ వర్తకం వుండి, తరువాత గుత్తసంస్థలూ, సామ్రాజ్యవాదమూ వచ్చివుంటే, "అధిసామ్రాజ్యవాదమూ," ఆ తరువాత మళ్లీ నిర్నిబంధ వర్తకమూ యెందుకుండగూడదు? — అని యితను వాదిస్తాడు. యీ మతగురువు "అధిసామ్రాజ్యవాదం" తెచ్చే వరాలను చిత్రించడంద్వారా పీడిత జనాలను ఓదారుస్తాడు — అది "సాధింపబడ"గలదో లేదో చెప్పే సాహసం యితనికి లేకపోయినప్పటికీ! మతం మనుషులను ఓదారుస్తుందనే కారణంతో దానిని సమర్థించినవాళ్లకు జవాబుగా ఫోయెర్‌బాఖ్ ఓదార్పుయొక్క ప్రగతి వ్యతిరేక ప్రాముఖ్యాన్ని చూపించడం సరైనది: బానిసను బానిసత్వంమీదికి తిరగబడేటట్లు యెసరేపడానికి బదులు ఓదార్చేవా డెవడైనా బానిస యజమానికి తోడ్పడుతున్నాడు.

తమ పాలనను రక్షించుకోడానికి పీడకవర్గాల కన్నిటికీ రెండు సామాజిక వృత్తులు అవసరం: ఉరితీతకాని వృత్తి, మతగురువు వృత్తి. పీడితుల ఆక్షేపణలనూ, ఆగ్రహాన్నీ అణచడానికి ఉరితీతకాడు అవసరం. పీడితులను ఓదార్చడానికీ, వాళ్ల బాధలూ, త్యాగాలూ తగ్గే అవకాశాలను వాళ్లకు చిత్రించి చూపడానికీ (యీ అవకాశాలు "సాధింపబడు"తాయనే హామీ యివ్వకుండా యీ పని చేయడం మరీ సులభం), అదే సమయంలో వర్గ పాలనను నిలిపివుంచి, తద్వారా వాళ్లను వర్గ పాలనతో రాజీచేయడానికీ, విప్లవాత్మక ఆచరణనుండి వాళ్లను పక్కకు మళ్లించడానికీ, వాళ్ల విప్లవ తత్వాన్ని బలహీనపరచడానికీ, వాళ్ల విప్లవ దీక్షను ధ్వంసం చేయడానికీ మతగురువు అవసరం. కౌట్స్కీ మార్క్సిజంను అత్యంత అసహ్యమైన, మతిహీనమైన విప్లవ ప్రతీఘాత సిద్ధాంతంగా మార్చినాడు, అత్యంత హీనమైన మతగురువుల తత్వంగా మార్చినాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థ లోపలి అంతర్వైరుధ్యాలు యెవరూ నిరాకరించని విధంగా, నిరాకరించజాలని విధంగా తీవ్రతరం కావడమూ, యుద్ధాలకూ, విప్లవాలకూ చెందిన దశ, కొత్త "విప్లవాత్మక దశ," సమీపించడమూ 1909లో తన 'అధికారానికి దారి'లో అతను అంగీకరించినాడు. "అకాల" విప్లవం వుండజాలదని అతను అన్నాడు; పోరాటం ప్రారంభం కాకముందు ఓటమి అవకాశాన్ని నిరాకరించజాలక పోయినా, తిరుగుబాటులో విజయం పొందే అవకాశాన్ని నమ్మకోడానికి నిరాకరించడం "మన ఉద్యమానికి ప్రత్యక్ష ద్రోహం" అని అతను అన్నాడు.

యుద్ధం రాకతో అంతర్వైరుధ్యాలు యింకా భీషణమైనాయి. జనాల బాధలు ప్రచండమైన ప్రమాణాలు అందుకున్నాయి. యుద్ధాంతం కనుచూపు మేరలో లేదు, యుద్ధ చర్యలు అంతకంతకూ వ్యాపిస్తున్నాయి. కౌట్స్కీ పుస్తకంమీద పుస్తకం రాసేస్తున్నాడు, సెన్సర్షిప్ ఆజ్ఞలకు నమ్రంగా లోబడుతున్నాడు; భూములు కొల్లగొట్టడానికీ, యుద్ధ బీభత్సాలకూ, యుద్ధ కాంట్రాక్టర్ల విపరీత లాభార్జనకూ, పెరిగిన జీవన వ్యయానికీ, ఆయుధ పరిశ్రమలలో సమీకరించబడిన కార్మికుల వాస్తవ బానిసత్వానికీ సంబంధించిన వాస్తవాలను అతను ఉటంకించడు; దానికి బదులు అతను కార్మికవర్గాన్ని ఓదారుస్తూనే వుంటాడు. యే యుద్ధాలలో బూర్జువావర్గం విప్లవకరంగా, ప్రగతిశీలంగా వుండిందో, వేటిలో "స్వయంగా మార్క్స్" యేదో ఒక బూర్జువావర్గానికి విజయాన్ని కాంక్షించినాడో ఆ యుద్ధాల ఉదాహరణను ఉటంకించడంద్వారా అతను అలా చేస్తాడు. వలసలు లేకుండా, యితరులను కొల్లగొట్టకుండా, యుద్ధాలూ, ఆయుధాలూ లేకుండా పెట్టుబడిదారీ వ్యవస్థ "సాధ్య"మని రుజువు చేయడానికీ "శాంతియుత ప్రజాస్వామ్యం" వాంఛనీయమని రుజువు చేయడానికీ గంపెడు అంకెలు ఉటంకించడంద్వారా అతను కార్మికవర్గాన్ని ఓదారుస్తాడు. జనాల బాధలు మరింత తీవ్ర మౌతున్న విషయాన్నీ, మన కన్నుల ముందరే విప్లవ సన్నివేశం

ఉద్భవిస్తున్న విషయాన్నీ నిరాకరించే సాహసం లేక (దీన్ని గురించి మాట్లాడరాదు, సెన్సర్షిప్ అనుమతించదు గనుక!) కౌట్స్కీ బూర్జువావర్గానికీ, అవకాశవాదులకూ దాస్యభావంతో, కొత్త దశలో "తక్కువ త్యాగాన్నీ, బాధనూ" కలిగించే పోరాట రూపాల "అవకాశాన్ని" చిత్రిస్తాడు (అది "సాధింపబడ" గలదని అతను హామీ యివ్వడు).... సరిగ్గా యీ కారణంవల్లనే ఫ్రాన్జ్ మేరింగ్, రోజా లుక్సెంబుర్గ్‌లు కౌట్స్కీని యెంతో సముచితంగా వాడ వదిన (Mädchen für alle) అన్నారు.

* * *

1905 ఆగస్టులో రష్యాలో విప్లవ సన్నివేశం వుండింది. అశాంత స్థితిలో వుండిన జనాలను "ఓదార్చ"డానికి జారు బులీగిన్ దూమను సమావేశపరుస్తానని వాగ్దానం చేసినాడు.[18] ఫైనాన్సర్లు ఆయుధాలను విసర్జించి, "చిరస్థాయి అయిన శాంతి"కి అంగీకరించడాన్ని "అధిసామ్రాజ్యవాదం" అనగలిగితే, సంప్రదింపుల పార్లమెంటరీ ప్రాతినిధ్యపు బులీగిన్ వ్యవస్థను "అధినిరంకుశత్వం"గా వర్ణించవచ్చు. ప్రపంచంలో కెల్ల పెద్ద ఫైనాన్సర్లలో వందమంది, వందల కొలది బ్రహ్మాండమైన సంస్థలలో "పెనవేసుకున్న"ట్టివాళ్ళు, యుద్ధం తర్వాత తాము నిరాయుధీకరణకు అనుకూలంగా వుంటామని జనాలకు రేపు వాగ్దానం చేస్తారని క్షణ కాలంపాటు అనుకుందాం (కౌట్స్కీ చెప్పే తెలివి తక్కువ సిద్ధాంతంనుండి రాజకీయ నిర్ధారణలు లాగేటందుకు క్షణ కాలంపాటు మాత్రమే యిలా అనుకుందాం). అలా వాగ్దానం జరిగితే కూడా, విప్లవ కార్యాచరణకు పూనుకోకుండా కార్మికవర్గానికి నచ్చజెప్పడం ఆ వర్గానికి పచ్చి ద్రోహమౌతుంది; ఆ కార్యాచరణ లేకుంటే సకల వాగ్దానాలూ, సకల సదవకాశాలూ మృగతృష్ణ మాత్రమే.

యుద్ధం పెట్టుబడిదారీ వర్గానికి అపారమైన లాభాలూ, కొత్త దోపిడీకి దివ్యమైన అవకాశాలూ (టర్కీ, చైనా, వగైరా), వందల కోట్ల విలువ గల కొత్త కాంట్రాక్టులూ, యెక్కువ వడ్డీ రేట్లతో కొత్త రుణాలూ తెచ్చింది. అంతే కాదు. కార్మికవర్గాన్ని చీల్చడమూ, కలుషితం చేయడమూ అనే యింకా గొప్ప రాజకీయ సౌకర్యాలనూ కూడా పెట్టుబడిదారీ వర్గానికి తెచ్చింది. కౌట్స్కీ యీ కాలుష్యాన్ని ప్రోత్సహిస్తున్నాడు; తమ "సొంత" జాతుల అవకాశవాదులతో, స్యూడెకుమ్‌లతో, కార్మికుల ఐక్యత అనే పేరుమీద అతను సమరశీల కార్మికుల మధ్య కలిగిన యీ అంతర్జాతీయ చీలికను ఆశీర్వదిస్తాడు! అయినా యింకా అర్థం చేసుకోనివాళ్ళు వున్నారు, పాత పార్టీల ఐక్యతా నినాదానికి అర్థం ఒక జాతి బూర్జువా వర్గంతో ఆ జాతి కార్మికవర్గపు ఐక్యత అనీ, వివిధ జాతుల కార్మికవర్గాల మధ్య చీలిక అనీ....

పై పంక్తులు రాసిన తర్వాత, మే 28 నాటి *Die Neue Zeit* (నం. 9) వెలువడింది, "సోషల్ డెమోక్రసీ పతనం"మీద కౌట్స్కీ ముగింపు వాదాలు (క్యూనొవ్‌కు అతని సమాధానంలో సెక్షన్ 7) గలది. సోషల్ జాతీయ దురహంకారాన్ని సమర్థించే తన పాత కూటతర్కాల నన్నిటినీ, ఒక కొత్తదాన్నీ కౌట్స్కీ యీ విధంగా క్రోడీకరిస్తాడు:

> "యుద్ధం కేవలం సామ్రాజ్యవాద యుద్ధమనీ, యుద్ధం ప్రారంభమైనప్పుడు సామ్రాజ్యవాదమూ, సోషలిజమూ అనే రెండే మార్గాంతరాలు వుండినాయనీ, జర్మనీ, ఫ్రాన్సులకు చెందిన, అనేక విషయాలలో బ్రిటన్‌కు కూడా చెందిన సోషలిస్టు పార్టీలూ, కార్మిక జనాలూ అనాలోచితంగానూ, కొద్దిమంది పార్లమెంటేరియన్ల పిలుపుమీదనూ సామ్రాజ్యవాదపు కౌగిలిలోకి వురికినారనీ, సోషలిజంకు ద్రోహం చేసినారనీ, తద్వారా చరిత్రలో సాటిలేని పతనాన్ని కలిగించినారనీ అనడం కేవలం అబద్ధం."

కొత్త కూటతర్కం, కార్మికులకు కొత్త మోసం: చిత్తగించండి, యుద్ధం "కేవలం" సామ్రాజ్యవాద యుద్ధం కాదట!

ప్రస్తుత యుద్ధంయొక్క స్వభావానికీ, ప్రాముఖ్యానికీ చెందిన సమస్యమీద కౌట్స్కీ అచ్చెరువు కలిగేటంతగా వూగిసలాడుతాడు; దొంగ తాను అప్పుడే దొంగతనం చేసిన స్థలానికి యెంత శ్రద్ధగా దూరవౌతాడో అంత శ్రద్ధగా యీ పార్టీ నాయకుడు బాసెల్, హెమ్నిట్స్ మహాసభల కచ్చితమైన, లాంఛనపూర్వకమైన ప్రకటనలను దాటవేస్తాడు. 1915 ఫిబ్రవరిలో రచింపబడిన 'జాతీయ రాజ్యమూ, వగైరా' అనే పుస్తకంలో కౌట్స్కీ "అయినప్పటికీ, అంతిమ పరిశీలనలో" యుద్ధం "సామ్రాజ్యవాద యుద్ధం" అని ఉద్ఘాటించినాడు (పుట 64). యిప్పుడు కొత్త మినహాయింపు ప్రవేశపెట్టబడింది: అది <u>కేవలం</u> సామ్రాజ్యవాద యుద్ధం కాదు. మరేమి కాగల దది?

అది జాతీయ యుద్ధం కూడా నట! కింది "ప్లెహానొవిస్టు" కుహనా తర్కంద్వారా కౌట్స్కీ యీ రాక్షస నిర్ధారణకు వస్తాడు:

> "ప్రస్తుత యుద్ధం సామ్రాజ్యవాదపు సంతానం మాత్రమే కాదు, రష్యన్ విప్లవపు సంతానం కూడా." 1904లోనే కౌట్స్కీ భవిష్యద్దర్శనం చేసినాడు, రష్యన్ విప్లవం పాన్‌స్లావిజంను[19] కొత్త రూపంలో పునరుద్ధరిస్తుందనీ, "ప్రజాతంత్ర రష్యా అనివార్యంగా జాతీయ స్వాతంత్ర్యం కొరకు ఆస్ట్రియన్, టర్కిష్ స్లావుల కోర్కెను పెద్దగా యెగదోస్తుందనీ.... అప్పుడు పోలిష్

సమస్య కూడా తీవ్రవవౌతుంది.... అప్పుడు ఆస్ట్రియా ముక్కలౌతుంది; యెందుకంటే, జారిజం పతనంతో, ప్రస్తుతం వికేంద్రీకరణ అంశాలను కలిపి బంధించే యినప కట్టు అప్పుడు ధ్వంసమై వుంటుంది'' (యీ చివరి నుడికారాన్ని కౌట్స్కీయే తన 1904 వ్యాసంనుండి ఉల్లేఖిస్తాడు). ''రష్యన్ విప్లవం... తూర్పు దేశాల జాతీయ ఆకాంక్షలకు శక్తివంతమైన కొత్త వూపు యిచ్చి, యూరప్ సమస్యలకు ఆసియా సమస్యలను కలిపింది. యీ సమస్య లన్నీ ప్రస్తుత యుద్ధంలో బలంగా అనుభూతవౌతూ, కార్మికవర్గ జనాలతో సహా ప్రజలలోని సామాన్య జనాల మనస్థితికి చాలా నిర్ణయాత్మకమైన ప్రాముఖ్యం సంతరించుకుంటున్నాయి, మరొక వైపున పాలక వర్గాలలో సామ్రాజ్యవాద ధోరణులు ప్రబలంగా వున్నాయి'' (పుట 273, కింది గీతలు మావి).

మార్క్సిజంను సానివృత్తికి దించిన మరొక ఉదాహరణ యిది! ''ప్రజాతంత్ర రష్యా'' తూర్పు యూరప్ జాతులలో స్వేచ్ఛ కొరకు ప్రయత్నాన్ని పెంపొందిస్తుంది (యిది నిర్వివాదం) గనుక ఆ మేరకు ప్రస్తుత యుద్ధం – ఒక్క జాతిని కూడా విముక్తి చేయకపోగా, ఫలితం యేమైనప్పటికీ, అనేక జాతులను బానిసలను చేసేటట్టిది – ''కేవలం'' సామ్రాజ్యవాద యుద్ధం కాదట. ఆస్ట్రియాయొక్క అప్రజాతంత్ర జాతీయ నిర్మాణం మూలంగా ''జారిజం పతనం'' ఆస్ట్రియా విచ్ఛిత్తిని కలిగిస్తుంది గనుక, తాత్కాలికంగా బలపడిన విప్లవ ప్రతీఘాత జారిజం, ఆస్ట్రియాను కొల్లగొట్టుతూ, ఆస్ట్రియాలో నివసిస్తున్న జాతులకు యింకా యెక్కువ పీడనను తెచ్చేటట్టిది, ఆ మేరకు ''ప్రస్తుత యుద్ధా''నికి కేవలం సామ్రాజ్యవాద స్వభావాన్ని కాక, కొంతవరకు జాతీయ స్వభావాన్ని యిచ్చిందట. ''పాలక వర్గాలు'' సామ్రాజ్యవాద యుద్ధపు జాతీయ లక్ష్యాలను గురించిన కట్టుకతలతో మందమతులైన పెటీబూర్జువాలనూ, హడలగొట్టబడిన రైతులనూ మోసగిస్తున్నాయి గనుక, పండితుడూ, ''మార్క్సిజం''మీద ప్రామాణికుడూ, రెండవ ఇంటర్నేషనల్ ప్రతినిధీ అయినవానికి పాలక వర్గాలు సామ్రాజ్యవాద ధోరణులనూ, ''ప్రజలూ,'' కార్మికవర్గ జనాలూ ''జాతీయ'' ఆకాంక్షలనూ వెల్లడిస్తారనే ''సూత్రం''తో జనాలను యీ మోసంతో రాజీ చేయడానికి ఆ మేరకు హక్కు వుందట.

తర్కం అత్యంత హీనమైన, నీచమైన కూటతర్కంగా మార్చబడింది!

ప్రస్తుత యుద్ధంలో జాతీయ అంశానికి ప్రాతినిధ్యం వహించేది ఆస్ట్రియామీద సెర్బియా చేసే యుద్ధం మాత్రమే (అన్నట్లు, యిది మా పార్టీయొక్క బెర్న్ కాన్ఫరెన్సు[20] తీర్మానంలో గమనించబడింది). సెర్బియాలోనూ, సెర్బులలోనూ మాత్రమే మనకు దీర్ఘకాలంగా వున్న జాతీయ విమోచనోద్యమం కనపడుతుంది, పదుల లక్షల మందిని, ''ప్రజ

లలోని సాధారణ జనాలను,'' ఆవరించే ఉద్యమం, ఆస్ట్రియామీద సెర్బియా చేసే ప్రస్తుత యుద్ధం దేని ''కొనసాగింపు''గా వుందో ఆ ఉద్యమం. యీ యుద్ధం యేకాకి యుద్ధమై వుంటే, అనగా యిది సార్వత్రిక యూరపియన్ యుద్ధంతోనూ, బ్రిటన్, రష్యా, వగైరాల స్వార్థ, పరభక్షణాత్మక లక్ష్యాలతోనూ ముడివడకుండా వుంటే, సెర్బియన్ బూర్జువావర్గపు విజయాన్ని కాంక్షించడం సకల సోషలిస్టుల విధిగా వుండేది — యిది ప్రస్తుత యుద్ధంలోని జాతీయ అంశంనుండి లాగవలసిన ఒకేఒక సరైన, పరమ అనివార్యమైన నిర్ధారణ. కానీ, ఆస్ట్రియన్ బూర్జువావర్గంయొక్క, మతగురువులయొక్క, సైనికవాదులయొక్క కొలువులో వున్న కూటతార్కికుడైన కౌట్స్కీ లాగనిది యీ నిర్ధారణే!

అంతే కాక, మార్క్సిస్టు పరస్పరవాదం, శాస్త్ర పరిణామ పద్ధతిలో చివరి మాటగా, ఒక వస్తువుమీద యేకాంతంగా చేసే పరీక్షను, అనగా పాక్షికమైన, పైశాచికంగా వికృత పరచబడిన పరీక్షను, నిషేధిస్తుంది. సెర్బో ఆస్ట్రియన్ యుద్ధంలోని జాతీయ అంశానికి సార్వత్రిక యూరపియన్ యుద్ధంలో యే గురుతరమైన ప్రాముఖ్యమూ లేదు, వుండజాలదు. జర్మనీ గెలిస్తే, అది బెల్జియంనూ, పోలండులో యింకా ఒక భాగాన్నీ, బహుశా ఫ్రాన్సులో కొంత భాగాన్నీ, వగైరాలను పీక నొక్కుతుంది. రష్యా గెలిస్తే, అది గలీషియానూ, పోలండులో యింకా ఒక భాగాన్నీ, ఆర్మీనియానూ, వగైరాలను పీక నొక్కుతుంది. యుద్ధం ''డ్రా'' అయితే, పాత జాతీయ పీడన నిలుస్తుంది. సెర్బియాకు, అనగా ప్రస్తుత యుద్ధంలోని భాగస్వాములలో బహుశా ఒక్క శాతానికి, యుద్ధం బూర్జువా విమోచనోద్యమానికి చెందిన ''రాజకీయాల కొనసాగింపు.'' తక్కిన తొంబై తొమ్మిది శాతానికి యుద్ధం సామ్రాజ్యవాద రాజకీయాల, అనగా జాతులను విముక్తి చేయడం కాక, బానిసలను చేయడం మాత్రమే చేతనైన ముదివగ్గు బూర్జువావర్గంయొక్క రాజకీయాల, కొనసాగింపు. సెర్బియాను ''విముక్తి చేస్తున్న'' ట్రైపుల్ ఆంటాంట్ ఆస్ట్రియాను కొల్లగొట్టడానికి ఇటాలియన్ సామ్రాజ్యవాదం చేసే సాయానికి బదులుగా, ఆ సామ్రాజ్యవాదానికి సెర్బియన్ స్వేచ్ఛయొక్క ప్రయోజనాలను అమ్ముతున్నది.

అందరికీ తెలిసిన దీని నంతటినీ అవకాశవాదులను సమర్థించడానికి కౌట్స్కీ సిగ్గు లేకుండా వికృతపరచినాడు. ప్రకృతిలో గానీ, సమాజంలో గానీ ''కేవల'' ఘటనలు లేవు, వుండజాలవు — మార్క్సిస్టు పరస్పరవాదం మనకు నేర్పేది అది; యెందుకంటే, కేవలత్వమనే భావమే ఒకానొక సంకుచితత్వాన్ని, మానవ గ్రహణశక్తిలో పాక్షికత్వాన్ని, ఒక వస్తువుయొక్క సాకల్య మంతటినీ, జటిలత్వ మంతటినీ ఆవరించజాలనిదాన్ని, సూచిస్తుందని పరస్పరవాదం తెలుపుతుంది. ప్రపంచంలో ''కేవల'' పెట్టుబడిదారీ వ్యవస్థ లేదు, వుండజాలదు; మనకు యెల్లప్పుడూ కనపడేది ఫ్యూడలిజంతోనో, అల్పబుద్ధితత్వంతోనో, మరొకదానితోనో కలిసిన పెట్టుబడిదారీ వ్యవస్థ. కనుక, ముసుగు లేని దోపిడీయొక్క లక్ష్యాలను

"జాతీయ" నుడికారాలతో ఉద్దేశపూర్వకంగా మరుగుపరుస్తున్న సామ్రాజ్యవాదులు "ప్రజలలోని సాధారణ జనాల"కు ఘోరమైన వంచన చేసే సందర్భాలలో, యీ యుద్ధం "కేవల" సామ్రాజ్యవాద యుద్ధం కాదని యెవరైనా జ్ఞాపకం చేసుకుంటే, అతను అపారంగా మంద బుద్ధి అయిన ఛాందసుడు, లేదా టక్కరీ, మోసగాడూ. అసలు విషయమంతా యేమిటంటే, "కార్మికవర్గ జనాలతో సహా ప్రజలలోని సాధారణ జనాల"కు జాతీయ విమోచన సమస్యలు "నిర్ణయాత్మక ప్రాముఖ్యం గలవి" అనీ, కాగా పాలకవర్గాలకు నిర్ణయాత్మకమైనవి "సామ్రాజ్యవాద ధోరణులు" (పుట 273) అనీ కౌట్స్కీ ఉద్ఘాటించే టప్పుడూ, "యధార్థం యొక్క అనంత వైవిధ్యా"నికి (పుట 274) పరస్పరవాద నామక ప్రస్తావనతో అతను "బలం కూర్చి" నప్పుడూ, అతను సామ్రాజ్యవాదులు ప్రజలకు చేసే మోసాన్ని బలపరుస్తున్నాడు. నిశ్చయంగా యధార్థం అనంత వైవిధ్యం గలది. అది పరమ సత్యం! కానీ, యీ అనంత వైవిధ్యం మధ్యలో రెండు ప్రధానమైన, మౌలికమైన చారలు వున్నాయనేది దానిలాగే నిస్సందేహమైనది: సామ్రాజ్యవాదంయొక్క, అనగా "గొప్ప రాజ్యాల" ముదివగ్గు బూర్జువాలు (వాటి ప్రభుత్వాలూ) యితర జాతులమీద చేసే దోపిడీయొక్క, "రాజకీయాల కొనసాగింపు" యీ యుద్ధంయొక్క వస్తుగత సారం; కాగా జనాలను మోసగించడానికి వ్యాప్తి చేయబడుతున్న "జాతీయ" నుడికారాలచేత యేర్పడింది అమలులో వున్న "ఆత్మగత" భావజాలం.

"యుద్ధం ప్రారంభమైనప్పుడు" సామ్రాజ్యవాదమూ, సోషలిజమూ అనే రెండే మార్గాంతరాలను సమకూర్చేదిగా సన్నివేశాన్ని "వామపక్షీయులు" పరిగణించినారని పదే పదే పునశ్చరణ చేయబడిన కౌట్స్కీయొక్క పాత కూటతర్కం యిప్పటికే పరిశీలింపబడింది. యిది సిగ్గుమాలిన జిత్తు; యెందుకంటే, పార్టీ సామ్రాజ్యవాదపు దోపిడీలోనూ, మోసంలోనూ పాల్గొనాలి, లేదా విప్లవాత్మక కార్యాచరణ కొరకు ప్రచారమూ, సన్నాహమూ చేయాలి అనే భిన్న మార్గాంతరాలను వామపక్షీయులు ప్రతిపాదించినారని కౌట్స్కీకి బాగా తెలుసు. స్యూడెకుమ్‌లకు కౌట్స్కీయొక్క దాస్యం అతను దేనిని వ్యాప్తిచేసేటట్లు చేస్తున్నదో ఆ మతిమాలిన కట్టుకతను గుట్టుకడగకుండా జర్మనీలోని "వామపక్షీయులను" అరికట్టుతున్నది సెన్సర్షిప్ మాత్రమే అని కూడా కౌట్స్కీకి తెలుసు.

"కార్మికవర్గ జనాల"కూ, "కొద్దిమంది పార్లమెంటేరియన్ల"కూ మధ్య గల సంబంధం గురించి కౌట్స్కీ మహా పాతబడిన ఆక్షేపణ చేస్తాడు:

> "జర్మన్లను వదలేద్దాం, మా తరఫున మేమే వాదించుకోకుండా వుండేటందుకు. వల్యాన్, గెడ్, హైండ్‌మన్, ప్లెహానొవ్ లాంటి మనుషులు హఠాత్తుగా సామ్రాజ్యవాదులై సోషలిజంకు ద్రోహం చేసినారని యెవరు గురుత

3*

రంగా ఉద్ఘాటిస్తారు? పార్లమెంటేరియన్లనూ, "ప్రముఖ సంస్థలనూ" వదలే ద్దాం...." (కాట్స్కీ తేటతెల్లంగా రోజా లుక్సెంబుర్గ్, ఫ్రాన్జ్ మేరింగ్‌లు జారీ చేసిన పత్రిక 'ఇంటర్నేషనల్'ను సూచిస్తున్నాడు; దానిలో ప్రముఖ సంస్థల, అనగా జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ, దాని కార్యనిర్వాహక వర్గమూ, ("ఫోర్‌ష్టాండ్") దాని పార్లమెంటరీ బృందమూ, వగైరాల, విధానం దానికి తగిన యేహ్యభావంతో చూడబడింది.) "...తమ మునుపటి లక్ష్యాలకు పూర్తి వ్యతిరేకంగా నలభై లక్షలమంది వర్గచైతన్య పూరిత జర్మన్ కార్మికులు యిరవై నాలుగు గంటల లోపల యిటునుండి అటు తిరిగేటట్లు చేయడానికి కొద్ది మంది పార్లమెంటేరియన్లు యిచ్చే ఉత్తరువు చాలునని యెవరు ఉద్ఘాటించ సాహసిస్తారు? యిది నిజమైతే, సహజంగానే, యిది ప్రచండమైన పతనానికి సాక్ష్యంగా వుంటుంది, మన పార్టీ పతనం మాత్రమే కాదు, జనాలది కూడా. (కింది గీత కాట్స్కీది.) జనాలు అంత చేవలేని గొర్రెల మంద అయితే, మనం గోరీలు కట్టుకోవడం నయం" (పుట 274).

గొప్ప ప్రామాణికుడైన కార్ల్ కాట్స్కీ తన ప్రవర్తనద్వారా, తన దయనీయమైన తప్పుకోవడాల సంచయంద్వారా, రాజకీయంగా, శాస్త్రీయంగా యేనాడో గోరీ కట్టుకున్నాడు. యిది అర్థం కానివాళ్లు, కనీసం అనుభూతం కానివాళ్లు, సోషలిజంకు సంబంధించినంత వరకు దిక్కుమాలినవాళ్లు; 'ఇంటర్నేషనల్'లో మేరింగూ, రోజా లుక్సెంబుర్గూ, వాళ్ల అనుచరులూ కాట్స్కీ అండ్ కంపెనీవాళ్లను అత్యంత యేహ్యమైన జీవులుగా చూడడంలో అవలంబించిన ధోరణి ఆ పరిస్థితులలో ఒకేఒక సరైన ధోరణి కావడం యీ కారణంవల్లనే.

చూడండి: అంతో యింతో స్వేచ్ఛగా (అనగా వెంటనే పట్టుకొని బారకాసులకు లాక్కు పోబడకుండా, లేదా వెంటనే కాల్చివేయబడే ప్రమాదం లేకుండా) యుద్ధంపట్ల తమ వైఖ రిని వ్యక్తం చేయగల స్థితిలో వుండిన మనుషులల్లా యెవరంటే, "కొద్దిమంది పార్లమెం టేరియన్లూ" (వీళ్లకు వోటుచేసే స్వేచ్ఛా, హక్కూ వుండినాయి, వీళ్లు వ్యతిరేకంగా వోటు చేయగలిగి వుండినారు; రష్యాలో కూడా దీనికి గాను యెవరినీ చావగొట్టలేదు, అరెస్టు చేయ లేదు), కొద్దిమంది ప్రభుత్వోద్యోగులూ, పాత్రికేయులూ, వగైరా. మరి యిప్పుడు, అవ కాశవాదపు యెత్తుగడలతోనూ, భావజాలంతోనూ దేని లంకెలను గురించి కాట్స్కీయే పలు సంవత్సరాలుగా డజన్ల సార్లు రాసినాడో ఆ సామాజిక పొరయొక్క ద్రోహానికీ, చేవలేనితనా నికీ కాట్స్కీ ఉదాత్తంగా జనాలమీద నింద వేస్తాడు! దరహంమీద శాస్త్రీయ పరిశోధనయొక్కా, ప్రత్యేకంగా మార్క్సిస్టు పరస్పరవాదంయొక్కా ప్రథమమైన, అత్యంత మౌలికమైన డిమాండు యేమిటంటే, సోషలిస్టు ఉద్యమంలోని ధోరణుల ప్రస్తుత పోరాటానికీ – ద్రోహాన్ని గురించి

మాటలు చెప్పుతూ, గొంతు చించుకుంటూ, గగ్గోలు సృష్టిస్తున్న ధోరణికీ, యే ద్రోహాన్నీ చూడని ధోరణికీ మధ్య జరిగే పోరాటానికీ — దీనికి ముందు మొత్తం దశాబ్దాలుగా జరిగిన పోరాటానికీ మధ్య గల లంకెను రచయిత పరీక్షించాలి. కౌట్స్కీ దీన్ని గురించి ఒక్క మాటా చెప్పడు; అతను ధోరణుల, ఆభిముఖ్యాల సమస్యను యెత్తాలని కోరను కూడా కోరడు. యింత వరకు ఆభిముఖ్యాలు వుండినాయి, కానీ యిప్పుడు బొత్తిగా లేవు! యీనాడు, "ప్రామాణికుల" ప్రతిధ్వను లీనే పేర్లు మాత్రమే వున్నాయి; వీటిని దాస్యజీవులు యెల్లప్పుడూ తమ తురుపు ముక్కగా ఆవాహన చేస్తారు. యీ సందర్భంలో, నీవు నాకు సాయం చెయ్యి, నేను నీకు సాయం చేస్తాను అనే నియమా న్ననుసరించి ప్రతివొకడూ అవతలివాణ్ని చూపించి, మిత్రభావంతో తన "స్వల్ప స్ఖాలిత్యా"లను కప్పిపుచ్చుకోవడం మహా అనుకూలమైనది. "దీన్ని అవకాశవాదమని యెలా అనగలరు — గెడ్, ప్లెహానొవ్, కౌట్స్కీ..." అంటూ బెర్న్‌లో యిచ్చిన ఉపన్యాసంలో మార్తొవ్ ఆశ్చర్యపడినాడు (చూ: 'సోత్సియాల్ డెమోక్రట్' నం. 36)! "గెడ్ లాంటివాళ్లను అవకాశవాదం వున్నట్లు నిందించడంలో మనం మరింత జాగ్రత్తగా వుండాలి," అని అక్సెల్‌రోడ్ రాసినాడు ('గోలొస్' నం. 86, 87). "నన్ను నేను సమర్థించుకోను," అంటూ బెర్లిన్‌లో కౌట్స్కీ ప్రతిధ్వనించినాడు, "కానీ... వల్యాన్, గెడ్, హైండ్‌మన్, ప్లెహానొవ్!" యేమి పరస్పర స్తోత్ర సమాజం!

తన రచనలలో కౌట్స్కీ యెంత దాస్యభావపు ఉబలాటం కనబరచినాడంటే, అతను హైండ్‌మన్‌కు కూడా పాదపూజలు చేస్తూ, హైండ్‌మన్ సామ్రాజ్యవాదం వైపుకు పారిపోయింది నిన్ననే అయినట్లు కనిపించేటట్లు చేస్తాడు. కానీ, అదే *Die Neue Zeit* పత్రికా, ప్రపంచ మంతటా వున్న డజన్ల కొలది సోషల్ డెమొక్రటిక్ పత్రికలూ అనేక సంవత్సరాలుగా హైండ్‌మన్‌యొక్క సామ్రాజ్యవాదం గురించి రాస్తున్నాయి! కౌట్స్కీ తాను ప్రస్తావించే వ్యక్తుల రాజకీయ జీవిత చరిత్రలను సమగ్రంగా అధ్యయనం చేసే శ్రమ తీసుకొనివుంటే అతనికి జ్ఞాపకం వచ్చేది, వాళ్లు సామ్రాజ్యవాదం వైపుకు పారిపోడానికి, "హఠాత్తుగా" కాదు, దశాబ్దాలమీద పారిపోడానికి, బాటవేసిన లక్షణాలూ, ఘటనలూ ఆ జీవిత చరిత్రలలో వుండినాయా లేదా అనేదీ, వల్యాన్ జోరేసిస్టుల[21] చేతుల్లోనూ, ప్లెహానొవ్ మెన్షివిక్కుల,[22] రద్దువాదుల చేతుల్లోనూ బందీలుగా వుండినారా లేదా అనేదీ, గెడిస్టు ధోరణి[23] యే ముఖ్యమైన సమస్యమీదా స్వతంత్ర స్థావరం తీసుకోవడం చేతకాని ఆ నిర్జీవపు, చప్పిడి గెడిస్టు పత్రిక 'సోషలిజం'లో[24] బహిరంగంగా ప్రాణం వదలుతూ వుండిందా లేదా అనేదీ, కౌట్స్కీయే (అతన్ని చాలా సముచితంగా హైండ్‌మన్, ప్లెహానొవ్‌ల పక్కన పెట్టేవాళ్ల సౌకర్యార్థం యిది కలుపుతున్నాం) మిలెరానిజం[25] విషయంలో బెర్న్‌స్టైనిజంతో[26] జరిగిన పోరాటపు తొలి దశలో నిష్క్రియగా వుండినాడా లేదా అనేదీ, మొదలైనవి.

కానీ, యీ నాయకుల జీవిత చరిత్రల యే శాస్త్రీయ పరీక్షలోనూ కౌట్స్కీ ఛాయా మాత్రపు ఆసక్తి కూడా కనబరచడు. యీ నాయకులు తమ సొంత వాదాలతో ఆత్మ సమర్థన చేసుకుంటున్నారా, లేక అవకాశవాదులయొక్కా, బూర్జువావర్గంయొక్కా వాదాలతోనా అనేదీ, యీ నాయకుల చర్యలకు గురుతరమైన రాజకీయ ప్రాముఖ్యం యేర్పడింది వాళ్ల సొంత అసాధారణ పలుకుబడివల్లనా, లేక మిలిటరీ సంస్థచేత బలపరచబడిన మరొక నిజంగా "పలుకుబడి గల" ధోరణి అయిన బూర్జువా ధోరణికి వీళ్లు అంటిపెట్టుకోవడంవల్లనా అనేదీ చూడడానికి అతను ప్రయత్నమైనా చేయడు. కౌట్స్కీ యీ సమస్యను పరీక్షించడానికి కూడా పూనుకోడు. అతని యేకైక ఆసక్తి యేమిటంటే, జనాల కండ్లలో దుమ్ము చల్లడం, ప్రామాణికమైన పేర్ల ధ్వనితో వాళ్లను నిర్వాక్కులను చేయడం, స్పష్టమైన సమస్యను లేవనెత్తి దాన్ని సకల పార్శ్వాలనుండీ పరీక్షించకుండా వాళ్లను అరికట్టడం.*

> "... నలభై లక్షలమంది వర్గచైతన్య పూరిత జర్మన్ కార్మికులు... యిటునుండి అటు తిరగేటట్లు చేయడానికి కొద్దిమంది పార్లమెంటేరియన్లు యిచ్చే ఉత్తరువు చాలు...."

యిక్కడ చెప్పిన ప్రతి మాటా అబద్ధం. జర్మన్ పార్టీ సంస్థకు పది లక్షల సభ్యత్వం వుండింది, నలభై లక్షలు కాదు. యే సంస్థ విషయంలో నైనా వున్నట్లే, యీ సామూహిక సంస్థయొక్క సమైక్య యిచ్ఛ దీని సమైక్య రాజకీయ కేంద్రంద్వారా, సోషలిజంకు ద్రోహం చేసిన "కొద్దిమంది"ద్వారా, మాత్రమే వ్యక్తం చేయబడింది. వాళ్ల అభిప్రాయాన్ని

---

*వల్యాన్, గెడ్‌లకూ, హైండ్‌మన్, ప్లెహానొవ్‌లకూ కౌట్స్కీ ప్రస్తావనలు మరొక సందర్భంలో కూడా విలక్షణమైనవి. లెన్ష్, హేనిష్ రకానికి చెందిన నిరాఘాటపు సామ్రాజ్యవాదులు (అవకాశవాదుల మాట అటుంచి) తమ సొంత విధానాన్ని సమర్థించుకోడానికి హైండ్‌మన్‌నూ, ప్లెహానొవ్‌నూ చూపుతారు. అలా చేసే హక్కు వుంది వాళ్లకు. ఉభయులదీ ఒకటే విధానం అని వాళ్లు చెప్పేది నిజం. కానీ, సామ్రాజ్యవాదంవైపు మళ్లిన తీవ్రవాదులైన లెన్ష్, హేనిష్‌ల గురించి కౌట్స్కీ యేవగింపుతో మాట్లాడుతాడు. దేవుని దయవల్ల తాను వాళ్లలాంటి పాపిని కాననీ, వాళ్లతో విభేదిస్తున్నాననీ, విప్లవకారుడుగా (అతనన్నమాటే!) నిలిచినాననీ కౌట్స్కీ అంటాడు. యథార్థం యేమిటంటే, కౌట్స్కీ స్థావరమూ, వాళ్లదీ ఒకటే. మమతాపూర్వకమైన నుడికారాలు వాడే కపటపు జాతీయ దురహంకారి అయిన కౌట్స్కీ జాతీయ దురహంకారపు మూర్ఖులైన డేవిడ్, హైనె, లెన్ష్, హేనిష్‌ల కంటె యెంతో అసహ్యమైనవాడు.

వ్యక్తం చేయండని అడిగింది యీ కొద్దిమందినే; వోటు చేయండని అడిగింది యీ కొద్ది మందినే; వీళ్లు వోటు చేసే స్థితిలో వుండినారు; వీళ్లు వ్యాసాలు రాయడం, వగైరా స్థితిలో వుండినారు. జనాలను సంప్రదించలేదు. వాళ్లు వోటు చేయడానికి అనుమతించబడక పోవ డమే కాక, వాళ్లు అనైక్యంగా వుంచబడినారు, వాళ్లు "ఉత్తరువులచేత" బలవంతం చేయబడినారు, కొద్దిమంది పార్లమెంటేరియన్లు యిచ్చినవి కాదు, మిలిటరీ అధికారులు యిచ్చిన ఉత్తరువులచేత. మిలిటరీ సంస్థ ఒకటి వుండింది; యీ సంస్థ నాయకులలో ద్రోహం లేదు. యిది "జనాలను" ఒక్కొక్కరినే పిలిచి, ప్రతి మనిషినీ అంతిమ సందే శంతో యెదిరించింది: మీ నాయకులు మీకు సలహా యిస్తున్నట్లు సైన్యంలో చేరండి, లేదా కాల్చివేస్తాం. జనాలు వ్యవస్థీకృతంగా వ్యవహరించజాలక పోయినారు; యెందుకంటే, మునుపు సృష్టింపబడిన వాళ్ల సంస్థ, "కొద్దిమంది" లెగీన్లలో, కౌట్స్కీలలో, షైడెమన్లలో రూపు దాల్చినట్టి సంస్థ, వాళ్లకు ద్రోహం చేసింది. కొత్త సంస్థను సృష్టించడానికి కొంత కాలం అవసరం. అలాగే కుళ్లిన, కాలం చెల్లిన, పాత సంస్థను చెత్త కుప్పమీద పారవేయాలనే దీక్ష అవసరం.

"జనాలు" యుద్ధానికి "ప్రతీకారంగా" "యిరవై నాలుగు గంటల లోపల" విప్లవం చేసి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకమైన "సోషలిజం"ను స్థాపించాలి, లేకపోతే "జనాలు" "చేవలేనితనాన్నీ, ద్రోహాన్నీ" వెల్లడిస్తారు, అనే అసంబద్ధపు భావాన్ని కౌట్స్కీ తన వ్యతి రేకులైన వామపక్షీయులకు అంటగట్టడంద్వారా వాళ్లను ఓడించడానికి ప్రయత్నిస్తాడు. కానీ యిది పచ్చి అసంబద్ధం; దీనిని విప్లవకారులను "ఓడించ"డానికి నిరక్షర బూర్జువాల, పోలీ సుల పుస్తకాల రచయితలు వాడుకున్నారు, యిప్పుడు కౌట్స్కీ మన ముందర ప్రదర్శించు కుంటున్నాడు. కౌట్స్కీయొక్క వామపక్ష వ్యతిరేకులకు చాలా బాగా తెలుసు, విప్లవాలు "చేయ"బడజాలవనీ, విప్లవాలు వస్తుగతంగా (అనగా పార్టీల, వర్గాల యిచ్ఛమీద ఆధార పడకుండా) పక్వమైన సంక్షోభాలనుండీ, చరిత్రలోని మలుపులనుండీ అభివృద్ధి అవుతాయనీ, సంస్థ అనేది లేకుండా జనాలకు ఇచ్ఛా సమైక్యత వుండదనీ, కేంద్రీకృతమైన రాజ్యాల శక్తి వంతమైన టెర్రరిస్టు మిలిటరీ సంస్థతో పోరాటం కష్టమైన దీర్ఘమైన వ్యవహారం అనీ. కీలక తరుణంలో తమ నాయకుల ద్రోహం మూలంగా జనాలు యేమీ చేయజాలక పోయినారు; కాగా యీ "కొద్దిమంది" నాయకులు యీ పనులు చేయడానికి శ్రేష్ఠమైన స్థితిలోనూ, విధి బద్ధులుగానూ వుండినారు: యుద్ధ పద్దులకు వ్యతిరేకంగా వోటు చేయడానికీ, "అంత శ్శాంతి"కీ, యుద్ధ సమర్థనకూ వ్యతిరేకమైన స్థావరం తీసుకోడానికీ, తమ సొంత ప్రభు త్వాల ఓటమికి అనుకూలంగా తమ అభిప్రాయం చెప్పడానికీ, కందకాలలో చెలిమికి అనుకూ లంగా ప్రచారం చేసేటందుకు అంతర్జాతీయ యంత్రావళిని నెలకొల్పడానికీ, విప్లవ చర్యలు

ప్రారంభించే అవసరాన్ని ప్రచారం చేసే రహస్య సారస్వత* ప్రచురణను యేర్పాటు చేయడానికీ, వగైరా.

జర్మన్ "వామపక్షీయుల" మనసులో వున్నది ఆ చర్యలు, లేదా అలాంటి చర్యలు అనీ, మిలిటరీ సెన్సర్షిప్‌లో వాళ్లు యీ విషయాలను గురించి సూటిగా, బహిరంగంగా మాట్లాడజాలరనీ కౌట్స్కీకి చాలా బాగా తెలుసు. యేమైనా సరే అవకాశవాదులను సమర్థించాలనే కౌట్స్కీ కోరిక అతను సాటిలేని తప్పుడు పని చేసేటట్లు దారితీసింది: మిలిటరీ సెన్సర్షిప్ చాటున రక్షణ పొంది, అతను వామపక్షీయులకు పచ్చి అసంబద్ధాలు ఆపాదిస్తాడు, తన గుట్టు బట్టబయలు కాకుండా సెన్సర్షిప్ తనను కాపాడుతుందనే నమ్మకంతో.

## VII

కౌట్స్కీ రకరకాల జిత్తులద్వారా యే సమస్యను ఉద్దేశపూర్వకంగా దాటవేసి, తద్వారా అవకాశవాదులకు అపారమైన ఆహ్లాదం కలిగించినాడో ఆ గురుతరమైన శాస్త్రీయ, రాజకీయ సమస్య యిది: రెండవ ఇంటర్నేషనల్‌యొక్క అత్యంత ప్రముఖ ప్రతినిధులు సోషలిజంకు ద్రోహంచేయడం యెలా సాధ్యం అయింది?

సహజంగానే, యీ సమస్యను వ్యష్టి ప్రామాణికుల జీవిత చరిత్రల దృక్పథంనుండి పర్యాలోచించకూడదు. వాళ్ల భావి జీవిత చరిత్రకారులు యీ దృక్పథంనుండి కూడా యీ సమస్యను పరిశీలించవలసి వుంటుంది, కానీ సోషలిస్టు ఉద్యమానికి యీనాడు ఆసక్తి కలిగించేది అది కాదు, మరి సోషల్ జాతీయ దురహంకార ధోరణియొక్క చారిత్రక మూలాలూ,

---

* అన్నట్లు, వర్గ ద్వేషం గురించీ, వర్గ పోరాటం గురించీ రాయడంమీద ప్రభుత్వ నిషేధానికి జవాబుగా సోషల్ డెమోక్రటిక్ పత్రిక లన్నీ మూయవలసిన అవసరమే వుండేది కాదు. *Vorwärts*[27] లాగ, దీన్ని గురించి రాయకుండా వుండడానికి అంగీకరించడం నీచమైన పిరికి పని. యీ పని చేసినప్పుడు *Vorwärts* రాజకీయంగా చచ్చిపోయింది; మార్తొవ్ అలా చెప్పడం సరైనది. కానీ, చట్టబద్ధ పత్రికలను నాన్‌పార్టీ, నాన్‌సోషల్ డెమోక్రటిక్ పత్రికలనీ, కార్మికులలో ఒక విభాగంయొక్క సాంకేతిక అవసరాలను తీరుస్తాయనీ, అనగా అవి అరాజకీయ పత్రికలు అనీ, ప్రకటించడంద్వారా వాటిని నిలుపుకొని వుండడం సాధ్యమై వుండింది. యుద్ధంమీద అంచనా గల రహస్య సోషల్ డెమోక్రటిక్ సారస్వతమూ, ఆ అంచనా లేకుండా చట్టబద్ధంగా ప్రచురింపబడే కార్మికవర్గ సారస్వతమూ — అసత్యం చెప్పకుండా, సత్యం గురించి మౌనం వహించేది — యిది యెందుకు సాధ్యమై వుండకూడదు?

పరిస్థితులూ, ప్రాముఖ్యమూ, బలమూ. (1) సోషల్ జాతీయ దురహంకారం దేనినుండి పుట్టింది? (2) యేది దానికి బలం యిచ్చింది? (3) దానితో పోరాడడం యెలా? సమస్య పట్ల అలాంటి వైఖరి మాత్రమే గురుతరమైనదిగా పరిగణింపబడగలదు — "వ్యక్తిగత" వైఖరి ఆచరణలో దాటవేయడంగానూ, కూటతర్కంగానూ వుంటుంది.

మొదటి ప్రశ్నకు జవాబు చెప్పడానికి మనం రెండు విషయాలు చూడాలి: ఒకటి, సోషల్ జాతీయ దురహంకారంయొక్క భావజాల, రాజకీయ సారం సోషలిజంలోని యేదో ఒక మునుపటి ధోరణితో సంబంధం కలిగి వుందా అనేదీ; రెండు, సోషల్ జాతీయ దురహంకారపు వ్యతిరేకులుగానూ, సమర్థకులుగానూ సోషలిస్టులలో వచ్చిన ప్రస్తుత చీలికకూ, చారిత్రకంగా దీనికి మునుపు వుండిన చీలికలకూ — యథార్థ రాజకీయ చీలికల దృష్ట్యా చూస్తే — యెలాంటి సంబంధం వుంది అనేదీ.

సోషల్ జాతీయ దురహంకారమంటే మన అర్థం ప్రస్తుత సామ్రాజ్యవాద యుద్ధంలో మాతృదేశ రక్షణ భావాన్ని అంగీకరించడమూ, యీ యుద్ధంలో యిటు సోషలిస్టులకూ, అటు వాళ్ల "సొంత" దేశాల బూర్జువావర్గాలకూ, ప్రభుత్వాలకూ మధ్య పొత్తును సమర్థించడమూ, తన "సొంత" బూర్జువావర్గానికి వ్యతిరేకంగా కార్మికవర్గ విప్లవ కార్యాచరణను ప్రచారం చేయడానికీ, బలపరచడానికీ నిరాకరణా, వగైరా. సోషల్ జాతీయ దురహంకారపు మౌలిక భావజాల, రాజకీయ సారం అవకాశవాదపు పునాదులతో పూర్తిగా సమవసిస్తుందనేది పరమ తేటతెల్లం. అదీ యిదీ ఒకే ధోరణి. 1914–1915 యుద్ధానికి సంబంధించిన పరిస్థితులలో అవకాశవాదం సోషల్ జాతీయ దురహంకారానికి దారితీస్తుంది. వర్గ సహకార భావం అవకాశవాదపు ప్రధాన లక్షణం. యుద్ధం యీ భావాన్ని తార్కిక అంతందాకా తెచ్చి, దీని మామూలు అంశాలకూ, దోహదాలకూ పలు అసాధారణమైన అంశాలనూ, దోహదాలనూ కలిపింది; ప్రత్యేకమైన బెదరింపులూ, నిర్బంధమూ పనిచేయడం ద్వారా అది అనైక్య, అల్పబుద్ధి జనాలను బూర్జువావర్గంతో సహకరించేటట్లు నిర్బంధించింది. యీ పరిస్థితి సహజంగా అవకాశవాదపు అనుయాయుల సంఖ్యను పెంచింది; నిన్నటి అనేక తీవ్రవాదులు ఆ శిబిరానికి యెందుకు పారిపోయిందీ యిది పూర్తిగా వివరిస్తుంది.

అవకాశవాదమంటే జనాల మౌలిక ప్రయోజనాలను కార్మికులలోని తృణప్రాయమైన మైనారిటీయొక్క తాత్కాలిక ప్రయోజనాలకు బలిపెట్టడం; మరొక విధంగా చెప్పాలంటే, కార్మికవర్గ జనబాహుళ్యానికి వ్యతిరేకమైన లక్ష్యంతో కార్మికులలోని ఒక విభాగానికీ, బూర్జువావర్గానికీ మధ్య పొత్తు. అలాంటి పొత్తును యుద్ధం మరీ కొట్టవచ్చినట్లు కనపడేదిగానూ, తప్పించుకోరానిదిగానూ చేసింది. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందే దశలో అధిక సౌకర్యాలు గల కార్మికుల పొరయొక్క సాపేక్షంగా శాంతియుతమైన, సంస్కారవంతమైన జీవితం వాళ్లను "బూర్జువాకరించి," వాళ్లకు వాళ్ల జాతీయ పెట్టుబడిదార్ల భోజనంలోని

యెంగిలి మెతుకులు యిచ్చి, వాళ్లను నిరుపేదలై చితికిపోయిన జనాల బాధలకూ, దైన్యానికీ, విప్లవ మనస్థితికీ వెలిగా బెట్టింది; ఆ దశలోని ప్రత్యేక లక్షణాలచేత దశాబ్దాల కాలంలో అవకాశవాదం ఉత్పన్నంచేయబడింది. సామ్రాజ్యవాద యుద్ధం యీ పరిస్థితియొక్క సూటి కొనసాగింపూ, శిఖర దశా; యెందుకంటే, యిది గొప్ప జాతుల అధిక సౌకర్యాల కొరకూ, వలసల పునర్విభజన కొరకూ, యితర జాతులమీద పెత్తనం కొరకూ జరిగే యుద్ధం. కార్మిక వర్గంలోని పెటీబూర్జువా పైపొరగా, లేదా అగ్రవర్ణంగా (బ్యురాక్రసీగానూ) తమ అధిక సౌకర్యయుత స్థానాన్ని సంరక్షించుకోవడమూ, పటిష్ఠపరచుకోవడమూ — యిది పెటీ బూర్జువా అవకాశవాదపు ఆశలయొక్కా, తదనుగుణమైన యెత్తుగడలయొక్కా సహజమైన యుద్ధకాలపు కొనసాగింపు, యిది యీనాటి సోషల్ సామ్రాజ్యవాదపు ఆర్థిక పునాది.*

---

* కార్మికులను విభజించి, వాళ్లను సోషలిజంనుండి పక్కకు మళ్లించే సాధనంగా "గొప్ప రాజ్య"పు అధిక సౌకర్యాలయొక్కా, జాతీయ అధిక సౌకర్యాలయొక్కా ప్రాముఖ్యానికి సామ్రాజ్యవాదులూ, బూర్జువాలూ యెంత గొప్ప విలువ యిచ్చేదీ చూపించే పలు ఉదాహరణలు యిక్కడున్నాయి. 'అధికతర రోమ్, అధికతర బ్రిటన్' (ఆక్స్‌ఫర్డ్, 1912) అనే పుస్తకంలో బ్రిటిష్ సామ్రాజ్యవాది లూకస్ ప్రస్తుత బ్రిటిష్ సామ్రాజ్యంలోని రంగు మనుషుల శాసనగత అసౌకర్యాలను అంగీకరించి (పుటలు 96–97), "తెల్ల కార్మికులూ, రంగు కార్మికులూ పక్కపక్కనే వున్న మన సామ్రాజ్యంలో... వాళ్లు ఒకే స్థాయిలో పని చేయరు, తెల్లవాడు రంగువానిమీద సాధారణంగా మేస్త్రీగా వుంటాడని" అంటాడు. 'యుద్ధానంతరం సోషల్ డెమోక్రసీ' (1915) అనే పుస్తకంలో 'సోషల్ డెమోక్రట్లకు వ్యతిరేకమైన సామ్రాజ్య సమితి'కి మాజీ కార్యదర్శి అయిన ఎర్విన్ బెల్గెర్ సోషల్ డెమోక్రట్ల ప్రవర్తనను ప్రశంసించి, వాళ్లు "అంతర్జాతీయవాద, ఊహాస్వర్గాత్మక," "విప్లవాత్మక" భావాలు లేకుండా (పుట 44), "కేవలం కార్మిక పార్టీ" (పుట 43), "జాతీయ," "జర్మన్ కార్మిక పార్టీ" (పుట 45) కావాలని ప్రకటిస్తాడు. — విదేశాలలోని పెట్టుబడులను చర్చించే ఒక పుస్తకంలో (1907)[28] జర్మన్ సామ్రాజ్యవాది సార్టోరియుస్ ఫన్ వాల్టెర్‌హౌసెన్ "జాతీయ సంక్షేమా"న్ని — వలసలను వశపరచుకోవడంతో యేర్పడేదాన్ని — ఉపేక్షించినందుకు జర్మన్ సోషల్ డెమోక్రట్లను నిందించి (పుట 438), బ్రిటిష్ కార్మికుల "వాస్తవికత"ను, ఉదాహరణకు విదేశీయ ఆగమనంతో వాళ్ల పోరాటాన్ని, ప్రశంసిస్తాడు. — ప్రపంచ రాజకీయ సూత్రాలమీద రాసిన ఒక పుస్తకంలో[29] జర్మన్ దౌత్య నిపుణుడైన ర్యుడోర్‌ఫెర్ అందరికీ తెలిసిన ఒక విషయాన్ని నొక్కిచెప్తాడు — పెట్టుబడియొక్క అంతర్జాతీయకరణ అధికారం కొరకూ, పలుకుబడి కొరకూ, "మెజారిటీ షేర్లు కలిగివుండడం" కొరకూ జాతీయ పెట్టుబడిదార్ల మధ్య జరిగే తీవ్రమైన పోరాటాన్ని

సహజంగానే, అలవాటు బలమూ, సాపేక్షంగా ''శాంతియుతమైన'' పరిణామమూ, జాతీయ దురభిప్రాయాలూ, హఠాత్తు మలుపులంటే భయమూ, అవి కలుగుతాయనే నమ్మకం లేక పోవడమూ — యివన్నీ అవకాశవాదాన్నీ, అవకాశవాదంతో కపటపు, పిరికితనపు రాజీనీ పెంచిన అదనపు పరిస్థితులు — కనపడుతున్నట్లు కొంత కాలం వరకు మాత్రమే, అసాధారణమైన కారణాలూ, ప్రేరణలూ వున్నందువల్ల మాత్రమే. యుద్ధం దశాబ్దాల తరబడి పోషింప బడిన యీ అవకాశవాదాన్ని మార్చింది, ఉన్నత స్థాయికి యెత్తింది, దీని ఛాయల సంఖ్యనూ, వైవిధ్యాన్నీ పెంచింది, దీని అనుచరుల శ్రేణులను వృద్ధిపరచింది, గంపెడు కొత్త కూట వాదాలతో వాళ్ల వాదాలను సంపన్నంచేసింది, ఒక విధంగా చెప్పాలంటే, అవకాశవాదపు ప్రధాన ప్రవాహంతో అనేక కొత్త వంకలనూ, వాగులనూ లీనంచేసింది. కానీ ప్రధాన ప్రవాహం అదృశ్యం కాలేదు. తద్వ్యతిరేకం జరిగింది.

సోషల్ జాతీయ దురహంకారం అనేది సోషలిస్టు పార్టీల లోపల యీ బూర్జువా పుండు కొనసాగడం అసాధ్య మైనంతగా పక్వమైన అవకాశవాదం.

సోషల్ జాతీయ దురహంకారానికీ, అవకాశవాదానికీ మధ్య గల అత్యంత గాఢమైన, అవిచ్ఛేద్యమైన లంకెను చూడడానికి నిరాకరించేవాళ్లు వ్యష్టి ఉదాహరణలు పట్టుకుంటారు — ఫలానా అవకాశవాది అంతర్జాతీయవాదిగా మారినాడు, ఫలానా తీవ్రవాది జాతీయ దుర హంకారిగా మారినాడు, అని వాళ్లు అంటారు. కానీ, ధోరణుల అభివృద్ధికి సంబంధించి నంతవరకు యిలాంటి వాదానికి విలువ లేదు. మొదటిది, కార్మికోద్యమంలో జాతీయ దుర హంకారానికీ, అవకాశవాదానికీ ఒకే ఆర్థిక ప్రాతిపదిక వుంది: కార్మిక జనాలకు వ్యతిరేకంగా, దరహంమీద శ్రామిక, పీడిత జనాలకు వ్యతిరేకంగా కార్మికవర్గంలోని చిన్న పైపొరకూ,

---

బొత్తిగా తొలగించదు అనే విషయాన్ని (పుట 161). యీ తీవ్రమైన పోరాటంలో కార్మి కులు మగ్న వౌతారని రచయిత గమనిస్తాడు (పుట 175). యీ పుస్తకం 1913 అక్టో బర్ నాటిది; ఆధునిక యుద్ధాల కారణంగా పెట్టుబడి ప్రయోజనాలను గురించి రచయిత పరమ స్పష్టంగా చెప్తాడు (పుట 157). ''జాతీయ ధోరణి'' సోషలిజంలో కీలకాంశం అవుతుందనీ (పుట 176), సోషల్ డెమోక్రట్ల అంతర్జాతీయవాద ప్రదర్శనలద్వారా ప్రభుత్వాలకు భయపడవలసిందేమీ లేదనీ (పుట 177), వాళ్లు వాస్తవంలో అంతకం తకూ యెక్కువ జాతీయంగా మారుతున్నారనీ (పుటలు 103, 110, 176) అతను అంటాడు. అంతర్జాతీయ సోషలిజం కార్మికులను జాతీయ ప్రభావంనుండి విడిపిస్తే, అది గెలుస్తుంది, యెందుకంటే కేవలం హింసతో యేమీ సాధింపబడజాలదు; కానీ జాతీయ భావాలు పైకొంటే, అంతర్జాతీయ సోషలిజం ఓడిపోతుంది, అని అతను అంటాడు (పుటలు 173–174).

పెటీబూర్జువావర్గానికీ మధ్య పొత్తు — తమ "సొంత" జాతీయ పెట్టుబడియొక్క అధిక సౌకర్యాల మెతుకులు మాత్రమే పొందేవాళ్ల పొత్తు. రెండవది, రెండు ధోరణులకూ ఒకే భావజాల, రాజకీయ సారం వుంది. మూడవది, సోషలిస్టులలో అవకాశవాద ధోరణిగానూ, విప్లవ ధోరణిగానూ జరిగిన పాత విభజన, రెండవ ఇంటర్నేషనల్ దశకు (1889–1914) విలక్షణమైనట్టిది, జాతీయ దురహంకారులుగానూ, అంతర్జాతీయవాదులుగానూ జరిగిన కొత్త విభజనకు మొత్తంమీద అనురూపంగా వుంది.

పై వాక్యంయొక్క సత్యాన్ని గుర్తించడానికి, సామాజిక శాస్త్రం (దరహంమీద శాస్త్ర విజ్ఞానంలాగ) మామూలుగా వ్యష్టి ఘటనలతో కాక, సామూహిక ఘటనలతో వ్యవహరిస్తుందని జ్ఞాపకం పెట్టుకోవాలి. పది యూరపియన్ దేశాలను తీసుకుందాం: జర్మనీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, హాలండు, స్వీడెన్, బల్గేరియా, స్విట్జర్లండు, ఫ్రాన్సు, బెల్జియం. మొదటి యెనిమిది దేశాలలో సోషలిస్టుల కొత్త విభజన (అంతర్జాతీయతనుబట్టి జరిగినట్టిది) పాత విభజనకు (అవకాశవాదాన్నిబట్టి జరిగినదానికి) అనురూపంగా వుంది: జర్మనీలో అవకాశవాదానికి కోటగా వుండిన *Sozialistische Monatshefte*[30] అనే పత్రిక జాతీయ దురహంకారానికి కోట అయింది. అంతర్జాతీయతా భావాలకు అతివాద వామ పక్షీయుల అండదండలు వున్నాయి. బ్రిటన్‌లో, బ్రిటిష్ సోషలిస్టు పార్టీలో[31] సుమారు యేడింట మూడు వంతులు అంతర్జాతీయవాదులు (యిటీవలి లెక్కల ప్రకారం, ఒక అంతర్జాతీయవాద తీర్మానానికి అనుకూలంగా 66 వోట్లూ, ప్రతికూలంగా 84 వోట్లూ); కాగా (లేబర్ పార్టీ,[32] ఫేబియన్లూ,[33] ఇండిపెండెంట్ లేబర్ పార్టీ[34] కలిసిన) అవకాశవాద బ్లాకులో యేడింట ఒక వంతుకంటె తక్కువ అంతర్జాతీయవాదులు.* రష్యాలో, అవకాశవాదపు మూలస్తంభం అయిన రద్దువాద పత్రిక 'నాష జర్యా'[37] జాతీయ దురహంకారపు మూలస్తంభం అయింది. ప్లెహానొవ్, అలెక్సిన్స్కియ్ చప్పుడు యెక్కువ చేస్తున్నారు, కానీ రష్యాలోని జనాలలో క్రమపద్ధతిగా ప్రచారం సాగించడం వాళ్లకు చేతకాదని మనకు అయిదేండ్ల (1910–1914) అనుభవంద్వారా తెలుసు. రష్యాలో అంతర్జాతీయవాదుల కేంద్రకం "ప్రావ్దిజం"చేతా,[38] 1912 జనవరిలో పార్టీని పునరుద్ధరించిన పురోగామి

---

* మామూలుగా ఇండిపెండెంట్ లేబర్ పార్టీ మాత్రమే బ్రిటిష్ లేబర్ పార్టీతో పోల్చబడుతుంది. అది తప్పు. ముఖ్యమైనవి పరిగణించాలి, సంస్థా రూపాలు కాదు. దినపత్రికలు తీసుకోండి: అవి రెండు వుండినాయి — ఒకటి *The Daily Herald*,[35] బ్రిటిష్ సోషలిస్టు పార్టీది; మరొకటి *The Daily Citizen*[36] అవకాశవాద బ్లాకుది. ప్రచార, ఆందోళన, వ్యవస్థీకరణల వాస్తవమైన పని దినపత్రికలు వ్యక్తంచేస్తాయి.

కార్మికులకు ప్రాతినిధ్యం వహించే దూమలోని రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ బృందంచేతా యేర్పడింది.[39]

ఇటలీలో బిస్సొలాతి అండ్ కంపెనీవాళ్ల పార్టీ, కేవలం అవకాశవాదపుదిగా వుండినట్టిది, జాతీయ దురహంకార పార్టీగా మారింది. అంతర్జాతీయతకు కార్మిక పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్నది. కార్మిక జనాలు యీ పార్టీకి అనుకూలం; అవకాశవాదులూ, పార్లమెంటేరియన్లూ, పెటీబూర్జువాలూ జాతీయ దురహంకారానికి అనుకూలం. ఇటలీలో కొన్ని నెలల కాలంలో ఆ రెంటిలో యేదో ఒకటి స్వేచ్ఛగా యేరుకోవడం సాధ్యమై వుండింది. యీ యేరుకోవడం యాదృచ్ఛికంగా జరగలేదు. మరి సాధారణ కార్మికుల వర్గ స్థావరానికీ, పెటీబూర్జువా బృందాల వర్గ స్థావరానికీ మధ్య గల భేదానికి అనుగుణంగా జరిగింది.

హాలండులో త్రూల్‌స్త్రయొక్క అవకాశవాద పార్టీ దరహంమీద జాతీయ దురహంకారంతో రాజీపడింది (హాలండులో బూర్జువావర్గానికి లాగే పెటీబూర్జువావర్గానికి జర్మనీ మీద ప్రత్యేక ద్వేషం వుంది, యెందుకంటే వాళ్లను జర్మనీ అత్యంత సులభంగా "దిగమింగ"గలదు; యీ విషయంతో మనం మోసపోగూడదు). గోర్టర్, పన్నెకుక్‌లచేత నడిపించబడే మార్క్సిస్టు పార్టీయే స్థిరమైన, చిత్తశుద్ధిగల, తీవ్రమైన, విశ్వాసంగల అంతర్జాతీయవాదులను తయారుచేసింది. స్వీడెన్‌లో, ద్రోహం చేసినట్లు జర్మన్ సోషలిస్టులు నిందింపబడినందుకు అవకాశవాదుల నాయకుడైన బ్రాంటింగ్ కోపంగా వున్నాడు; కాగా, యిది సరిగ్గా తన అనుచరులలో కొంతమంది అభిప్రాయమని వామపక్షీయుల నాయకుడు హోగ్లుండ్ ప్రకటించినాడు (చూ: 'సోత్సియాల్ డెమోక్రట్' నం. 36). బల్గేరియాలో, జర్మన్ సోషల్ డెమోక్రట్లు "దుష్ట కార్యం చేసినా"రని అవకాశవాదానికి వ్యతిరేకులైన "తెస్న్యాకీ"[40] తమ పత్రికావళిలో ('నోవా వ్రేమె'[41] అనే పత్రికలో) నిందించినారు. స్విట్జర్లండులో, అవకాశవాది గ్రెయ్‌లిహ్ అనుచరులు జర్మన్ సోషల్ డెమోక్రట్లను సమర్థించడంవైపు మొగ్గుతారు (చూ: వాళ్ల పత్రిక, జూరిహ్‌లోని *Volksrecht*[42]), కానీ, అంతకంటె యెంతో తీవ్రవాది అయిన ఆర్. గ్రిమ్‌ను బలపరిచేవాళ్లు *Berner Tagwacht*[43] అనే బెర్న్ పత్రికను జర్మన్ వామపక్షీయుల పత్రికగా మార్చినారు. పది దేశాలలో రెండు మాత్రమే – ఫ్రాన్సు, బెల్జియం – అపవాదాలుగా వున్నాయి; కానీ, యిక్కడ కూడా, కచ్చితంగా చెప్పాలంటే, మనకు కనపడేది అంతర్జాతీయవాదులు లేకపోవడం కాదు, మరి వాళ్ల అమిత బలహీనతా, నిస్పృహా (పాక్షికంగా, సులభంగా అర్థం కాగల కారణాలవల్ల కలిగినట్టివి). తన పాఠకులనుండి తనకు అంతర్జాతీయతా స్వభావం గల ఉత్తరాలు వచ్చినట్లు వల్యానే *L'Humanité*లో[44] అంగీకరించిన విషయం మనం మరచిపోకూడదు; కానీ ఆ ఉత్తరాలను అతను పూర్తిగా ప్రచురించలేదు, ఒక్కగానొక్క ఉత్తరాన్ని కూడా!

ధోరణులనూ, అభిముఖ్యాలనూ చూస్తే, మొత్తంమీద యూరపియన్ సోషలిజంలోని అవకాశవాద పక్షమే సోషలిజంకు ద్రోహం చేసి జాతీయ దురహంకారంవైపుకు పారిపోయి నట్టిదని మనం అంగీకరించాలి. దాని బలానికీ, ఆధికారిక పార్టీల లోపల సర్వశక్తివంతమైన దిగా అది కనపడడానికీ మూల మేమిటి? చరిత్రకు సంబంధించిన సమస్యలను, ముఖ్యంగా మన కాలానికి ప్రత్యక్ష సంబంధం లేని ప్రాచీన రోమ్, లేదా అలాంటి విషయాలకు సంబంధించిన సమస్యలను, లేవనెత్తడంలో నిష్ణాతుడైన కౌట్స్కీ, యిప్పుడు స్వయంగా తానే మగ్నుడైనాడు గనుక, తనకు అర్థం కానట్లు కపటంగా నటిస్తున్నాడు. కానీ విషయమంతా పరమ స్పష్టంగా వుంది. అవకాశవాదులయొక్క, జాతీయ దురహంకారులయొక్క అపారమైన బలం బూర్జువావర్గంతోనూ, ప్రభుత్వాలతోనూ, మిలిటరీ అధిష్ఠాన వర్గాలతోనూ చేసుకున్న వాళ్ల పొత్తునుండి ఉద్భవిస్తుంది. రష్యాలో యిది తరుచుగా ఉపేక్షింపబడుతుంది; యిక్కడ అనుకునే దేమంటే, అవకాశవాదులు సోషలిస్టు పార్టీలలో ఒక విభాగం అనీ, యీ పార్టీల లోపల రెండు అతివాద పక్షాలు యెల్లప్పుడూ వుండినాయనీ, వుంటాయనీ, "అతి" పరిహరణీయమనీ, వగైరా, వగైరా – యింకా బోలెడు యిలాంటి అల్పబుద్ధి నీతి శాస్త్ర సూక్తులూ.

వాస్తవంలో కార్మిక పార్టీలలో అవకాశవాదుల లాంఛనగత సభ్యత్వం వాళ్లు వస్తుగతంగా బూర్జువావర్గపు రాజకీయ దళంగానూ, దాని ప్రభావపు వాహికలుగానూ, కార్మికోద్యమంలో దాని యేజంట్లుగానూ వుండే విషయాన్ని యే విధంగానూ తొలగించదు. హెరొస్ట్రాటస్ లాంటి కీర్తి గల[45] అవకాశవాది స్యూడెకుమ్ యీ సామాజిక, వర్గ సత్యాన్ని నిరూపించి నప్పుడు, చాలామంది సజ్జనులు నిర్విణ్ణులైనారు. ఫ్రెంచి సోషలిస్టులూ, ప్లెహానొవూ స్యూడెకుమ్‌వైపు నిందా గర్భితంగా వేలు చూపించినారు – కానీ, వాండెర్‌వెల్డె గానీ, సెంబా గానీ, ప్లెహానొవ్ గానీ అద్దంలో చూసుకొనివుంటే, వాళ్లకు కాస్త భిన్నమైన జాతీయ లక్షణాలతో స్యూడెకుమ్ తప్ప యెవరూ కనిపించి వుండరు. యిప్పుడు కౌట్స్కీని పొగడుతూ, కౌట్స్కీ చేత పొగడబడే జర్మన్ కార్యనిర్వాహక వర్గ (ఫోర్‌స్టాండ్) సభ్యులు తాము స్యూడెకుమ్ పంథాతో "యేకీభవించ"మని జాగ్రత్తగా, వినయంగా, నమ్రంగా (స్యూడెకుమ్ పేరు యెత్తకుండా) ఆగమేగాలమీద ప్రకటించినారు.

యిది పరిహాసాస్పదం; యెందుకంటే, వాస్తవంగా వంద హాసేలకంటె, కౌట్స్కీలకంటె స్యూడెకుమ్ ఒక్కడే కీలకమైన తరుణంలో జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆచరణాత్మక విధానంలో బలమైనవాడుగా రుజువైంది ('నాష జర్యా' ఒక్కటే ఆ పత్రికతో తెంచుకోడానికి భయపడే బ్రసెల్స్ కూటమి[46] ధోరణి అన్నిటికంటె బలమైనదిగా వున్నట్లు).

యెందు కలా వుంది? యెందుకంటే, స్యూడెకుమ్ వెనుక బూర్జువావర్గమూ, ప్రభుత్వమూ, ఒక గొప్ప రాజ్యంయొక్క మిలిటరీ అధిష్ఠాన వర్గమూ వున్నాయి గనుక. యివి

స్యూడెకుమ్ విధానాన్ని వేయి విధాల బలపరుస్తాయి, కానీ అతని వ్యతిరేకుల విధానం సకల మార్గాలా అరికట్టబడుతుంది — జైలూ, మరణ దండనా అనే మార్గాలతో సహా. స్యూడెకుమ్ కంఠం బూర్జువా వార్తాపత్రికలకు చెందిన దశలక్షల ప్రతులలో జనానికి అందుతుంది (వాండెర్ వెల్డె, సెంబా, ప్లెహానొవ్‌ల కంఠాలలాగే), కానీ అతని వ్యతిరేకుల కంఠం చట్టబద్ధ పత్రికావళిలో వినపడ జాలదు — మిలిటరీ సెన్సర్‌షిప్ మూలంగా!

అవకాశవాద మనేది యాదృచ్ఛిక ఘటనో, వ్యక్తులు చేసిన పాపమో, పొరపాటో, ద్రోహమో కాదనీ, ఒక మొత్తం చారిత్రక దశయొక్క సామాజిక ఉత్పాదితం అనీ అందరూ అంగీకరించినారు. యీ సత్యంయొక్క ప్రాముఖ్యం గురించి అందరూ తగినంతగా ఆలోచించడం లేదు. అవకాశవాదం చట్టబద్ధ పద్ధతులచేత పోషింపబడింది. 1889, 1914 మధ్య కాలానికి చెందిన కార్మిక పార్టీలు బూర్జువా చట్టబద్ధతను వినియోగించుకోవలసి వుండింది. సంక్షోభం వచ్చినప్పుడు అవి రహస్య పని పద్ధతులను అవలంబించి తీరవలసింది (కానీ గరిష్ఠమైన చురుకుదనమూ, దీక్షా, పలు పన్నాగాలూ లేకుండా సాధ్యం కాదు). రహస్య పద్ధతుల అవలంబనను అరికట్టడానికి ఒకేఒక స్యూడెకుమ్ చాలు; యెందుకంటే, చారిత్రక తాత్విక అర్థంలో, "పాత ప్రపంచం" యావత్తూ అతని వెనుక వుండింది; ఆచరణాత్మక రాజకీయ అర్థంలో, అతను బూర్జువావర్గానికి దాని వర్గశత్రువుయొక్క మిలిటరీ పథకాల నన్నిటినీ యెల్లప్పుడూ వెల్లడించినాడు, యెల్లప్పుడూ వెల్లడిస్తాడు.

స్యూడెకుమ్‌కు సంతోషం కలిగించేది, లేదా స్యూడెకుమ్ సహించగలిగేది మాత్రమే యావత్తు జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ (ఫ్రెంచి, తదితర పార్టీలకు యిదే వర్తిస్తుంది) చేస్తుందనేది వాస్తవం. చట్టబద్ధంగా మరేమీ జరగజాలదు. జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీలో నిజాయితీ అయినదీ, నిజంగా సోషలిస్టు అయినదీ యేది జరిగినా, అది దాని కేంద్రాలకు వ్యతిరేకంగా, దాని కార్యనిర్వాహక వర్గాన్ని, కేంద్ర పత్రికనూ కన్నుగప్పి, సంస్థాగత క్రమశిక్షణను ఉల్లంఘించి, ముఠా పద్ధతిలో, కొత్త పార్టీయొక్క కొత్త, అకాశరామన్న కేంద్రాల తరఫున జరుగుతుంది. ఉదాహరణకు యీ సంవత్సరం మే 31వ *Berner Tagwacht* పత్రికలో ప్రచురింపబడిన జర్మన్ వామపక్షీయుల ప్రకటన[47] విషయంలో యిలాగే జరిగింది. యధార్థంగా ఒక కొత్త పార్టీ పెరుగుతూ, బలం పుంజుకుంటూ, వ్యవస్థీకరింపబడుతూ వుంది, నిజమైన కార్మిక పార్టీ, నిజంగా విప్లవకరమైన సోషల్ డెమోక్రటిక్ పార్టీ, లెగీన్, స్యూడెకుమ్, కౌట్స్కీ, హాసే, షైడెమన్ అండ్ కంపెనీవాళ్ల పాత, కలుషిత, జాతీయ ఉదారవాద పార్టీకి భిన్నమైనది.*

---

*ఆగస్టు 4నాటి చరిత్రాత్మకమైన వోటింగుకు [యుద్ధ పద్దుల కొరకు వోటింగుకు — సం.] ముందు జరిగినట్టిది మహా విలక్షణమైనది. అధికారిక పార్టీ యీ ఘటనమీద

కనుక, యీనాటి సోషల్ డెమోక్రసీ దక్షిణ పక్షానికి తూలితే — అప్పుడు కార్మికులు దానిని వదలేస్తారు గనుక — అది అవకాశవాదులకు (అనగా బూర్జువావర్గానికి) చెడ్డదని యధాస్థితివాద పత్రిక *Preußische Jahrbücher*[48]లో అవకాశవాది *Monitor* అన్నప్పుడు అతను అప్రయత్నంగా కక్కింది ప్రగాఢ చారిత్రక సత్యం. అవకాశవాదులకు (బూర్జువా వర్గానికీ) యీనాడున్నట్టి పార్టీ అవసరం, దక్షిణ, వామ పక్షాలను కలిపే పార్టీ, సాఫీ అయిన, "సమగ్రంగా మార్క్సిస్టు" అయిన నుడికారాలతో ప్రపంచంలో ప్రతిదాన్నీ రాజీచేయగల కౌట్స్కీ అధికార ప్రతినిధిగా వుండే పార్టీ. మాటలలో ప్రజలకు, జనాలకు, కార్మికులకు సోషలిజమూ, విప్లవతత్వమూ; చేతలలో స్యూడెకుమిజం, అనగా యే తీవ్ర సంక్షోభంలో నైనా బూర్జువావర్గాన్ని అంటిపెట్టుకోవడం. యే సంక్షోభంలో నైనా, అని మేమనేది — యెందుకంటే, యుద్ధ కాలంలో మాత్రమే కాక, యే గురుతరమైన రాజకీయ సమ్మెలో నైనా, "ఫ్యూడలిస్టు" జర్మనీ, "స్వేచ్ఛాయుత, పార్లమెంటరీ" బ్రిటనూ, ఫ్రాన్సూ యేదో ఒక పేరుతో వెంటనే మార్షల్ చట్టం ప్రవేశపెడుతాయి. ఆరోగ్యవంతమైన మనసూ, వివేచనా గల యెవరికీ దీన్ని గురించి యే సందేహమూ వుండజాలదు.

సోషల్ జాతీయ దురహంకారంతో పోరాడడం యెలా, అని పైన లేవనెత్తబడిన ప్రశ్నకు సమాధానం దీనినుండి తర్కబద్ధంగా యేర్పడుతుంది. సోషల్ జాతీయ దురహంకారం అనేది సాపేక్షంగా "శాంతియుతమైన" పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క దీర్ఘ కాలంలో యెంతగా పక్వమైన, యెంత బలంగా, నిర్లజ్జగా పెరిగిన అవకాశవాదమంటే, యెంత నిశ్చితమైన రాజకీయ భావజాలం గలదంటే, బూర్జువావర్గంతోనూ, ప్రభుత్వా

---

బ్యూరాక్రటిక్ కాపట్యపు ముసుగు కప్పి, మెజారిటీ నిర్ణయం ప్రకారం అందరూ యేకగ్రీవంగా అనుకూలంగా వోటుచేసినారని చెప్పింది. కానీ, *Die Internationale* పత్రికలో సత్యం చెప్పిన ష్ట్రోబెల్ యీ కాపట్యాన్ని బట్టబయలు చేసినాడు. రైహ్‌స్టాగ్‌లోని సోషల్ డెమోక్రటిక్ సభ్యులు రెండు బృందాలుగా చీలినారు, ప్రతి బృందమూ అంతిమ హెచ్చరికతో వచ్చింది, అనగా భిన్న నిర్ణయంతో, అనగా చీలికకు సంకేతమైన నిర్ణయంతో. ముప్పైమంది గల అవకాశవాదుల బృందం యెట్టి పరిస్థితులలోనూ అనుకూలంగా వోటు చేయడానికి నిర్ణయించింది. సుమారు పదిహేనుమంది గల వామపక్ష బృందం — తక్కువ కృతనిశ్చయంగా — వ్యతిరేకంగా వోటుచేయాలని నిర్ణయించింది. యెప్పుడూ స్థిరమైన స్థావరం తీసుకోని "కేంద్రం," లేక "ఊబి," అవకాశవాదులతో కలిసి వోటుచేసినప్పుడు, వామపక్షీయులు ఘోరంగా ఓడిపోయి — లొంగినారు! జర్మన్ సోషల్ డెమోక్రట్ల "ఐక్యత"ను గురించి మాట్లాడడం పచ్చి కపటం, అవకాశవాదుల అంతిమ హెచ్చరికలకు వామపక్షీయుల అనివార్యమైన లొంగుబాటును వాస్తవంగా కప్పిపెట్టేది.

లతోనూ యెంత గాఢమైన అనుబంధాలు గలదంటే, సోషల్ డెమోక్రటిక్ కార్మిక పార్టీల లోపల అలాంటి ధోరణి సహించబడ జాలదు. చిన్న పట్టణంలోని తారు రోడ్లమీద నడవడానికి పల్చని అడుగులు గల తేలిక పాదరక్షలు బాగానే వుండవచ్చు, కానీ, కొండలలో నడవడానికి లాడాలు కొట్టిన బలమైన పాదరక్షలు అవసరం. యూరప్‌లో సోషలిజం సంకుచిత, జాతీయ హద్దులకు పరిమితమైన సాపేక్షంగా శాంతియుతమైన దశనుండి బయటపడింది. 1914–1915 యుద్ధ ప్రారంభంతో అది విప్లవ కార్యాచరణ దశలో ప్రవేశించింది; అవకాశవాదంతో తెంచుకోడానికీ, కార్మిక పార్టీలనుండి దానిని బహిష్కరించడానికీ సమయం వచ్చిందనడంలో సందేహం వుండజాలదు.

ప్రపంచ సోషలిస్టు అభివృద్ధికి చెందిన నూతన యుగం సోషలిజంమీద పెట్టే కర్తవ్యాల యీ నిర్వచనం, సహజంగానే, వివిధ దేశాలలో కార్మికుల విప్లవ సోషల్ డెమోక్రటిక్ పార్టీలు పెటీబూర్జువా అవకాశవాద పార్టీలనుండి విడివడే ప్రక్రియ యెంత వేగంగా జరిగేదీ, యే నిశ్చిత రూపాలలో జరిగేదీ వెంటనే తెలియజేయదు. కానీ, అలా విడివడడం అనివార్యమనీ, కార్మిక పార్టీల విధానం యావత్తూ యీ దృక్పథంనుండి నడిపించబడాలనీ గుర్తించవలసిన అవసరాన్ని అది స్పష్టంగా వెల్లడిస్తుంది. 1914–1915 యుద్ధం చరిత్రలో యెంత గొప్ప మలుపంటే, అవకాశవాదంపట్ల మునుపు వుండిన వైఖరి అలాగే నిలిచివుండ జాలదు. జరిగినదానిని తుడిచివెయ్యలేము. అవకాశవాదులు కార్మిక పార్టీలలోని యే అంశాలు బూర్జువావర్గం వైపుకు పారిపోయినాయో ఆ అంశాల కేంద్రకమైనట్లు సంక్షోభ తరుణంలో తేలిన విషయాన్ని కార్మికుల మనస్సులనుండి గానీ, బూర్జువావర్గపు అనుభవంనుండి గానీ, దరహంమీద మన యుగంయొక్క రాజకీయ గుణపాఠాలనుండి గానీ తుడిచివెయ్యడం అసాధ్యం. అవకాశవాదం – యూరపియన్ ప్రమాణంలో మాట్లాడితే – యుద్ధానికి ముందు, ఒక విధంగా చెప్పాలంటే, కౌమార దశలో వుండింది. యుద్ధ ప్రారంభంతో అది పెరిగి పూర్తి వయసులోకి వచ్చింది; దాని "అమాయకత్వ"మూ, అల్పవయస్కతా పునరుద్ధరింపబడ జాలవు. పార్లమెంటేరియన్లూ, పత్రికేయులూ, కార్మిక సంఘాల ఉద్యోగులూ, అధిక సౌకర్యాలు గల ఆఫీసు సిబ్బందీ, కార్మికవర్గంలోని కొన్ని పొరలూ కలిసి యేర్పడిన ఒక మొత్తం సామాజిక పొర పరిపక్వం చెంది తన సొంత జాతీయ బూర్జువావర్గంతో లీనమైంది; ఆ బూర్జువావర్గం దానికి విలువ యిచ్చి, దానిని "మలుచు"కోడానికి పూర్తి సమర్థమైనదిగా తేలింది. చరిత్ర గతిని వెనక్కి తిప్పడం గానీ, అరికట్టడం గానీ చేయజాలం. మనం నిర్భయంగా ముందుకు పోగలం, పోవాలి; అవకాశవాదపు పట్టులో వున్న సన్నాహక చట్టబద్ధ కార్మికవర్గ సంస్థలనుండి విప్లవ సంస్థలకు పోవాలి – చట్టబద్ధతకు పరిమితం కాకుండా వుండడం యెరిగి, అవకాశవాద ద్రోహంనుండి తమ్ము తాము కాపాడు

కొనే సామర్థ్యం గల సంస్థలకు, "అధికారం కొరకు పోరాటానికి," బూర్జువావర్గాన్ని కూలదోయడం కొరకు పోరాటానికి, దిగుతున్న కార్మికవర్గంయొక్క సంస్థలకు.

అన్నట్లు, గెడ్, ప్లెహానొవ్, కౌట్స్కీ, వగైరాలలాంటి రెండవ ఇంటర్నేషనల్‌కు **చెందిన** అగ్రగణ్య ప్రామాణికులను యేమి చేయాలనే ప్రశ్నతో తమ మెదళ్లనూ, **కార్మికుల** మెదళ్లనూ తికమకపరచేవాళ్ల అభిప్రాయాలు యెంత తప్పు అయిందీ యిది రుజువు చేస్తుంది. వాస్తవానికి అలాంటి ప్రశ్న ఉత్పన్నం కాదు. ఆ మనుషులు కొత్త కర్తవ్యాలను అర్థం చేసుకోకపోతే, వాళ్లు యెడంగా నిలవవలసి వుంటుంది, లేదా ప్రస్తుత మున్నట్లు అవకాశవాదులకు ఖైదీలుగా నిలవవలసి వుంటుంది. వాళ్లు తమ "ఖైదు"నుండి విముక్తి చేసుకుంటే, విప్లవకారుల శిబిరానికి వాళ్లు తిరిగిరావడానికి యే రాజకీయ అడ్డంకులూ యెదురుకావు. యేమైనప్పటికీ, ధోరణుల మధ్య పోరాటానికీ, కార్మికవర్గ ఉద్యమంలోని కొత్త దశకూ సంబంధించిన సమస్య స్థానంలో వ్యక్తుల సమస్యను పెట్టడం అసంబద్ధం.

_0037

## VIII

కార్మికవర్గపు చట్టబద్ధ సామూహిక సంస్థలు బహుశా రెండవ ఇంటర్నేషనల్ యుగంలో సోషలిస్టు పార్టీల అత్యంత ముఖ్యమైన లక్షణం. జర్మన్ పార్టీలో ఆ సంస్థలు అత్యంత బలీయంగా వుండినాయి; 1914–1915 యుద్ధం అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించి, సమస్యను అత్యంత జరూరైనదిగా చేసింది అక్కడే. విప్లవకర కార్యాచరణలు ప్రారంభమైతే, తేటతెల్లంగా యీ చట్టబద్ధ సంస్థలను పోలీసులు రద్దుచేసేవాళ్లు; పాత పార్టీ — లెగీన్, కౌట్స్కీలతో సహా — ప్రస్తుత చట్టబద్ధ సంస్థలను నిలుపుకొనేందుకు కార్మికవర్గ విప్లవ లక్ష్యాలను త్యాగం చేసింది. యెంత కాదన్నా, యిది వాస్తవం. కార్మిక వర్గం విప్లవం చేసే హక్కు పిడికెడు మెతుకులకు అమ్మివేయబడింది — సంస్థలు ప్రస్తుత పోలీసు చట్టంచేత అనుమతించబడినాయి.

జర్మన్ సోషల్ డెమోక్రటిక్ ట్రేడ్‌యూనియన్ల నాయకుడైన కార్ల్ లెగీన్ రాసిన 'పార్టీ ఆంతరంగిక జీవితంలో ట్రేడ్‌యూనియన్ ఉద్యోగులు యెందుకు యింకా యెక్కువ క్రియాత్మక పాత్ర వహించాలి' (బెర్లిన్, 1915) అనే పుస్తకం తీసుకోండి. 1915 జనవరి 27న రచయిత ట్రేడ్‌యూనియన్ ఉద్యోగుల సమావేశంలో యిచ్చిన నివేదిక యిది. యీ నివేదికలో లెగీన్ మహా ఆసక్తికరమైన ఒక పత్రం చదివినాడు, తన పుస్తకంలో మళ్లీ ప్రచురించినాడు; యితరత్రా అయితే యీ పత్రాన్ని మిలిటరీ సెన్సర్‌షిప్ ఆమోదించేది కాదు. యీ పత్రం — "నీడర్‌బార్నిమ్ పేటలోని ఉపన్యాసకులకు నోట్సు" (ఆ పేట

బెర్లిన్ శివారు) అనబడేది — జర్మన్ వామపక్ష సోషల్ డెమోక్రట్ల అభిప్రాయాల వివరణ, పార్టీపట్ల వాళ్ల ఆక్షేపణయొక్క వివరణ. విప్లవ సోషల్ డెమోక్రట్లు ఒకానొక విషయాన్ని భవిష్యద్దర్శనం చేయలేదనీ, చేయజాలకపోయినారనీ యీ పత్రం చెపుతున్నది; అదేమిటంటే:

"జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీయొక్క, ట్రేడ్‌యూనియన్లయొక్క వ్యవస్థీకృత శక్తి అంతా యుద్ధ ప్రభుత్వ పక్షం వహిస్తుందనేదీ, జనాల విప్లవ చురుకుదనాన్ని అణచివేయడానికి యీ శక్తి అంతా వినియోగించబడుతుందనేదీ" (పుట 34, లెగీన్ పుస్తకం).

యిది పరమ సత్యం. అదే పత్రంలోని యీకింది ప్రకటన కూడా సత్యమే:

"తద్భిన్నమైన వైఖరి జనాలలో లోతుగా పాతుకొనివుంటే కూడా, పరీక్షల కాగిన పార్టీయొక్క నాయకత్వంకింద అది ముందుకుపోజాలదని ఆగస్టు 4 నాటి రైహ్‌స్టాగ్‌లోని సోషల్ డెమోక్రటిక్ బృందంయొక్క వోటు రుజువు చేసింది. ప్రముఖ పార్టీ సంస్థల యిచ్ఛకు వ్యతిరేకంగా మాత్రమే, పార్టీయొక్క, ట్రేడ్‌యూనియన్లయొక్క ప్రతిఘటనను అధిగమించడంద్వారా మాత్రమే అది ముందుకు పోయివుండగలదు" (పైచోట).

యిది పరమ సత్యం.

"రైహ్‌స్టాగ్‌లోని సోషల్ డెమోక్రటిక్ బృందం ఆగస్టు 4న తన విధి నెరవేర్చివుంటే, సంస్థయొక్క బాహ్య రూపం బహుశా ధ్వంసమై వుండేది, కానీ ఆత్మ నిలిచివుండేది, సోషలిస్టు వ్యతిరేక చట్టంకింద[49] పార్టీని సచేతనం చేసి, అన్ని కష్టాలనూ అధిగమించేటట్లు దానికి తోడ్పడిన ఆత్మ" (పైచోట).

లెగీన్ నివేదిక వినడానికి ఆలకూర్చబడిన "నాయకులు," (ప్రముఖ ట్రేడ్‌యూనియన్ ఉద్యోగులమని చెప్పుకునేవాళ్లు, యిది విన్నప్పుడు నవ్వినారని లెగీన్ పుస్తకంలో గుర్తు చేయబడింది. సంక్షోభ సమయంలో (సోషలిస్టు వ్యతిరేక చట్టంకింద చేసినట్లు) రహస్య విప్లవ సంస్థలను యేర్పడడం సాధ్యమూ, అవసరమూ అనే భావం వాళ్లకు అపహాస్యకరంగా వుండింది. లెగీన్, బూర్జువావర్గపు అత్యంత విశ్వసనీయమైన ఆ కావలికుక్క, సగర్వంగా యిలా అన్నాడు:

"తేటతెల్లంగా యిది అరాజక భావం: జనాలు సమస్యను పరిష్కరించేటందుకు గాను సంస్థను విచ్ఛిన్నం చేయడం. యిది అరాజక భావమనే విషయంలో నా మనసులో యే సందేహమూ లేదు!"

4*

కార్మికవర్గపు సోషల్ డెమో(క్రటిక్ సంస్థల నాయకులమని చెప్పకునే బూర్జువా వర్గపు గులాములనుండి "వహ్వా, వహ్వా!" అనే కేకల బృందగానం వచ్చింది (పై పుస్తకం, పుట 37).

నీతిదాయకమైన దృశ్యం. బూర్జువా చట్టబద్ధతచేత మనుషులు యెంతగా కలుషితులై, మూర్ఖులైనారంటే, విప్లవ పోరాటాన్ని నడిపించేటందుకు మరొక రకమైన సంస్థలు, చట్ట వ్యతిరేకమైన సంస్థలు, అవసరమనే భావం వాళ్ల ఊహకు కూడా అందజాలదు. మనుషులు యెంతగా దిగజారినారంటే, పోలీసుల అనుమతితో బతికే చట్టబద్ధ యూని యన్లకంటె మేలైనవి లేవని వాళ్లు ఊహిస్తారు — సంక్షోభ సమయంలో అలాంటి యూనియ న్లను నాయక సంస్థలుగా నిలుపుకోవడం యేమాత్రమైనా ఊహ కందేటట్లు! యిక్కడ వుంది అవకాశవాదపు సజీవ పరస్పరవాదం: చట్టబద్ధ యూనియన్ల పెరుగుదలా, జమా ఖర్చులు రాయడానికి పరిమితమైన ఆ మందమతులైన, కానీ చిత్తశుద్ధి గల అల్పబుద్ధుల అలవాటూ, కేవలం యివే యెలాంటి సన్నివేశాన్ని సృష్టించినాయంటే, సంక్షోభ సమయంలో యీ చిత్త శుద్ధి గల అల్పబుద్ధులు ద్రోహులుగా, జనాల విప్లవ ఉత్సాహాన్ని గొంతునులిమినవాళ్లుగా తేలినట్టి సన్నివేశాన్ని. యిది యాదృచ్ఛికం కాదు. విప్లవ సంస్థను నిర్మించడం ప్రారంభిం చాలి — నూతన చారిత్రక సన్నివేశం, కార్మికవర్గ విప్లవ కార్యాచరణకు చెందిన యుగం, దాన్ని డిమాండు చేస్తుంది. కానీ, పాత నాయకులకు, విప్లవ ఉత్సాహాన్ని గొంతునులిమిన వాళ్లకు, తెలియకుండా మాత్రమే, పాత పార్టీకి తెలియకుండా మాత్రమే, దాని విధ్వంసం ద్వారా మాత్రమే అది ప్రారంభించబడగలదు.

నిజమే, విప్లవ ప్రతీఘాత అల్పబుద్ధులు "అరాజకవాదం!" అని కేకలువేస్తారు — కార్ల్ లీబ్‌క్నెఖ్ట్‌ను ఖండించినప్పుడు అవకాశవాది ఎడువార్డ్ డేవిడ్ "అరాజకవాదం!" అని కేకలువేసినట్లే. జర్మనీలో యెవరినైతే అరాజకవాదులని అవకాశవాదులు దూషించినారో ఆ నాయకులే నిజాయితీ గల సోషలిస్టులుగా నిలిచివున్నట్లు కనపడుతుంది....

యీనాటి సైన్యాన్ని తీసుకొందాం. అది వ్యవస్థీకరణకు మంచి ఉదాహరణ. యీ వ్యవ స్థీకరణ యెందుకు మంచిదంటే, యిది పట్టు విడుపులు గలిగి, అదే సమయంలో లక్షల మందికి యేకైక యిచ్ఛను యివ్వగలిగి వుంది గనుకనే. యీనాడు యీ లక్షలమంది దేశం లోని వివిధ ప్రాంతాలలో తమ యిండ్లలో వున్నారు; రేపు సమీకరణకు ఆజ్ఞ యివ్వ బడుతుంది, వాళ్లు డ్యూటీకి వెళ్తారు. యీనాడు వాళ్లు కందకాలలో వుంటారు, యిది నెలల తరబడి సాగవచ్చు. రేపు మరొక క్రమంలో వాళ్లు దాడికి నడిపించబడతారు. యీనాడు వాళ్లు తుపాకి గుండ్లనుండీ, రవ్వలనుండీ రక్షించుకోవడంలో మహత్తులు సాధిస్తారు. రేపు బహిరంగ యుద్ధంలో మహత్తులు సాధిస్తారు. యీనాడు వాళ్ల పురోగామి దళాలు మందు పాతరలు పాతుతారు; రేపు వాళ్లు పైన యెగిరే వైమానికుల మార్గదర్శకత్వంతో పదుల

మైళ్లు పురోగమిస్తారు. ఒకేఒక లక్ష్యాన్ని అనుసరించడంలో, ఒకేఒక యిచ్ఛచేత సచేతనులై, లక్షలమంది మారిన పరిస్థితులకూ, పోరాటపు అవసరాలకూ అనుగుణంగా తమ పరస్పర సంపర్క రూపాలనూ, తమ ప్రవర్తననూ మార్చుకుంటే, తమ చర్యల స్థలాన్నీ, పద్ధతినీ మార్చుకుంటే, తమ పరికరాలనూ, ఆయుధాలనూ మార్చుకుంటే — యిదంతా అచ్చమైన వ్యవస్థీకరణ.

బూర్జువావర్గంతో కార్మికవర్గం చేసే పోరాటానికి యిదే వర్తిస్తుంది. యీనాడు విప్లవ సన్నివేశం లేదు, జనాలలో అశాంతిని కలిగించే, లేదా వాళ్ల చొరవను పెంచే పరిస్థితులు లేవు; యీనాడు నీకు బాలట్ కాగితం యిస్తారు — అది తీసుకొని, దానిని నీ శత్రువులమీద ఆయుధంగా ఉపయోగించేటట్లుగా వ్యవస్థీకరించేటట్లు నేర్చుకో, జైలుకు పోవలసివుంటుందనే భయంతో తమ పార్లమెంటరీ సీట్లకు అంటగరచుకొనేవాళ్లకు పూలపాన్పు లాంటి శాసనసభ పదవులు సంపాయించి పెట్టే సాధనంగా కాదు. రేపు నీ బాలట్ కాగితం నీనుండి తీసుకోబడి, నీకు రైఫిలో, అద్భుతమైన ఆధునిక మరతుపాకో యివ్వబడుతుంది — యీ మారణ, విధ్వంస ఆయుధం తీసుకో, యుద్ధానికి భయపడే దుర్బల హృదయపు యేడుపుగొట్టువాళ్లను లక్ష్యపెట్టవద్దు; కార్మికవర్గ విమోచన కొరకు తుపాకితో, ఖడ్గంతో తప్పక ధ్వంసం చేయవలసింది యింకా ప్రపంచంలో చాలా నిలిచివుంది; జనాలలో కోపమూ, తెంపరితనమూ పెరిగితే, విప్లవ సన్నివేశం ఉద్భవిస్తే, కొత్త సంస్థలను సృష్టించడానికీ, ఉపయోగకరమైన యీ మారణ, విధ్వంస ఆయుధాలను నీ సొంత ప్రభుత్వానికీ, నీ సొంత బూర్జువావర్గానికీ వ్యతిరేకంగా ఉపయోగించడానికీ సిద్ధంకా.

అది సులభం కాదు, నిజమే. శ్రమ భరితమైన సన్నాహక కార్యకలాపాలనూ, భారమైన త్యాగాలనూ అది డిమాండు చేస్తుంది. యిది కూడా నేర్చుకోవలసి వున్న వ్యవస్థీకరణ యొక్క, పోరాటంయొక్క కొత్త రూపం; మరి జ్ఞానం అనేది తప్పులూ, ఓటములూ కలగకుండా లభ్యం కాదు. యీ వర్గపోరాట రూపానికీ, యెన్నికలలో పాల్గొనడానికీ గల సంబంధం యెలాంటిదంటే, కోటమీద చేసే దాడికి సన్నాగాలతో గానీ, సైనిక ప్రయాణాలతో గానీ, కందకాలలో వుండడంతో గానీ గల సంబంధం లాంటిదే. చరిత్ర యీ పోరాట రూపాన్ని దినచర్యలో చేర్చేది అంత తరచుగా కాదు; కానీ దాని ప్రాముఖ్యమూ, దాని పర్యవసానాలూ భవిష్యత్తులో దశాబ్దాల తరబడి అనుభూత మౌతాయి. అలాంటి పోరాట పద్ధతి ఉపయోగించబడగల, ఉపయోగించవలసిన దినాలు యితర చారిత్రక యుగాలలోని దశాబ్దాలకు సమానం.

కౌట్స్కీనీ, లెనిన్‌నూ పోల్చిచూడండి. కౌట్స్కీ యిలా రాస్తాడు:

> "పార్టీ చిన్నదిగా వున్నంత కాలం, యుద్ధంమీద చేసే ప్రతి ఆక్షేపణకూ ధీర చర్యగా ప్రచార విలువ వుండింది... రష్యన్, సెర్బియన్ కామ్రేడ్ల ప్రవ

ర్తన సార్వత్రికంగా హర్షించబడింది. పార్టీ బలీయ మయ్యేకొద్దీ, దాని నిర్ణయాల ఉద్దేశాలలో, ఆచరణాత్మక పర్యవసానాల లెక్కాచారంలో ప్రచార పరిగణనలు యెక్కువగా పెనవేసుకొని వుంటాయి, ఉభయ ఉద్దేశాలకూ తగిన పరిగణన సమానంగా యివ్వడం యెక్కువ కష్టమౌతుంది, అయినా వాటిలో దేనినీ ఉపేక్షించకూడదు. కనుక, మనం యెంత బలీయమైతే, అంత సులభంగా ప్రతి కొత్త, క్లిష్ట సన్నివేశంలోనూ మన మధ్య విభేదాలు ఉత్పన్న మౌతాయి'' ('అంతర్జాతీయతా, యుద్ధమూ,' పుట 30).

యీ కాట్స్కీ వాదాలకూ, లెనిన్ వాదాలకూ మధ్య గల ఒకే భేదం యేమిటంటే, యివి కపటంగా, పిరికిగా వున్నాయి. సారాన్ని బట్టి చూస్తే, లెనిన్ చేసిన విప్లవ కార్యకలాపాల యేహ్యమైన విసర్జనను కాట్స్కీ బలపరుస్తాడు, సమర్థిస్తాడు, కానీ యీ పని అతను చాటుమాటున చేస్తాడు, తాను కట్టుబడకుండా; అతను సూచనలతో పని గడుపుకుంటాడు, లెనిన్‌నూ, రష్యన్ల విప్లవాత్మక ప్రవర్తననూ అభినందించడానికి పరిమిత మౌతాడు. రష్యన్లం విప్లవకారులపట్ల యిలాంటి వైఖరిని ఉదారవాదులలో మాత్రమే చూడడానికి అలవాటు పడినాం; వీళ్ల విప్లవకారుల ''ధైర్యాన్ని'' అంగీకరించడానికి యెల్లప్పుడూ సిద్ధంగా వుంటారు, కానీ తమ అధి అవకాశవాద యెత్తుగడలను బొత్తిగా విసర్జించరు. ఆత్మగౌరవం గల విప్లవకారులు కాట్స్కీయొక్క ''హర్ష వ్యక్తీకరణ''లను అంగీకరించరు, సమస్యను అలా రూపొందించడాన్ని ఆగ్రహంతో తిరస్కరిస్తారు. విప్లవ సన్నివేశం లేకుండా వుంటే, విప్లవ కార్యాచరణను ప్రచారం చేయడం విధాయకం కాకుండా వుంటే, రష్యన్లయొక్క, సెర్బియన్లయొక్క ప్రవర్తన దోషయుక్తంగా వుండేది, వాళ్ల యెత్తుగడలు తప్పుగా వుండేవి. లెనిన్, కాట్స్కీల లాంటి వీరులకు కనీసం తమ విశ్వాసాలు ప్రకటించే సాహసం వుండనీ; వాళ్లు యిది బహిరంగంగా చెప్పనీ.

కానీ, రష్యన్, సెర్బియన్ సోషలిస్టుల యెత్తుగడలు ''హర్షా''నికి తగినవైతే, జర్మన్, ఫ్రెంచి, మొదలైన ''బలమైన'' పార్టీల విరుద్ధ యెత్తుగడలను సమర్థించడం తప్పు, నేరం. ఉద్దేశపూర్వకంగా అస్పష్టమైన ''ఆచరణాత్మక పర్యవసానాలు'' అనే నుడికారం ద్వారా కాట్స్కీ స్పష్టమైన సత్యాన్ని మరుగుపరచినాడు — ప్రభుత్వంచేత తమ సంస్థలు రద్దుచేయబడి, తమ నిధులు స్వాధీనం చేసుకోబడి, తమ నాయకులు అరెస్టు చేయబడే అవకాశానికి గొప్ప, బలమైన పార్టీలు భయపడినాయి అనే స్పష్టమైన సత్యాన్ని. విప్లవాత్మక యెత్తుగడలనుండి కలిగే అనాహ్లాదకరమైన ''ఆచరణాత్మక పర్యవసానాలు'' వున్నాయనే వాదంతో కాట్స్కీ సోషలిజంకు ద్రోహాన్ని సమర్థిస్తాడని దీని అర్థం. యిది మార్క్సిజంను సానివృత్తికి దించడం కాదా?

ఆగస్టు 4న యుద్ధ పద్దులకు అనుకూలంగా వోటుచేసిన ఒక సోషల్ డెమొక్రటిక్ ప్రతినిధి బెర్లిన్‌లో ఒక కార్మికుల సభలో మాట్లాడుతూ "మమ్మల్ని అరెస్టు చేసేవాళ్లు" అన్నాడట. జవాబుగా కార్మికులు యిలా కేకవేసినారట: "అందులో నష్ట మేముంది?"

జర్మన్, ఫ్రెంచి కార్మిక జనాలలో విప్లవ భావాలనూ, విప్లవ కార్యాచరణ కొరకు సన్నాహాలు చేయవలసిన అవసరాన్నీ యెక్కించే యితర సంకేతం యేదీ లేకపోతే, సాహసిక ఉపన్యాసం యిచ్చినందుకు గాను ఒక పార్లమెంటు సభ్యుని అరెస్టు వివిధ దేశాల కార్మికుల విప్లవ కృషిలో వాళ్ల ఐక్యత కొరకు పిలుపుగా ఉపయోగకరంగా వుండేది. అలాంటి ఐక్యతను కలిగించడం సులభం కాదు. అందువల్ల, తమ ఉన్నత పదవి మూలంగా మొత్తం రాజకీయ రంగాన్ని అంత విస్తృతంగా అవగాహన చేసుకోగల పార్లమెంటు సభ్యులు ప్రారంభిక చర్య తీసుకోవడం మరింతగా విధి అయింది.

యుద్ధ కాలంలోనే కాదు, యే తీవ్ర రాజకీయ సన్నివేశంలో నైనా — యేవిధమైన సామూహిక విప్లవ ఆచరణకైనా చెందిన కాలాలను గురించి చెప్పనక్కర లేదు — అత్యంత స్వేచ్ఛాయుత బూర్జువా దేశాల ప్రభుత్వాలు కూడా చట్టబద్ధ సంస్థలను రద్దుచేస్తామనీ, వాటి నిధులను స్వాధీనం చేసుకుంటామనీ, వాటి నాయకులను అరెస్టు చేస్తామనీ, యింకా అలాంటి "ఆచరణాత్మక పర్యవసానాలు" కలిగిస్తామనీ బెదరిస్తాయి. అప్పుడు మన మేమి చేయాలి? యీ కారణాలవల్ల అవకాశవాదులను సమర్థించాల్నా, కౌట్స్కీలాగ? మరి యిది సోషల్ డెమొక్రటిక్ పార్టీలు జాతీయ ఉదారవాద కార్మిక పార్టీలుగా రూపాంతరం చెందడాన్ని ఆశీర్వదించడ వౌతుంది.

యే సోషలిస్టైనా లాగగల నిర్ధారణ ఒకటి మాత్రమే వుంది — యేమిటంటే: "యూరపియన్" పార్టీల శుద్ధ చట్టబద్ధత, అణు మాత్రం కూడా కల్తీ లేని చట్టబద్ధత యిప్పుడు కాలం తీరినదైంది, సామ్రాజ్యవాద పూర్వపు దశలోని పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి ఫలితంగా, యిప్పుడు బూర్జువా కార్మిక విధానానికి పునాది అయింది. దీనిని ఒక రహస్య ప్రాతిపదికనూ, ఒక రహస్య సంస్థనూ, రహస్య సోషల్ డెమొక్రటిక్ పనినీ సృష్టించడంద్వారా వృద్ధిచేయాలి, కానీ ఒక్క చట్టబద్ధ స్థానాన్ని కూడా వదలుకోకుండా. యీ బాట పట్టాలనే కోరికే వుంటే, యిది అవసరమనే గుర్తింపే వుంటే, యిది యెలా చేయవలసిందీ అనుభవం నేర్పుతుంది. యీ సమస్యను పరిష్కరించవచ్చునని 1912–1914లో రష్యాలోని విప్లవ సోషల్ డెమొక్రట్లు రుజువు చేసినారు. దూమలో కార్మికుల ప్రతినిధి అయిన మురానొవ్, విచారణలో[50] తక్కినవాళ్లకంటె మేలుగా ప్రవర్తించి, సైబీరియాకు ప్రవాసం పంపబడినవాడు, స్పష్టంగా నిరూపించినాడు — మంత్రి పదవులు సంపాయించగల పార్లమెంటరిజం కాక (హెండర్సన్, సెంబా, వాండెర్‌వెల్డెలు మొదలుకొని స్యూడెకుమ్, షైడెమన్‌లదాకా; చివరి యిద్దరు కూడా పూర్తిగా మంత్రి పదవులు సంపాయించగలవా

ళ్ళుగా వుంటున్నారు, వీళ్లను పక్కగది దాటి లోపలికి రానివ్వకపోయినా!) — రహస్య, విప్లవాత్మక పార్లమెంటరిజం వుండగలదని. కౌసోవ్స్కీలూ, ప్రెతేసొవ్‌లూ గులాముల "యూరపియన్" పార్లమెంటరిజంను మెచ్చుకోనీ గాక, లేదా అంగీకరించనీ గాక — అలాంటి చట్టబద్ధత లెగీన్, కౌట్స్కీ, షై_డెమన్‌ల రకానికి చెందిన అలాంటి సోషల్ డెమొక్రసీ యేవగింపుకు తప్ప మరి దేనికీ తగదని మనం అలసట యెరక్కుండా కార్మికులకు చెప్తుంటాం.

## IX

క్రోడీకరిస్తాను.

రెండవ ఇంటర్నేషనల్ పతనం యూరప్‌లోని ఆధికారిక సోషల్ డెమొక్రటిక్ పార్టీలలో మెజారిటీ తమ విశ్వాసాలకూ, గంభీరమైన ష్టుట్‌గార్ట్, బాసెల్ తీర్మానాలకూ చేసిన లజ్జారహితమైన ద్రోహంలో మహా కొట్టవచ్చినట్లు వ్యక్తం చేయబడింది. కానీ, అవకాశవాదపు సంపూర్ణ విజయానికీ, జాతీయ ఉదారవాద కార్మిక పార్టీలుగా సోషల్ డెమొక్రటిక్ పార్టీల రూపాంతరీకరణకూ సంకేతమైన యీ పతనం రెండవ ఇంటర్నేషనల్‌కు చెందిన — పందొమ్మిదవ శతాబ్ది అంతానికీ, యిరవయ్యవ శతాబ్ది ప్రారంభానికీ చెందిన — మొత్తం చారిత్రక యుగంయొక్క ఫలితం మాత్రమే. యీ యుగంయొక్క వస్తుగత పరిస్థితులు — పశ్చిమ యూరపియన్ బూర్జువా, జాతీయ విప్లవాల పరిపూర్తినుండి సోషలిస్టు విప్లవాల ప్రారంభానికి జరిగిన పరివర్తనకు చెందిన వస్తుగత పరిస్థితులు — అవకాశవాదాన్ని సృష్టించి, పోషించినాయి. యీ కాలంలో కొన్ని యూరపియన్ దేశాల కార్మికవర్గ, సోషలిస్టు ఉద్యమంలో చీలిక కనపడుతుంది, మొత్తంమీద అవకాశవాదాన్ని బట్టి జరిగినట్టిది (బ్రిటన్, ఇటలీ, హాలండు, బల్గేరియా, రష్యా); యితర దేశాలలో అదే కారణంగా ధోరణుల మధ్య జరిగిన దీర్ఘమైన మొండి పోరాటం కనపడుతుంది (జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, స్వీడెన్, స్విట్జర్లండు). మహా యుద్ధం సృష్టించిన సంక్షోభం ముసుగులన్నిటినీ చించిపారవేసింది, ఆనవాయితీలను వూడ్చిపారవేసింది, చాలా కాలంనుండి మొనసూపిన పుండును వెల్లడిచేసింది, బూర్జువావర్గపు పొత్తుదారుని నిజమైన పాత్రలో అవకాశవాదాన్ని బట్టబయలు చేసింది. కార్మిక పార్టీలనుండి యీ అవకాశవాద అంశం సంస్థాగతంగా పూర్తిగా వేరుపడడం విధాయకమైంది. ఒకే పార్టీలో విప్లవ కార్మికవర్గపు అగ్రదళమూ, తమ "సొంత" జాతియొక్క "గొప్ప రాజ్యపు" ప్రతిపత్తికి చెందిన అధిక సౌకర్యాల మెతుకులను అనుభవిస్తున్నట్టి, కార్మికవర్గపు అర్ధ పెటీబూర్జువా అగ్రవర్ణమూ వుండడాన్ని సామ్రాజ్యవాద యుగం అనుమతించదు. "అతి" యేదీ లేని ఒకే పార్టీలో అవకాశవాదం అనేది "న్యాయసమ్మతమైన ఛాయ" అనే పాత సిద్ధాంతం యిప్పుడు కార్మికులకు

ప్రచండమైన వంచనగానూ, కార్మికవర్గ ఉద్యమానికి ప్రచండమైన ఆటంకంగానూ మారింది. కార్మిక జనాలను వెంటనే వ్యతిరేకం చేసుకొనే ముసుగు లేని అవకాశవాదంకంటె యీ మధ్యే మార్గ సిద్ధాంతం, అవకాశవాద ఆచరణను సమర్థించడానికి మార్క్సిస్టు పడికట్టు పదాలను ఉపయోగించేది, కూటవాదాల పరంపరతో విప్లవ కార్యాచరణ అకాలికమనీ, వగైరా రుజువు చేయడానికి ప్రయత్నించేది, భయంకరమైనది, హానికరమైనది. యీ సిద్ధాంతానికి అత్యంత అగ్రగణ్య ప్రతినిధీ, రెండవ ఇంటర్నేషనల్‌లో ప్రముఖ ప్రామాణికుడూ అయిన కౌట్స్కీ ఆరితేరిన కపటిగానూ, మార్క్సిజంను సానివృత్తికి దించే కళలో నిష్ణాతుడుగానూ వెల్లడి చేసుకున్నాడు. పది లక్షల సభ్యత్వం గల జర్మన్ పార్టీలో యే మాత్రమైనా నిజాయితీగా, వర్గచైతన్యవంతంగా, విప్లవకరంగా వున్న సభ్యు లందరూ స్యూడెకుమ్‌లచేతా, షైడెమన్‌లచేతా అంత తీవ్రంగా సమర్థించబడే యీ రకం "ప్రామాణికు"నికి ఆగ్రహంతో పెడమొగమైనారు.

కార్మికవర్గ జనాలు — యెవరి నాయకులలో బహుశా పదింట తొమ్మిది వంతులమంది బూర్జువావర్గ పక్షానికి పోయినారో వాళ్లు — జాతీయ దురహంకారపు ఉప్పెన మధ్య, మార్షల్ చట్టంయొక్క, మిలిటరీ సెన్సర్షిప్‌యొక్క ఒత్తిడికింద అనైక్యంగా, నిస్పృహయంగా వున్నారు. కానీ, యుద్ధంచేత సృష్టించబడి విస్తరిస్తూ, తీవ్రవౌతూ వున్న వస్తుగత, విప్లవ సన్నివేశం అనివార్యంగా విప్లవ భావాలను సృష్టిస్తున్నది; అది అత్యుత్తమమైన, అత్యంత వర్గచైతన్య పూరితమైన కార్మికుల నందరినీ కాకలు దీరుస్తూ, విజ్ఞాన ప్రబుద్ధం చేస్తున్నది. జనాల మనస్థితిలో హఠాత్తు మార్పు సంభావ్యం మాత్రమే కాక, అంతకంతకూ ప్రాయిక మౌతున్నది, 1905 తొలి భాగంలో "గపోనెడ"[51] సందర్భంగా రష్యాలో కనిపించిన మార్పు లాంటిది; అప్పుడు, కొద్ది మాసాల కాలంలో, ఒకోసారి కొద్ది వారాల కాలంలో, కార్మికవర్గపు విప్లవ అగ్రదళాన్ని అనుసరించే దశ లక్షల సైన్యం వెనుకబడిన కార్మిక జనాలనుండి ఉద్భవించింది. శక్తివంతమైన విప్లవోద్యమం యీ యుద్ధం తర్వాత వెంటనే అభివృద్ధి చెందేదీ, లేక యుద్ధ కాలంలో అభివృద్ధి చెందేదీ, మొదలైనవి మనం చెప్పజాలం; కానీ, యేమైనప్పటికీ, యీ దిశలో చేసే కృషి మాత్రమే సోషలిస్టు కృషి అనే పేరుకు అర్హమౌతుంది. అంతర్యుద్ధ నినాదం యీ కృషిని క్రోడీకరించి, దీనికి సారథ్యం వహించే నినాదం, దాని సొంత ప్రభుత్వానికీ, దాని సొంత బూర్జువా వర్గానికీ వ్యతిరేకంగా కార్మికవర్గం చేసే విప్లవ పోరాటానికి సహాయపడ గోరేవాళ్లను యేకం చేయడానికీ, దృఢపరచడానికీ తోడ్పడే నినాదం.

రష్యాలో, విప్లవ సోషల్ డెమొక్రటిక్ కార్మికవర్గ అంశాలు పెటీబూర్జువా అవకాశవాద అంశాలనుండి పూర్తిగా వేరుపడడాన్ని కార్మికవర్గ ఉద్యమంయొక్క యావత్తు చరిత్రా సిద్ధం చేసింది. ఆ చరిత్రను ఉపేక్షించేవాళ్లు, "ముఠాతత్వాన్ని" ఖండిస్తూ, రష్యాలో

వివిధ రకాల అవకాశవాదంతో జరిగిన అనేక సంవత్సరాల పోరాటపు గతిలో అభివృద్ధి చెందిన కార్మికవర్గ పార్టీ యెలా యేర్పడిందో ఆ నిజమైన ప్రక్రియను అర్థం చేసుకోడానికి తమ్ము తాము అసమర్థులను చేసుకొనేవాళ్లు, ఉద్యమానికి అత్యంత అపకారం చేస్తున్నారు. ప్రస్తుత యుద్ధంలో నిమగ్నమైన "గొప్ప" రాజ్యాలన్నిటిలో, యిటీవల విప్లవాన్ని అనుభవించింది రష్యా ఒక్కటే. ఆ విప్లవంలో కార్మికవర్గం నిర్ణయాత్మక పాత్ర వహించినప్పటికీ, దాని బూర్జువా సారం కార్మికవర్గ ఉద్యమంలోని బూర్జువా, కార్మికవర్గ ధోరణుల మధ్య చీలి కను కలిగించక తప్పలేదు. రష్యన్ సోషల్ డెమొక్రసీ (1883–1894 మధ్య వుండి నట్లు భావజాల ధోరణిగా మాత్రమే కాక) సామూహిక కార్మికవర్గ ఉద్యమంతో లంకించ బడిన సంస్థగా వుండిన సుమారు యిరవై యేండ్ల (1894–1914) కాలంలో, కార్మికవర్గ విప్లవ ధోరణులకూ, పెటీబూర్జువా అవకాశవాద ధోరణులకూ మధ్య పోరాటం జరిగింది. 1894–1902లోని "ఆర్థికవాదం"[52] నిస్సందేహంగా యీ రెండవ రకానికి చెందిన ధోరణి. దాని పలు వాదాలూ, భావజాల లక్షణాలూ – మార్క్సిజంకు "స్ట్రూవిస్టు" వికృతీకరణా, అవకాశవాదాన్ని సమర్థించేటందుకు "జనాల"కు ప్రస్తావనలూ, యింకా అలాంటివి – కౌట్స్కీ, క్యూనొవ్, ప్లెహానొవ్, వగైరాల ప్రస్తుత వెకిలి మార్క్సిజంతో కొట్టవచ్చినట్లు పోలికలు కలిగివున్నాయి. యీనాటి కౌట్స్కీకి సమానమైనవిగా పాత 'రబో చయ మీస్ల్'నూ,[53] 'రబోచెయె దేలొ'నూ[54] సోషల్ డెమొక్రట్ల ప్రస్తుత తరానికి జ్ఞాపకం చేయడం చాలా కృతజ్ఞతార్హమైన కర్తవ్యంగా వుంటుంది.

తరువాతి (1903–1908) దశకు చెందిన "మెన్షివిజం" భావజాలగతంగానూ, సంస్థాగతంగానూ "ఆర్థికవాదానికి" సూటి వారసురాలు. రష్యన్ విప్లవ కాలంలో అది వస్తుగతంగా కార్మికవర్గం ఉదారవాద బూర్జువావర్గంమీద ఆధారపడేటట్లు చేసే యెత్తు గడలను అనుసరించి, పెటీబూర్జువా, అవకాశవాద ధోరణులను వ్యక్తపరచింది. తరువాతి (1908–1914) దశలో మెన్షివిక్ ధోరణియొక్క ప్రధాన ప్రవాహం రద్దువాదాన్ని ఉత్పన్నం చేసినప్పుడు, ఆ ధోరణియొక్క వర్గ ప్రాముఖ్యం యెంత స్పష్టం అయిందంటే, మెన్షివిజంయొక్క ఉత్తమ ప్రతినిధులు "నాష జర్యా" బృందం విధానానికి నిత్యం ఆక్షే పణ తెలుపుతూ వుండినారు. ఆ బృందమే – గత అయిదారేండ్ల కాలంలో కార్మికవర్గపు విప్లవ మార్క్సిస్టు పార్టీకి వ్యతిరేకంగా జనాలలో క్రమపద్ధతిగా పనిచేసిన ఒకేఒక బృందం – 1914–1915 యుద్ధంలో సోషల్ జాతీయ దురహంకారిగా వున్న బృందంగా తేలింది! మరి యిది జరిగింది నిరంకుశత్వం యింకా వున్న దేశంలో, బూర్జువా విప్లవం పరిపూర్తి కాని దేశంలో, ప్రజానీకంలోని నలభైమూడు శాతం నాన్‌రష్యన్ జాతులచేత యేర్పడిన మెజారిటీని పీడించే దేశంలో. పెటీబూర్జువా వర్గంలోని కొన్ని పొరలు, ముఖ్యంగా మేధావులూ, కార్మిక అగ్రవర్ణంలోని తృణప్రాయమైన విభాగమూ, తమ "సొంత" జాతి

యొక్క "గొప్ప రాజ్య"పు అధిక సౌకర్యాలలో భాగం పంచుకోగల "యూరపియన్" రకం అభివృద్ధికి దాని రష్యన్ అనురూపం వుండక తప్పదు.

రష్యాలోని కార్మికవర్గంయొక్కా, కార్మికుల సోషల్ డెమొక్రటిక్ పార్టీయొక్కా చరిత్ర అంతా వాటిని "అంతర్జాతీయవాద" యెత్తుగడలకు సిద్ధం చేసింది, అనగా నిజంగా విప్లవ కరమైన, స్థిరంగా విప్లవకరమైన యెత్తుగడలకు.

---

తా.క. యీ వ్యాసం కూర్చబడిన తర్వాత కౌట్స్కీ, హాసే, బెర్న్‌స్టైన్‌లు సంయుక్తంగా జారీచేసిన ప్రకటన పత్రికల్లో వచ్చింది; వాళ్ల జనాలు వామపక్షానికి తూలుతున్నారని గమనించి, అందువలన వామపక్షంతో "రాజీ చేసుకో"డానికి యిప్పుడు సిద్ధమైనారు — సహజంగానే, స్యూడెకుమ్‌లతో గల "రాజీ"కి భంగకరంగా. నిజమే, వాడ వదిన!

1915 మే ఉత్తరార్ధంలోనూ
జూన్ ప్రథమార్ధంలోనూ రచింపబడింది.

ప్రచురణ సెప్టెంబర్ 1915
'కమ్యూనిస్టు' నం. 1–2, జెనీవా
సంతకం: య న్. లె ని న్

# వివరణలు

[1] అంతర్జాతీయ సోషలిస్టు బ్యూరో — రెండవ ఇంటర్నేషనల్‌యొక్క శాశ్వత కార్య నిర్వాహక సమాచార సంస్థ. 1900లో జరిగిన రెండవ ఇంటర్నేషనల్ పారిస్ మహా సభలో యిది నిర్మింపబడింది. 1905నుండి దానిలో లెనిన్ ఆర్.యస్.డి.యల్.పి. ప్రతినిధిగా వుండినాడు.

ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధం (1914–1918) ప్రారంభమైన తర్వాత యిది సోషల్ జాతీయ దురహంకారుల చేతిలో కీలుబొమ్మ అయింది. పుట 3.

[2] బుంద్ — "లిథువేనియా, పోలండు, రష్యాల అఖిల యూదు కార్మికుల సంఘం." యిది 1897లో స్థాపించబడింది. రష్యా పశ్చిమ ప్రాంతాలలో యూదులుగా వుండిన చేతిపనివాళ్లను యిది అత్యధికంగా సమైక్యపరిచింది. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో దాని సభ్యులు సోషల్ జాతీయ దురహంకార వైఖరి అవలంబించినారు.

'విదేశాలలో బుంద్ సంఘంయొక్క సమాచార పత్రిక' 1911 జూన్‌నుండి 1916 జూన్‌దాకా జెనీవాలో ప్రచురింపబడింది. మొత్తం 11 సంచికలు వెలువడినాయి. పుట 3.

[3] ష్టుట్‌గార్ట్‌లో అంతర్జాతీయ సోషలిస్టు మహాసభ (రెండవ ఇంటర్నేషనల్‌యొక్క యేడవ మహాసభ) 1907 ఆగస్టు 18నుండి 24వరకు జరిగింది.

ప్లీనరీ సమావేశాలకు తీర్మానాలు తయారు చేసే మహాసభ కమిషన్లలో ప్రధానంగా పని సాంద్రీకరింపబడింది. చర్చనీయాంశాలలోని 'సైనికతత్వమూ, అంతర్జాతీయ ఘర్షణలూ' అనే ప్రధాన సమస్యతో వ్యవహరించిన కమిషన్‌యొక్క కృషిలో లెనిన్ పాల్గొన్నాడు. బేబెల్ చిత్తు తీర్మానంమీద జరిగిన చర్చలో లెనిన్ సూచించిన సవరణలకు పోలిష్ సోషల్ డెమోక్రట్ల ప్రతినిధుల అండ లభించింది; అవి తీర్మానానికి విప్లవ మార్క్సిస్టు తత్వం కలిగించినాయి. ఆ తీర్మానంలో యీ మౌలిక ప్రతిపాదన వుండింది:

"యుద్ధం ప్రారంభమైతే, వాళ్లు (వివిధ దేశాల కార్మికవర్గమూ, దాని పార్లమెంటరీ ప్రతినిధులూ – సం.) జనాలను కదిలించడానికీ, పెట్టుబడిదారీ వర్గ పెత్తనంయొక్క పతనాన్ని త్వరపరచడానికీ, యుద్ధం ఉత్పన్నం చేసే ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని సకల విధాలా వినియోగించుకోవాలి." ('ప్రొలెతారియ్,' నం. 17, అక్టోబర్ 20, 1907, పుట 6).

'సైనికతత్వమూ; అంతర్జాతీయ ఘర్షణలూ' మీద తీర్మానం ఆమోదింపబడడం అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమంలో అవకాశవాద పక్షంమీద విప్లవ పక్షం సాధించిన ప్రముఖ విజయం.

బాసెల్ మహాసభ – 1912 నవంబర్ 24, 25న బాసెల్లో జరిగిన అసాధారణ అంతర్జాతీయ సోషలిస్టు మహాసభ. పెరుగుతున్న సామ్రాజ్యవాద యుద్ధ ప్రమాదంతో, మొదటి బాల్కన్ యుద్ధ ప్రారంభం తర్వాత మరీ తీవ్రమైనట్టిదానితో, పోరాడే సమస్యను చర్చించేందుకు ఆ మహాసభ జరుపబడింది.

నవంబర్ 25న మహాసభ యుద్ధంమీద ఒక ప్రణాళికను యేకగ్రీవంగా ఆమోదించింది. ఆ ప్రణాళిక పెరుగుతున్న యుద్ధ ప్రమాదం గురించి ప్రజలకు హెచ్చరిక చేసి, దాని దురాక్రమణశీల లక్ష్యాలను బట్టబయలు చేసి, యుద్ధానికి వ్యతిరేకంగా చురుకుగా పోరాడాలని సోషలిస్టు లందరికీ విజ్ఞప్తి చేసింది. సామ్రాజ్యవాద యుద్ధం మొదలైతే, సోషలిస్టులు సోషలిస్టు విప్లవం కొరకు పోరాటాన్ని ముందుకు తీసుకపోడానికి యుద్ధ జనిత ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని వినియోగించుకోవాలని ఆ ప్రణాళిక చెప్పింది. పుట 3.

4 సామ్రాజ్యవాద సమస్యమీదా, యుద్ధంపట్ల సోషలిస్టుల వైఖరిమీదా జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీయొక్క హెమ్నిత్స్ మహాసభ చేసిన తీర్మానానికి ప్రస్తావన. 1912 సెప్టెంబర్ 20న చేసిన యీ తీర్మానం సామ్రాజ్యవాద విధానాన్ని ఖండించి, శాంతి కొరకు చేసే పోరాటంయొక్క ప్రాముఖ్యాన్ని నొక్కిచెప్పింది. పుట 4.

5 'నాషె స్లోవొ' ('మన వాణి') – మెన్షివిక్ దినపత్రిక; 1915 జనవరినుండి 1916 సెప్టెంబర్‌వరకు పారిస్‌లో ప్రచురింపబడింది. పుట 5.

6 రద్దువాదులు – 1905–1907 విప్లవం ఓడిపోయిన తర్వాత యేర్పడిన ప్రగతి వ్యతిరేక కాలంలో ఆర్.యస్.డి.యల్.పి.యొక్క మెన్షివిక్ విభాగంలో అవకాశవాద

ధోరణిని బలపరిచినవాళ్లు. కార్మికవర్గంయొక్క విప్లవకర రహస్య పార్టీని రద్దుచేసి, దాని స్థానంలో, జారిజంకింద చట్టబద్ధంగా పనిచేసే అవకాశవాద పార్టీని పెట్టాలని వాళ్లు పట్టుబట్టినారు. 1912 జనవరిలో జరిగిన ఆర్.యస్.డి.యల్.పి.యొక్క ప్రాగ్ కాన్ఫరెన్సు వాళ్లను పార్టీనుండి బహిష్కరించింది. పుట 6.

7 'ఇంటర్నేషనల్' (*Die Internationale*) — రోజా లుక్సెంబుర్గ్, ఫ్రాన్జ్ మేరింగ్ స్థాపించిన పత్రిక. దాని మొదటి సంచిక 1915 ఏప్రిల్‌లో వెలువడింది. జర్మనీలో జరిగిన 1918 నవంబర్ విప్లవం తరువాత దాని ప్రచురణ పునరుద్ధరించబడింది. పుట 7.

8 ట్రైపుల్ ఆంటాంట్ — 1907లో జర్మనీ, ఆస్ట్రియా - హంగరీ, ఇటలీల సామ్రాజ్యవాద కూటమి అయిన 'ట్రైపుల్ అలయన్స్'కు వ్యతిరేకంగా యేర్పడిన బ్రిటన్, ఫ్రాన్స్, జారిస్టు రష్యాల సామ్రాజ్యవాద కూటమి. పుట 7.

9 స్ట్రూవిజం — మార్క్సిజంయొక్క ఉదారవాద బూర్జువా వికృత రూపం. రష్యాలో "చట్టబద్ధ మార్క్సిజా"నికి ప్రధాన వ్యాఖ్యాత అయిన పి. బి. స్ట్రూవె పేరు దీనికి పెట్టబడింది. (స్ట్రూవిజం గురించి యీ పుస్తకంలో పుట 19 చూడండి). పుట 9.

10 *Die Neue Zeit* ('నూతన కాలం') — జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ సిద్ధాంత పత్రిక; 1883నుండి 1923దాకా ష్టుట్‌గార్ట్‌లో ప్రచురింపబడింది. పుట 11.

11 'సోత్సియాల్ డెమొక్రట్' — ఒక రహస్య వార్తాపత్రిక 1908 ఫిబ్రవరినుండి 1917 జనవరివరకు ప్రచురింపబడిన ఆర్.యస్.డి.యల్.పి. కేంద్ర పత్రిక. మొత్తం 58 సంచికలు వెలువడినాయి. మొదటి సంచిక రష్యాలో వెలువడింది, తదనంతర సంచికలు విదేశాలలో, మొదట పారిస్‌లోనూ, తరువాత జెనీవాలోనూ, వెలువడినాయి. 1911 డిసెంబర్‌నుండి పత్రికకు లెనిన్ సంపాదకత్వం వహించినాడు. 80కి పైగా లెనిన్ వ్యాసాలూ, యితర రచనలూ దీనిలో ప్రచురింపబడినాయి. పుట 12.

12 'గోలొస్' ('వాణి') — ఒక మెన్షివిక్ దినపత్రిక; 1914 సెప్టెంబర్‌నుండి 1915 జనవరివరకు పారిస్‌లో ప్రచురింపబడింది. పుట 13.

13 ట్రైపుల్ అలయన్స్ — జర్మనీ, ఆస్ట్రియా - హంగరీ, ఇటలీల సామ్రాజ్యవాద కూటమి, 1879కీ, 1882కూ మధ్య యేర్పడింది. పుట 15.

14 'జీజ్న్' ('జీవితం') — మొదట పారిస్‌లోనూ, తరువాత జెనీవాలోనూ 1915 మార్చి నుండి 1916 జనవరిదాకా ప్రచురింపబడిన సోషలిస్టు రివల్యూషనరీల వార్తాపత్రిక. పుట 17.

15 'ఎకనమిస్ట్' (*The Economist*) — ఆర్థిక, రాజకీయ సమస్యలమీద బ్రిటిష్ వారపత్రిక; బడా పారిశ్రామిక బూర్జువావర్గంయొక్క పత్రిక; 1843నుండి లండన్‌లో వెలువడుతూ వుంది. పుట 25.

16 "గుల్లలో జీవించిన మనిషి" — రష్యన్ రచయిత చేహొవ్ రాసిన యిదే పేరు గల కథలోని ప్రధాన పాత్ర; కొత్తదనానికీ, చొరవకూ భయపడే సంకుచిత అల్పబుద్ధి. పుట 25.

17 యీ ఉల్లేఖన గ్యోతే రచన. పుట 29.

18 స్టేట్ దూమను (పార్లమెంటును) నెలకొల్పుతూ జారు ప్రకటించిన ప్రణాళికకూ, దూమ యెన్నికల నిబంధనలకూ యిది ప్రస్తావన. అవి 1905 ఆగస్టు 6 (19)న ప్రచురింపబడినాయి. యెన్నికల చట్టాన్ని రూపొందించిన ఆంతరంగిక వ్యవహారాల మంత్రి ఎ. జి. బులీగిన్ పేరు దూమకు పెట్టబడింది.

యీ చట్టం ప్రకారం ప్రజానీకంలో మెజారిటీకి వోటు హక్కు లేదు, అసలు దూమే కేవలం సలహా సంఘంగా ఉద్దేశింపబడింది. బులీగిన్ దూమ యెన్నడూ సమావేశం కాలేదు, విప్లవ విజృంభణలో అది కొట్టుకపోయింది. పుట 31.

19 పాన్‌స్లావిజం — ప్రగతివ్యతిరేకమైన రాజకీయ ధోరణి. జారిస్టు రష్యా ఆధిపత్యంకింద స్లావ్ దేశాల యేకీకరణ దీని కార్యక్రమం. స్లావ్‌లు టర్కిష్, ఆస్ట్రో-హంగేరియన్

పెత్తనంనుండి విమోచన కొరకు చేసే పోరాటాన్ని యిది తన లక్ష్య సాధనకు వినియో గించుకోవచ్చునని అనుకుంది. పుట 32.

20 1915 ఫిబ్రవరి 27కూ, మార్చి 4కూ మధ్య బెర్న్‌లో జరిగిన విదేశ ఆర్.యస్.డి. యల్.పి. బృందాల కాన్ఫరెన్సుకు ప్రస్తావన. యీ కాన్ఫరెన్సు లెనిన్ చొరవమీద సమా వేశపరచబడి, యుద్ధకాలంలో అఖిల రష్యా కాన్ఫరెన్సును సమావేశపరచడం అసాధ్య మైనందున, సాధారణ బోల్షెవిక్ పార్టీ కాన్ఫరెన్సుయొక్క ప్రాముఖ్యాన్ని కలిగి వుండింది. యీ కాన్ఫరెన్సుకు పారిస్, జూరిహ్, జెనీవా, బెర్న్, లాసాన్ బోల్షెవిక్ శాఖలనుండీ, బోజే బృందంనుండీ ప్రతినిధులు వచ్చినారు. కేంద్ర కమిటీకీ, కేంద్ర పత్రిక ('సోత్సియాల్ డెమోక్రట్')కూ లెనిన్ ప్రాతినిధ్యం వహించినాడు. ఆయన కాన్ఫరెన్సు పనికి సారథ్యం వహించి, కార్యక్రమంలోని ప్రధాన విషయం అయిన 'యుద్ధమూ, పార్టీ కర్తవ్యాలూ' మీద మాట్లాడినాడు. కాన్ఫరెన్సులో యుద్ధంమీద ఆమోదింపబడిన తీర్మానాలు లెనిన్ చేత రచింపబడినాయి. పుట 33.

21 జోరేసిస్టులు – మార్క్సిజంలోని ప్రధాన సూత్రాలను సవరించి, కార్మికవర్గానికీ, బూర్జు వావర్గానికీ మధ్య వర్గ సహకారాన్ని బోధించిన ఫ్రెంచి సోషలిస్టు జాన్ జోరేస్ అను చరులు. 1902లో వాళ్ళు ఫ్రెంచి సోషలిస్టు పార్టీని నిర్మించినారు; అది సంస్కర ణవాద విధానాన్ని అనుసరించింది. 1905లో అది జూల్ గెడ్ నాయకత్వంకింద వుండిన ఫ్రాన్సు సోషలిస్టు పార్టీతో యేకమై, ఫ్రెంచి సోషలిస్టు పార్టీగా యేర్పడింది.

ఫ్రెంచి సోషలిస్టు పార్టీ నాయకత్వంలో ప్రాబల్యం గలిగిన జోరేసిస్టులు ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సామ్రాజ్యవాద యుద్ధాన్నీ, సోషల్ జాతీయ దురహంకారవాదాన్నీ బాహాటంగా బలపరచినారు. పుట 37.

22 మెన్షివిక్కులు – రష్యన్ సోషల్ డెమోక్రసీలో పెటీబూర్జువా, అవకాశవాద ధోరణిని బలపరిచినవాళ్ళు, కార్మికవర్గంమీద పడే బూర్జువా ప్రభావానికి వాహనాలు. 1903 ఆగస్టులో జరిగిన ఆర్.యస్.డి.యల్.పి. రెండవ మహాసభలో, మహాసభ అంతంలో కేంద్ర పార్టీ సంస్థలకు యెన్నికలు జరిగినప్పుడు, వాళ్ళు అల్పసంఖ్యాకులుగా వుండినారు, లెనిన్ నాయకత్వాన విప్లవ సోషల్ డెమోక్రట్లు మెజారిటీ సంపాయించినారు. అప్పటినుండి వాళ్లకు మెన్షివిక్కులు అనే పేరు వచ్చింది. (రష్యన్ భాషలో "మెన్షిన్‌స్త్వో" అంటే

మైనారిటీ, లేక అల్పసంఖ్యాకత్వం; "బోల్షిన్స్త్వ్" అంటే మెజారిటీ, లేక అధికసంఖ్యాకత్వం).

ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో మెన్షివిక్కులు, రెండవ ఇంటర్నేషనల్‌లోని అవకాశవాద పార్టీ లన్నిటిలాగే, సోషల్ జాతీయ దురహంకార విధానం అవలంబించినారు. 1917 ఫిబ్రవరి బూర్జువా ప్రజాతంత్ర విప్లవం తర్వాత వీళ్లు బూర్జువా తాత్కాలిక ప్రభుత్వంలో చేరి, దాని సామ్రాజ్యవాద విధానాన్ని బలపరిచినారు. అక్టోబర్ సోషలిస్టు విప్లవ విజయం తర్వాత వీళ్లు విప్లవప్రతిఘాత బూర్జువావర్గంతోనూ, భూస్వాములతోనూ కలిసి, సోవియట్ ప్రజలకు వ్యతిరేకంగా పోరాడినారు.

పుట 37.

23 గెడిస్టు ధోరణి – 19వ శతాబ్ది అంతంలో, 20వ శతాబ్ది ప్రారంభంలో ఫ్రెంచి సోషలిస్టు ఉద్యమంలో జూల్ గెడ్ నాయకత్వంకింద వుండిన విప్లవ మార్క్సిస్టు ధోరణి. 1901లో, విప్లవ వర్గ పోరాటాన్ని బలపరచేవాళ్లు గెడ్ నాయకత్వంకింద ఫ్రాన్సు సోషలిస్టు పార్టీని నిర్మించినారు. 1905లో గెడిస్టులు సంస్కరణవాద ఫ్రెంచి సోషలిస్టు పార్టీలో చేరి, దానిలో సెంట్రిస్టులుగా వుండినారు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధ సంవత్సరాలలో (1914–1918) వాళ్లు సోషల్ జాతీయ దురహంకారులను బలపరచినారు. గెడ్ సామ్రాజ్యవాదపు ఫ్రెంచి ప్రభుత్వంలో చేరినాడు. పుట 37.

24 'సోషలిజం' (*Le Socialisme*) – 1907నుండి 1914 జూన్‌దాకా పారిస్‌లో ప్రచురింపబడిన పత్రిక. ఫ్రెంచి సోషలిస్టు జూల్ గెడ్ దాని సంపాదకుడూ, ప్రచురణకర్తా.

పుట 37.

25 మిలెరానిజం – 1899లో ఫ్రాన్సు దేశపు ప్రగతివ్యతిరేక బూర్జువా ప్రభుత్వంలో చేరి, బూర్జువావర్గం తన విధానాన్ని నిర్వహించడానికి తోడ్పడిన ఫ్రెంచి సోషలిస్టు మిలెరాన్ పేరును బట్టి యేర్పడిన అవకాశవాద ధోరణి.

యీ సమస్య 1900లో రెండవ ఇంటర్నేషనల్‌యొక్క పారిస్ మహాసభలో చర్చింపబడింది. సోషలిస్టులు బూర్జువా ప్రభుత్వంలో చేరడాన్ని ఖండిస్తూ, అయినా "అసాధారణ" పరిస్థితులలో చేరవచ్చునని కౌట్స్కీ ప్రతిపాదించిన రాజీ ధోరణి తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. ఫ్రెంచి సోషలిస్టులు ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధ కాలంలో తాము సామ్రాజ్యవాద ప్రభుత్వంలో చేరడాన్ని సమర్థించుకోడానికి యీ మినహాయింపును వినియోగించుకున్నారు. పుట 37.

26 బెర్న్‌స్టైనిజం – అంతర్జాతీయ సోషల్ డెమోక్రటిక్ ఉద్యమంలో మార్క్సిజంకు వ్యతిరేకమైన, అవకాశవాద ధోరణి. యిది 19వ శతాబ్ది అంతంలో జర్మనీలో ఉద్భవించి, ఎడువార్డ్ బెర్న్‌స్టైన్ అనే జర్మన్ సోషల్ డెమోక్రట్‌ను బట్టి యీ పేరు పొందింది. బెర్న్‌స్టైన్ విప్లవాత్మకమైన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని బూర్జువా ఉదార వాద తత్వంలో సవరించ బూనుకున్నాడు. పుట 37.

27 *Vorwärts* ('ముందుకు') – జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ కేంద్ర దినపత్రిక; బెర్లిన్‌లో 1891నుండి 1933దాకా ప్రచురింపబడింది. పుట 40.

28 లెనిన్ ప్రస్తావిస్తున్నది A. Sartorius von Waltershausen *Das Volkswirtschaftliche System der Kapitalanlage im Auslande*, Berlin, 1907 (సార్టోరియుస్ ఫన్ వాల్టెర్‌హౌసెన్ 'విదేశాలలోని పెట్టుబడుల ఆర్థిక వ్యవస్థ,' బెర్లిన్, 1907) అనే పుస్తకం. పుట 42.

29 Ruedorfer (Riezler, K.), *Grundzüge der Weltpolitik in der Gegenwart* (ర్యుడోర్‌ఫెర్ 'ప్రస్తుత యుగంలో ప్రపంచ రాజకీయాల విలక్షణతలు') అనే గ్రంథాన్ని లెనిన్ ప్రస్తావిస్తున్నాడు. అది 1913లో బెర్లిన్‌లో ప్రచురింపబడింది. పుట 42.

30 *Sozialistische Monatshefte* ('సోషలిస్టు మాసపత్రిక') – జర్మన్ అవకాశ వాదుల ప్రధాన పత్రిక, అంతర్జాతీయ రివిజనిజంయొక్క పత్రిక, 1897నుండి 1933వరకు బెర్లిన్‌లో ప్రచురింపబడింది. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) యిది సోషల్ జాతీయ దురహంకార స్థావరం తీసుకుంది. పుట 44.

31 సోషల్ డెమోక్రటిక్ పార్టీ, యితర సోషలిస్టు బృందాలూ సమ్మేళవ చెందిన ఫలితంగా, 1911లో, మాంచెస్టర్‌లో బ్రిటిష్ సోషలిస్టు పార్టీ (*British Socialist Party*) స్థాపించబడింది. అది మార్క్సిస్టు తత్వంలో ప్రచారం సాగించింది; లెనిన్ మాటల్లో చెప్పాలంటే, "అది అవకాశవాద పార్టీ కాదు, నిజంగా లిబరల్స్‌నుండి స్వతంత్రమైనది." కానీ, దాని స్వల్ప సభ్యత్వమూ, జనాలతో దుర్బల సంబంధాలూ దానికి పిడివాద స్వభావం కలిగించినాయి.

ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918), గల్లహెర్, ఇంక్పిన్, మక్లీన్, రోట్‌ష్టెయిన్, తదితరులు ప్రాతినిధ్యం వహించిన అంతర్జాతీయవాద పక్షానికీ, హైండ్‌మన్ నాయకత్వాన వున్న సోషల్ జాతీయ దురహంకార పక్షానికీ తీవ్రమైన పోరాటం సాగింది. అంతర్జాతీయవాద పక్షంలో సూత్రబద్ధత లేనివాళ్లు వుండినారు; వాళ్లు అనేక సమస్యలమీద సెంట్రిస్టు వైఖరి అవలంబించినారు. 1916 ఫిబ్రవరిలో యీ పార్టీ సభ్యులు కొందరు *The Call* ('పిలుపు') అనే వారా పత్రికను ప్రచురించడం ప్రారంభించినారు. అంతర్జాతీయవాదులను సంఘటితపరచడంలో యిది ముఖ్యమైన పాత్ర వహించింది. 1916 ఏప్రిల్‌లో, సాల్‌ఫర్డ్‌లో జరిగిన బి.యస్.పి. వార్షిక కాన్ఫరెన్సు హెండ్‌మన్, అతని అనుచరులూ అవలంబించిన సోషల్ జాతీయ దురహంకార స్థావరాన్ని ఖండించింది. ఆ పిమ్మట వాళ్లు పార్టీని వదలిపెట్టినారు. కమ్యూనిస్టు ఐక్యతా బృందంతో కలిసి, బ్రిటిష్ సోషలిస్టు పార్టీ 1920లో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ స్థాపనలో పెద్ద పాత్ర వహించింది. పుట 44.

32 లేబర్ పార్టీ (*Labour Party*) – పార్లమెంటులో స్వతంత్ర కార్మిక ప్రాతినిధ్యం సంపాదించడానికి ట్రేడ్‌యూనియన్లూ, సోషలిస్టు సంస్థలూ, బృందాలూ కలిసి యేర్పడిన ఫెడరేషన్‌గా 1900లో స్థాపించబడింది. దీనికి కార్మిక ప్రాతినిధ్యపు కమిటీ అని పేరు పెట్టబడింది. యీ కమిటీకి 1906లో లేబర్ పార్టీ అని పేరు మార్చబడింది. మొదట కార్మికవర్గ నిర్మాణం కలిగి వుండిన యీ పార్టీ, తరువాత పెటీబూర్జువా అంశాలతో ఉబికి, సిద్ధాంతంలోనూ, యెత్తుగడలలోనూ అవకాశవాద సంస్థ అయింది. యిది పుట్టినప్పటినుండి దీని నాయకులు బూర్జువావర్గంతో వర్గ సహకారం చేసే విధానం అవలంబించినారు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) దీని నాయకులు సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినారు.

పుట 44.

33 ఫేబియన్లు – ఫేబియన్ సొసైటీ సభ్యులు. యిది 1884లో బ్రిటన్‌లో స్థాపించబడిన ఒక సంస్కరణవాద సంస్థ. క్రీ. పూ. 3వ శతాబ్దిలో హనిబాల్‌తో నిర్ణయాత్మక యుద్ధాలు పరిహరించే యుద్ధతంత్రం అవలంబించినందున "కాలహరి" అనే పేరు వచ్చిన రోమన్ జనరల్ ఫేబియస్ మాక్సిమస్‌ద్వారా ఆ సంస్థ కీ పేరు వచ్చింది. ఫేబియన్లు కార్మిక వర్గ వర్గ పోరాటమూ, సోషలిస్టు విప్లవమూ అనవసరమనీ, చిన్న సంస్కరణలద్వారానూ, సమాజంలో క్రమక్రమమైన మార్పులద్వారానూ పెట్టుబడిదారీ వ్యవస్థనుండి సోషలిజంకు పరివర్తన సాధించవచ్చుననీ వాదించినారు. లెనిన్ ఫేబియనిజంను

''మహా అవకాశవాద ధోరణి'' అని వర్ణించినాడు. 1900లో ఫేబియన్ సొసైటీ లేబర్ పార్టీలో భాగమైంది, దాని సిద్ధాంతం లేబర్ పార్టీ సిద్ధాంతపు భావజాల మూలాలలో ఒకటి అయింది.

ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) ఫేబియన్లు సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినారు. పుట 44.

34 గ్రేట్ బ్రిటన్‌లోని ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (Independent Labour Party) – 1893లో, సమ్మె పోరాటం పునరుద్ధరింపబడి, బ్రిటిష్ కార్మికవర్గం బూర్జువా పార్టీలమీద ఆధారపడకుండా వుండడానికి ఉద్యమం పెరిగిన కాలంలో స్థాపించిన సంస్కరణవాద సంస్థ. జేమ్స్ కేర్ హార్డీ పార్టీకి నాయకుడుగా వుండినాడు.

మొదటినుండి యీ పార్టీ బూర్జువా సంస్కరణవాద విధానాన్ని అనుసరిస్తూ, పార్లమెంటరీ పోరాటంమీదా, లిబరల్ పార్టీతో ఒప్పందాలమీదా కేంద్రీకరించింది. ప్రథమ ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తర్వాత యీ పార్టీ యుద్ధానికి వ్యతిరేకంగా ఒక ప్రణాళికను జారీచేసింది, కానీ తర్వాత త్వరలో సోషల్ జాతీయ దురహంకార స్థావరాలు స్వీకరించింది. పుట 44.

35 *The Daily Herald* ('డెయ్‌లీ హెరాల్డ్') – 1912 ఏప్రిల్‌నుండి లండన్‌లో ప్రచురింపబడిన బ్రిటిష్ సోషలిస్టు పార్టీ దినపత్రిక; 1922నుండి లేబర్ పార్టీ పత్రిక. పుట 44.

36 *The Daily Citizen* ('డెయ్‌లీ సిటిజన్') – లేబర్ పార్టీ, ఫేబియన్లూ, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ కలిసి యేర్పడిన అవకాశవాద బ్లాకుయొక్క వార్తాపత్రిక; 1912 నుండి 1915దాకా లండన్‌లోనూ, మాంచెస్టర్‌లోనూ ప్రచురింపబడింది.

పుట 44.

37 'నాష జర్యా' ('మన ఉషస్సు') – మెన్షివిక్ రద్దువాదుల చట్టబద్ధ మాసపత్రిక; 1910నుండి 1914వరకు పీటర్స్‌బుర్గ్‌లో ప్రచురింపబడింది. రష్యాలోని రద్దువాదులకు అది సమీకరణ కేంద్రంగా ఉపయోగపడింది. పుట 44.

38 ''ప్రావ్దిజం'' – అంటే బోల్షెవిజం. బోల్షెవిక్ వార్తాపత్రిక 'ప్రావ్ద'ను బట్టి వచ్చిన పేరు.

'ప్రావ్దా' – చట్టబద్ధ బోల్షెవిక్ దినపత్రిక. మొదటి సంచిక పీటర్స్‌బుర్గ్‌లో 1912 ఏప్రిల్ 22 (మే 5)న అచ్చయింది.

లెనిన్ దానికి సిద్ధాంత నాయకత్వం వహించి, దాదాపు ప్రతి దినమూ వ్యాసాలు రాసి, సంపాదకవర్గానికి సూచనలు యిచ్చి, దాని సమరశీల, విప్లవ తత్వాన్ని నిలబెట్టినాడు.

పార్టీయొక్క వ్యవస్థీకరణ పనిలో పెద్ద భాగాన్ని 'ప్రావ్దా' సంపాదకవర్గం నిర్వహించింది.

'ప్రావ్దా' నిత్యం పోలీసు హింసకు గురి అయింది. జారిస్టు ప్రభుత్వం దానిని 8 సార్లు నిషేధించింది; కానీ అది కొత్త పేర్లతో వెలువడేది. మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభం ముందు, 1914 జూలై 8(21)న, అది మూసివేయబడింది.

1917 ఫిబ్రవరినాటి బూర్జువా ప్రజాతంత్ర విప్లవం తర్వాత మాత్రమే దాని ప్రచురణ పునరుద్ధరింపబడింది. 1917 మార్చి 5(18)న అది ఆర్.యస్.డి.యల్.పి. కేంద్ర పత్రికగా వెలువడడం ప్రారంభమైంది. 1917 జూలై – అక్టోబర్‌లలో విప్లవ ప్రతీఘాత బూర్జువా తాత్కాలిక ప్రభుత్వంచేత హింసించబడిన 'ప్రావ్దా' మళ్లీ మళ్లీ తన పేరు మార్చుకోవలసి వుండింది. వరుసగా 'లిస్తోక్ ప్రావ్ది,' 'ప్రొలెతారియ్,' 'రబోచియ్,' 'రబోచియ్ పూత్' అనే పేర్లతో వెలువడింది. అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ విజయం తర్వాత, 1917 అక్టోబర్ 27 (నవంబర్ 9) నుండి 'ప్రావ్దా' తన మొదటి పేరుతో ప్రచురించబడింది. పుట 44.

39 యిది ఆర్.యస్.డి.యల్.పి.యొక్క ఆరవ (ప్రాగ్) అఖిల రష్యా కాన్ఫరెన్సుకు ప్రస్తావన. అది 1912 జనవరి 5–17 (18–30)న ప్రాగ్‌లో జరిగింది. వాస్తవంలో ప్రాగ్ కాన్ఫరెన్సు పార్టీ మహాసభ పాత్ర వహించింది.

పార్టీ కేంద్ర పత్రికయొక్క సంపాదక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన లెనిన్ యీ కాన్ఫరెన్సు కృషికి దర్శకత్వం వహించినాడు.

కొత్త తరహా పార్టీ అయిన బోల్షెవిక్ పార్టీని నిర్మించడంలోనూ, దాని ఐక్యతను దృఢపరచడంలోనూ ఆర్.యస్.డి.యల్.పి.యొక్క ప్రాగ్ కాన్ఫరెన్సు అసాధారణమైన పాత్ర నిర్వహించింది. మెన్షివిక్కులమీద బోల్షెవిక్కులు పోరాటం సాగించిన దశ కంతటికీ సారాంశం యీ కాన్ఫరెన్సు. యిది మెన్షివిక్ రద్దువాదులను పార్టీనుండి తరిమివేసి, బోల్షెవిక్కుల విజయాన్ని దృఢపరిచింది. నూతన విప్లవ వెల్లువయొక్క పరిస్థితులలో కాన్ఫరెన్సు పార్టీ విధానాన్నీ, యెత్తుగడలనూ నిర్వచించింది.

ప్రాగ్ కాన్ఫరెన్సు అపారమైన అంతర్జాతీయ ప్రాముఖ్యం కలిగి వుండింది. యిది అవకాశవాదులతో సంస్థాగతంగా సంపూర్ణమైన తెగతెంపులు చేసుకొని, రెండవ ఇంట

ర్నేషనల్‌కు చెందిన పార్టీలలోని విప్లవకర అంశాలకు ఒక ఆదర్శం నెలకొల్పింది, అవకాశవాదంతో నిర్ణయాత్మక పోరాటం చేసే విషయంలో. పుట 45.

40 "తెస్న్యాకీ" – బల్గేరియన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీలోని విప్లవ ధోరణి. అది 1903లో ఆ పార్టీనుండి విడిపోయి, స్వతంత్రమైన బల్గేరియన్ కార్మిక సోషల్ డెమోక్రటిక్ పార్టీని యేర్పరచింది. 1914–1918లలో "తెస్న్యాకీ" సామ్రాజ్యవాద యుద్ధాన్ని వ్యతిరేకించినారు. 1919లో వాళ్లు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లో చేరి, బల్గేరియా కమ్యూనిస్టు పార్టీని స్థాపించినారు. పుట 45.

41 'నోవా వ్రేమె' ('నూతన కాలం') – శాస్త్ర, సిద్ధాంత పత్రిక, బల్గేరియన్ సోషల్ డెమోక్రసీలోని విప్లవ పక్షం ("తెస్న్యాకీ")యొక్క పత్రిక; 1897లో దీమ్రితీ బ్లగోయెవ్‌చేత స్థాపించబడింది; 1916 ఫిబ్రవరిదాకా వెలువడింది. దాని ప్రచురణ 1919లో పునఃప్రారంభించబడింది. 1923లో పత్రిక ప్రగతివ్యతిరేక బల్గేరియన్ ప్రభుత్వంచేత అణచివేయబడింది. 1947నుండి అది మళ్లీ బల్గేరియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీయొక్క సిద్ధాంత మాసపత్రికగా వెలువడసాగింది. పుట 45.

42 *Volksrecht* ('ప్రజా హక్కు') – 1898నుండి జూరిచ్‌లో ప్రచురింపబడే స్విస్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ దినపత్రిక. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) అది వామపక్ష సోషల్ డెమోక్రట్ల వ్యాసాలు ప్రకటించింది. పుట 45.

43 *Berner Tagwacht* ('బెర్న్ కావలివాడు') – 1893నుండి బెర్న్‌లో ప్రచురింపబడే స్విస్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ పత్రిక. పుట 45.

44 *L'Humanité* ('మానవాళి') – ఫ్రెంచి సోషలిస్టు పార్టీ పత్రికగా 1904లో జి. జోరేస్‌చేత స్థాపించబడిన దినపత్రిక. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) యిది పార్టీలోని అతివాద దక్షిణ పక్షం చేతుల్లో వుండి, సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించింది.

టూర్‌లో జరిగిన (1920 డిసెంబర్) మహాసభలో సోషలిస్టు పార్టీలో చీలిక వచ్చి, ఫ్రాన్సు కమ్యూనిస్టు పార్టీ ఉద్భవించిన వెంటనే, యిది కమ్యూనిస్టు పార్టీ పత్రిక

అయింది. యీ నాటికీ యిది కమ్యూనిస్టు పార్టీ కేంద్ర పత్రికగా ప్రచురింపబడుతున్నది.
పుట 45.

45 హెరొస్ట్రాటస్ – చిన్న ఆసియాలోని పురాతన ఎఫెస్‌కు చెందిన ఒక మనిషి. పురాణాల ప్రకారం యితను తన పేరు విస్మృతం కాకుండా చేసేందుకు "ప్రపంచపు యేడు వింత"లలో ఒకటిగా పరిగణింపబడిన ఎఫెస్‌కు చెందిన ఆర్టిమిడిస్ దేవళానికి అగ్గి పెట్టినాడు. నేరంతో సహా, యే మార్గంతోనైనా తనకు కీర్తి రావాలని ప్రయత్నించే వ్యక్తికి హెరొస్ట్రాటస్ పేరు చిహ్నం. పుట 46.

46 బ్రసెల్స్ కూటమి (జూలై 3వ కూటమి) – ఆర్.యస్.డి.యల్.పి.లో ఐక్యతను పునరుద్ధరించే అవకాశం గురించి అభిప్రాయాల మార్పిడి కోసం అంతర్జాతీయ సోషలిస్టు బ్యూరో కార్యనిర్వాహక వర్గం సమావేశపరచిన 1914 జూలై 16–18 నాటి బ్రసెల్స్ "ఐక్యతా" కాన్ఫరెన్సు కాలంలో యేర్పడింది. కాన్ఫరెన్సుకు వచ్చిన ప్రతినిధులు: ఆర్.యస్.డి.యల్.పి.(బి.) కేంద్ర కమిటీ, ఆర్గనైజింగు కమిటీ (మెన్షివిక్కులు), ప్లెహానొవ్‌కు చెందిన "యెదీంస్త్వొ" ("యేకత్వం") బృందం, "వ్ప్యోర్యొద్" బృందం, బుండ్, లెట్టిష్ ప్రాంతానికి చెందిన సోషల్ డెమొక్రటిక్ పార్టీ, లిథువేనియన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ, పోలిష్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ, పోలిష్ సోషల్ డెమొక్రటిక్ ప్రతిపక్షం, పోలిష్ సోషలిస్టు పార్టీ (వామపక్షీయులు)లకు చెందిన వాళ్లు. కాన్ఫరెన్సుకు చాలా ముందే, బోల్షివిక్కులకు వ్యతిరేకమైన ఉమ్మడి ఆచరణ పంథాను గురించి అంతర్జాతీయ సోషలిస్టు బ్యూరో నాయకులు రద్దువాదులతో అంగీకారానికి వచ్చినారు. కాన్ఫరెన్సు అభిప్రాయాల మార్పిడికి పరిమితం కావలసివుండి నప్పటికీ, విధాయకమైన తీర్మానాలు చేయడానికి ఉద్దేశింపబడ నప్పటికీ, ఆర్.యస్.డి.యల్.పి. ఐక్యతమీద కౌట్స్కీ తీర్మానం వోటుకు పెట్టబడింది. బోల్షివిక్కులూ, లెట్టిష్ సోషల్ డెమొక్రట్లూ వోటింగులో పాల్గొనడానికి నిరాకరించినారు, తీర్మానం మెజారిటీ వోట్లతో ఆమోదింపబడింది. లెనిన్ నాయకత్వంకింద వుండిన బోల్షివిక్కులు కాన్ఫరెన్సు తీర్మానాలకు కట్టుబడడానికి నిరాకరించినారు. వాళ్లు అంతర్జాతీయ కార్మికవర్గం యెదుట "ఐక్యతావాదుల" అసలైన లక్ష్యాలను బట్టబయలు చేసినారు. పుట 46.

47 "Der Hauptfeind steht im eigenem Land!" ('ప్రధాన శత్రువు యింట్లో వున్నాడు!') అనే లీబ్‌క్నెఖ్ట్ ప్రకటనను లెనిన్ ప్రస్తావిస్తున్నాడు. అది 1915 మే

31నాటి *Berner Tagwacht* నం. 123లో *Ein kräftiger Mahnruf* ('బలమైన హెచ్చరిక') అనే శీర్షికతో ప్రకటింపబడింది. పుట 47.

48 *Preußische Jahrbücher* ('ప్రుసిషె యార్‌బ్యూహెర్' – 'ప్రష్యన్ సాంవత్సరిక పత్రిక') – రాజకీయాలకూ, చరిత్రకూ, సాహిత్యానికీ చెందిన సమస్యలను చర్చించే జర్మన్ యధాస్థితివాద మాసపత్రిక; బెర్లిన్‌లో 1858నుండి 1935దాకా ప్రచురింపబడింది. పుట 48.

49 సోషలిస్టు వ్యతిరేక చట్టం 1878లో జర్మనీలోని బిస్మార్కు ప్రభుత్వంచేత ప్రవేశపెట్టబడినది. కార్మిక, సోషలిస్టు ఉద్యమాన్ని వ్యతిరేకించడం యీ చట్టానికి లక్ష్యం. యీ చట్టం సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థ లన్నిటినీ, సామూహిక కార్మిక సంస్థలన్నిటినీ, కార్మికవర్గ పత్రికావళినీ నిషేధించింది; సోషలిస్టు సాహిత్యం స్వాధీనం చేసుకోబడింది; సోషల్ డెమోక్రట్లు హింసలకూ, ప్రవాసాలకూ గురి ఐనారు. పెరుగుతున్న సామూహిక కార్మికవర్గ ఉద్యమంయొక్క ఒత్తిడి మూలంగా సోషలిస్టు వ్యతిరేక చట్టం 1890లో రద్దుచేయబడింది. పుట 51.

50 లెనిన్ ప్రస్తావిస్తున్నది నాల్గవ దూమలోని బోల్షివిక్ బృందంయొక్క విచారణ, 1915 ఫిబ్రవరి 10 (23)న జరిగినట్టిది. నాల్గవ దూమలోని బోల్షివిక్ ప్రతినిధులైన బదాయెవ్, మురానొవ్, పెత్రోవ్స్కి, సమోయ్‌లొవ్, షాగొవ్ 1914 నవంబర్‌లో దేశద్రోహపు నేరంమీద అరెస్టు చేయబడినారు. వాళ్లకు వ్యతిరేకంగా వుండిన సాక్ష్యమల్లా యేమిటంటే, 'యూరపియన్ యుద్ధంలో విప్లవ సోషల్ డెమోక్రసీ కర్తవ్యాలు' అనే లెనిన్ వ్యాసమూ, 'యుద్ధమూ, రష్యన్ సోషల్ డెమోక్రసీ' అనే ఆర్.యస్.డి.యల్.పి. కేంద్ర కమిటీ ప్రణాళికా అరెస్టు సమయంలో వాళ్ల వశంలో వుండినాయి. వాళ్ల పౌర హక్కులన్నీ రద్దుచేయబడి, వాళ్లు తూర్పు సైబీరియాకు ప్రవాసం పంపబడినారు. పుట 55.

51 "గపోనెడ" – మతగురువు గపోన్‌ను బట్టి వచ్చిన పేరు. మొదటి రష్యన్ విప్లవ ప్రాంగణంలో గపోన్ రహస్య పోలీసుల సూచనలపై పనిచేస్తూ, కార్మికులను విప్లవ పోరాటంనుండి పక్కకు మళ్లించేటందుకు, "రష్యన్ ఫాక్టరీ కార్మికుల సంఘం" నిర్మించినాడు. 1905 జనవరి 9 (22) నాడు అతను జారుకు మహజరు సమర్పించడానికి

కార్మికులను శీతకాల రాజభవనంవద్దకు ఊరేగింపుగా తీసుకపోయినాడు. జారు ఆ ఊరే గింపుమీద సైనికులతో కాల్పులు చేయించినాడు. యీ హత్యాకాండతో వెనుకబడిన కార్మికులకు జారుమీద గల అమాయక విశ్వాసం నశించింది. మొదటి రష్యన్ విప్లవానికి ప్రారంభంగా వుండిన జనవరి 9నాటి ఘటనలు రష్యన్ కార్మికుల రాజకీయ చైతన్యాన్ని మేల్కొల్పినాయి. వాళ్ళు రష్యా అంతటా అసమ్మతి సమ్మెలు చేసినారు.

పుట 57.

52 "ఆర్థికవాద" ధోరణి లేక "ఆర్థికవాదం" – 19వ శతాబ్ది అంతంలోనూ, 20వ శతాబ్ది ప్రారంభంలోనూ రష్యన్ సోషల్ డెమొక్రటిక్ ఉద్యమంలో ఒక అవకాశవాద ధోరణి, అంతర్జాతీయ అవకాశవాదంలో ఒక రకం. యెక్కువ జీతాల కొరకూ, మేలైన పని పరిస్థితుల కొరకూ చేసే ఆర్థిక పోరాటానికి కార్మికవర్గం పరిమితం కావాలని ఆర్థికవాదులు కోరి, రాజకీయ పోరాటాన్ని ఉదారవాద బూర్జువావర్గానికి వదలేయాలని అన్నారు. కార్మికవర్గ పార్టీయొక్క నాయకత్వ పాత్రను వాళ్ళు నిరాకరించినారు. ఆర్థికవాదులు సద్యోజనిత కార్మికవర్గ ఉద్యమాన్ని మతనియమంగా చేసి, విప్లవ సిద్ధాంత ప్రాముఖ్యాన్ని తృణీకరించి, కార్మికవర్గ ఉద్యమంలో సోషలిస్టు చైతన్యాన్ని వృద్ధి చేయడానికి మార్క్సిస్టు పార్టీ అవసరాన్ని నిరాకరించి, తద్వారా బూర్జువా సిద్ధాంతం చొచ్చుకపోవడానికి దారి చేసినారు. ఆర్థికవాదులు సోషల్ డెమొక్రటిక్ ఉద్యమంలో అనైక్యతనూ, ఔత్సాహిక సంఘ నిర్మాణాన్నీ బలపరిచి, కార్మికవర్గ కేంద్రీకృత పార్టీ స్థాపనను వ్యతిరేకించినారు.

పుట 58.

53 'రబోచయ మీస్ల్' ('కార్మికుల ఆలోచన') – రష్యాలో ఆర్థికవాదుల బృందంచేత ప్రచురింపబడిన పత్రిక; 1897 అక్టోబర్‌నుండి 1903 డిసెంబర్‌దాకా వెలువడింది.

పుట 58.

54 'రబోచెయె దేలో' ('కార్మికుల లక్ష్యం') – "విదేశాలలోని రష్యన్ సోషల్ డెమొక్రట్ల సంఘం"యొక్క పత్రిక. అది 1899 ఏప్రిల్‌నుండి 1902 ఫిబ్రవరిదాకా జెనీవాలో ప్రచురింపబడింది. దాని సంపాదకవర్గం విదేశాలలోని ఆర్థికవాదుల కేంద్రంగా వ్యవహరించింది. ఆ పత్రిక మార్క్సిజంను "విమర్శించే స్వేచ్ఛ" కావాలనే బెర్న్‌స్టైన్ నినాదాన్ని బలపరచి, రష్యన్ సోషల్ డెమొక్రట్ల యెత్తుగడలపట్లా, సంస్థాగత కర్తవ్యాలపట్లా అవకాశవాద వైఖరిని అవలంబించింది.

పుట 58.

# పేర్లసూచి

అక్సెల్‌రోడ్, పి. బి. (Axelrod) (1850–1928) – రష్యన్ సోషల్ డెమోక్రట్. ఆర్.యస్.డి.యల్.పి. రెండవ మహాసభ (1903) జరిగిన తర్వాత యితను మెన్షివిక్, తదనంతరం రద్దువాది ఐనాడు. ప్రపంచ యుద్ధకాలంలో (1914–1918) సెంట్రిస్టు మాటల ముసుగు చాటున యితను సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. – 6, 8, 13, 14, 37.

అలెక్సిన్‌స్కియ్, జి. ఎ. (Alexinsky) (జననం 1879) – 1905–1907 విప్లవ కాలంలో సోషల్ డెమోక్రట్, బోల్షెవిక్. విప్లవం ఓడిపోయిన తర్వాత "ఒత్జొవీస్టు." ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో జాతీయ దురహంకారి, జారిజంయొక్క దురాక్రమణ విధానాన్ని బలపరచినాడు. – 44.

ఎంగెల్సు (Engels), ఫ్రెడెరిక్ (1820–1895) – శాస్త్రీయ కమ్యూనిజంయొక్క స్థాపకుల్లో ఒకడు; అంతర్జాతీయ కార్మికవర్గంయొక్క నాయకుడూ, ప్రబోధకుడూ. కార్ల్ మార్క్సుయొక్క మిత్రుడూ, సహచరుడూ. – 16, 17, 82.

కాయ్యో (Kayot), జోసెఫ్ (1863–1944) – ఫ్రెంచి రాజనీతిజ్ఞుడు, రాడికల్ పార్టీ నాయకులలో ఒకడు. 1914–1918 ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధానికి ముందు ఆర్థిక మంత్రి, ప్రధాన మంత్రి, ఆంతరంగిక వ్యవహారాల మంత్రి పదవులను స్వీకరించినాడు. జర్మన్ అనుకూల విధానాన్ని అనుసరించినాడు. – 14.

కొసోవ్‌స్కీ, వి. (Kosovsky) (1870–1941) – రష్యన్ సోషల్ డెమోక్రట్, మెన్షివిక్. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) యితను సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. – 3, 56.

కౌట్స్కీ (Kautsky), కార్ల్ (1854–1938) – జర్మన్ సోషల్ డెమోక్రసీయొక్క, రెండవ ఇంటర్నేషనల్‌యొక్క నాయకులలో ఒకడు. అతను ప్రారంభంలో మార్క్సి

6*

స్టుగా వుండి, తరువాత మార్క్సిజంకు ద్రోహి అయి, అవకాశవాదంయొక్క అత్యంత ప్రమాదకరమైన, హానికరమైన ఒక రకానికి — సెంట్రిజంకు (కౌట్స్కీయిజంకు) — సిద్ధాంతవేత్త అయినాడు. ప్రథమ ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారి. అధిసామ్రాజ్యవాదం అనే ప్రగతివ్యతిరేక సిద్ధాంతానికి కర్త. రష్యాలోని సోషలిస్టు విప్లవాన్నీ, సోవియట్ రాజ్యాన్నీ వ్యతిరేకించినాడు. — 4—13, 15—18, 20—22, 23, 24—25, 26—32, 33—40, 46, 47, 48, 50, 53, 54, 55—59, 65, 71.

క్యూనొవ్ (Cunow), హైన్‌రిఖ్ (1862–1936) — జర్మన్ సోషల్ డెమోక్రట్, చరిత్రకారుడు, సాంఘిక శాస్త్రజ్ఞుడు, జాతి శాస్త్రజ్ఞుడు. మొదట మార్క్సిస్టులతో కలిసినాడు, తర్వాత రివిజనిస్టు, మార్క్సిజాన్ని బూటకంచేసేవాడు. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో (1914–1918) సోషల్ సామ్రాజ్యవాదంయొక్క సిద్ధాంతవేత్త. — 8—10, 12, 18, 32, 58.

క్లాసెవిట్జ్ (Clausewitz) కార్ల్ (1780–1831) — ప్రష్యన్ జనరల్, మహా ప్రముఖ యుద్ధతంత్ర సిద్ధాంతకారుడు, నెపోలియనిక్, తదితర యుద్ధాల చరిత్ర మీద పలు గ్రంథాలు రాసినాడు. — 15, 16.

గర్దేనిన్, వై. — చూ: చెర్నోవ్, వి. యం.

గరిబాల్డీ (Garibaldi), జూసెపె (1807–1882) — ఇటలీ జాతీయ వీరుడూ, ఇటాలియన్ విప్లవ ప్రజాతంత్రవాదుల ప్రముఖ నాయకుడూ, ప్రసిద్ధి చెందిన సేనాధిపతీ. 1848–1867లలో పరదేశ జోక్యానికి వ్యతిరేకంగానూ, ఇటలీ ఏకీకరణ కొరకూ, ఫ్యూడల్ నిరంకుశ వ్యవస్థకూ, మత ప్రగతివ్యతిరేకత్వానికీ వ్యతిరేకంగానూ పోరాటానికి నాయకత్వం వహించినాడు. — 18.

గుచ్‌కోవ్, ఎ. ఐ. (Guchkov) (1862–1936) — రష్యన్ పెట్టుబడిదారుడు, అక్టోబరిస్టు పార్టీ ఆర్గనైజరూ, నాయకుడూ. — 18.

గెడ్ (Guesde), జూల్ (బాసిల్, మత్యే) (1845–1922) — ఫ్రాన్సు దేశపు సోషలిస్టు ఉద్యమంయొక్కా, రెండవ ఇంటర్నేషనల్‌యొక్కా స్థాపకుల్లోనూ నాయకుల్లోనూ ఒకడు. ఫ్రాన్సులో మార్క్సిస్టు భావాలను ప్రచారం చేయడానికి గానూ, సోషలిస్టు ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికి గానూ, చాలా కృషి చేసినాడు. కానీ,

దక్షిణపక్ష సోషలిస్టుల విధానాన్ని ఖండిస్తూ యితను ఒంటెత్తువాద పొరపాట్లకు దిగజారినాడు. ప్రథమ ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధం (1914–1918) ప్రారంభమైన తర్వాత సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించి, ఫ్రెంచి బూర్జువా ప్రభుత్వంలో చేరినాడు. – 4, 5, 35, 37, 38, 50, 64, 65.

గోర్టర్ (Gorter), హెర్మన్ (1864–1927) – డచ్ వామపక్ష సోషల్ డెమోక్రట్, వ్యాసరచయిత. ప్రథమ ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) అంతర్జాతీయవాది; త్సిమ్మెర్‌వాల్డ్ వామపక్ష బృందానికి అనుకూలంగా వుండినాడు. – 45.

గ్యోతే (Goethe), యోహన్ వొల్ఫ్‌గాంగ్ (1749–1832) – గొప్ప జర్మన్ కవీ, ఆలోచనాశీలీ. – 29, 63.

గ్రిమ్ (Grimm), రోబెర్ట్ (1881–1958) – స్విస్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాయకుల్లో ఒకడు; ప్రథమ ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సెంట్రిస్టు; త్సిమ్మెర్‌వాల్డ్, కీంతాల్ కాన్ఫరెన్సులలో పాల్గొనినాడు, అంతర్జాతీయ సోషలిస్టు కమిటీకి అధ్యక్షుడు. —45.

గ్రెయ్‌లిహ్ (Greulich), హెర్మన్ (1842–1925) – స్విస్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపకులలో ఒకడు, ఆ పార్టీలోని దక్షిణ పక్షానికి నాయకుడు. ప్రథమ ప్రపంచ యుద్ధ కాలంలో యితను సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. – 45.

చెర్నోవ్, వి. యమ్. (Chernov) (గర్దేనిన్, వై.) (1876–1952) – సోషలిస్టు రివల్యూషనరీ పార్టీ నాయకులలో, సిద్ధాంతకారులలో ఒకడు. మార్క్సిజానికి వ్యతిరేకంగా వ్యాసాలు రాసినాడు. – 17, 18.

జెల్యాబొవ్, ఎ. ఐ. (Zhelyabov) (1850–1881) – ప్రసిద్ధి చెందిన రష్యన్ విప్లవకారుడు; "ప్రజా స్వేచ్ఛ" పార్టీకి స్థాపకుడూ, నాయకుడూ. నరోదిజం అనే ఉద్యమ అనుయాయులలో యితను మొదటివాడు. జారిజంమీద రాజకీయ పోరాటం అవసరాన్ని గ్రహించినాడు. యితని నాయకత్వం కింద జారు రెండవ అలెక్సాంద్ర్‌మీద పలు హత్యాప్రయత్నాలు చేయబడినాయి. 1881 మార్చి 1న జారును హత్యచేసి నందుకు జెల్యాబొవ్‌ను ఉరితీసినారు. – 18.

డెలెసి (Delaisi) ఫ్రాన్సిస్ (జననం 1873) – ఫ్రెంచి పెటీబూర్జువా ఆర్థికవేత్త, సిండికలిస్టు, శాంతివాది. – 7.

డేవిడ్ (David), ఎడువార్డ్ (1863–1930) – జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ దక్షిణ పక్ష నాయకుల్లో ఒకడు; రివిజనిస్టు. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారి. – 5, 38, 52.

గ్ఫెన్ (Giffen), రోబెర్ట్ (1837–1910) – ఇంగ్లీషు బూర్జువా అర్థశాస్త్రజ్ఞుడూ, గణాంకశాస్త్రవేత్తా; పెట్టుబడిదారీ వ్యవస్థను స్తుతించేవాడు. – 15.

డ్యూమా (Dumas) షార్ల్ (జననం 1883) – ఫ్రెంచి సోషలిస్టు, పత్రికారచయితా, వ్యాసరచయితా. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. – 5.

త్రూల్‌స్త్ర (Troelstra), పీటర్ (1860–1930) – డచ్ కార్మికోద్యమ కార్యకర్త, దక్షిణపక్ష సోషలిస్టు. డచ్ సోషల్ డెమొక్రటిక్ కార్మిక పార్టీ స్థాపకుల్లో (1894), నాయకుల్లో ఒకడు; అవకాశవాది. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) జర్మన్ అనుకూల దృష్టి గల సోషల్ జాతీయ దురహంకారి. – 45.

నికొలస్ II (రొమానొవ్) (Nicholas II—Romanov) (1868–1918) – రష్యా చివరి చక్రవర్తి (1894–1917). – 16, 31.

నెపోలియన్ III (బోనపార్ట్, లూయీ) (Napoleon) (1808–1873) – 1852–1870లలో ఫ్రెంచి చక్రవర్తి. – 17.

పన్నెకుక్ (Panneckoek), అన్‌తోన్ (1873–1960) – డచ్ సోషల్ డెమొక్రట్. 1907వ సంవత్సరంలో వామపక్ష సోషల్ డెమొక్రసీ కేంద్ర పత్రిక అయిన *De Tribune* ('దీ ట్రీబ్యూన్') స్థాపకుల్లో ఒకడు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) అంతర్జాతీయవాది. – 9, 45.

పైష్ (Paish), జార్జ్ (1867–1957) – ఇంగ్లీషు బూర్జువా అర్థశాస్త్రజ్ఞుడు, శాంతివాది. ప్రపంచ అర్థశాస్త్రంమీదా, రాజకీయాలమీదా కొన్ని వ్యాసాలు రాసినాడు.– 15, 24.

పొత్రేసొవ్, ఎ. యన్. (Potresov) (స్తరొవేర్) (1869–1934) – మెన్షివిక్ నాయకులలో ఒకడు. ప్రగతి వ్యతిరేక కాలంలో (1907–1910) రద్దువాది. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినవాడు. – 15, 56.

ప్లెహానొవ్, జి. వి. (Plekhanov) (1856–1918) – రష్యన్ కార్మికోద్యమంలోనూ, అంతర్జాతీయ కార్మికోద్యమంలోనూ ప్రముఖ వ్యక్తి. రష్యాలో మార్క్సిజంకు మొదటి ప్రచారకుడు. రష్యాలో "శ్రమ విమోచన" అనే మొదటి మార్క్సిస్టు బృందానికి స్థాపకుడు (1883). 1903లో ఆర్.యస్.డి.యల్.పి. రెండవ మహాసభ జరిగిన తర్వాత యితను మెన్షివిక్ ఐనాడు. 1914–1918 ప్రథమ ప్రపంచ యుద్ధ కాలంలో యితను సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. 1917 ఫిబ్రవరి బూర్జువా ప్రజాతంత్ర విప్లవం తర్వాత రష్యాకు తిరిగివచ్చినాడు. అక్టోబర్ సోషలిస్టు విప్లవంపట్ల వ్యతిరేక వైఖరి అవలంబించినాడు. కానీ సోవియట్ అధికారాన్ని క్రియాత్మకంగా వ్యతిరేకించలేదు. – 4–6, 7, 10, 12, 13, 14–16, 17, 18, 32, 35, 37, 38, 44, 46, 47, 50, 58, 71.

ఫోయెర్‌బాఖ్ (Feuerbach), లుడ్విగ్ (1804–1872) – ప్రసిద్ధ జర్మన్ భౌతిక తత్వశాస్త్రజ్ఞుడూ, నాస్తికుడూ; మార్క్సిజం పూర్వికులలో ఒకడు. – 29.

బిస్సొలాతి (Bissolati), లియోనిడ (1857–1920) – ఇటాలియన్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకడు, దాని సంస్కరణవాద దక్షిణపక్ష నాయకుడు. 1912లో పార్టీనుండి బహిష్కరింపబడి, సోషల్ సంస్కరణవాద పార్టీని స్థాపించినాడు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) యితను సోషల్ జాతీయ దురహంకారవాది. ఇటలీ ఆంటాంట్ తరఫున యుద్ధంలో పాల్గొనాలని యితను భావించినాడు. – 45.

బెర్న్‌స్టైన్ (Bernstein), ఎడువార్డ్ (1850–1932) – జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీయొక్క, రెండవ ఇంటర్నేషనల్‌యొక్క అతివాద అవకాశవాద పక్ష నాయకుడు; రివిజనిజంకూ, సంస్కరణవాదానికీ సిద్ధాంతకర్త. – 59, 66, 73.

బెల్గెర్ (Belger), ఎర్విన్ (1875 – మరణం 1919కు 1922కు మధ్య) – జర్మన్ బూర్జువా రాజకీయ కార్యకర్తా, వ్యాసరచయితా, రాజరికవాదీ, జాతీయ దురహంకారవాదీ; జర్మన్ సామ్రాజ్యవాదాన్ని స్తుతించేవాడు. – 42.

బ్రాంటింగ్ (Branting), కార్ల్ హ్యాల్మార్ (1860 – 1925) – స్వీడిష్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు, అవకాశవాది. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారవాది. 1917లో ఏడెన్ మిత్రశమ ప్రభుత్వంలో చేరినాడు. – 45.

బ్రేల్స్‌ఫర్డ్ (Brailsford), హెన్రీ నోయెల్ (జననం 1873) – బ్రిటిష్ బూర్జువా వ్యాసరచయిత, శాంతివాది. – 14.

మార్క్స్ (Marx), కార్ల్ (1818–1883) – శాస్త్రీయ కమ్యూనిజం స్థాపకుడు, మహా యోచనాశీలి, అంతర్జాతీయ కార్మికవర్గ నాయకుడూ, ఉపదేశకుడూ. – 6, 16, 17, 19, 30, 34, 75, 82, 84.

మార్తోవ్, ఎల్. (త్సేదెర్‌బామ్, వై.ఓ.) (Martov-Tsederbaum) (1873–1923)– మెన్షివిక్ నాయకుల్లో ఒకడు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సెంట్రిస్టు స్థావరం స్వీకరించినాడు. 1917 సంవత్సరంలో మెనివిక్ అంతర్జాతీయవాదుల బృందానికి నాయకత్వం వహించినాడు. అక్టోబర్ సోషలిస్టు విప్లవం తర్వాత యితను సోవియట్ అధికారాన్ని వ్యతిరేకించినాడు. – 37, 40.

మిలెరాన్ (Millerand), అలెగ్జాండ్రె ఎటియేన్ (1859–1943) – ఫ్రెంచి రాజకీయవాది. క్రితం శతాబ్ది పదవ దశకంలో సోషలిస్టుగా వుండినాడు. 1899 సంవత్సరంలో సోషలిజానికి ద్రోహం చేసి వాల్‌డెక్ రుస్సో ఫ్రెంచి బూర్జువావర్గ ప్రభుత్వంలో చేరినాడు. పారిస్ కమ్యూన్ హంతకుడైన జనరల్ గాలిఫేతో సహకరించినాడు. 1904లో సోషలిస్టు పార్టీనుండి బహిష్కరింపబడిన తరువాత, బ్రియాన్ వివియనిలతో కలిసి "స్వతంత్ర సోషలిస్టుల" బృందం స్థాపించినాడు. 1909–1910, 1912–1913, 1914–1915లలో వివిధ మంత్రి పదవులు స్వీకరించినాడు. 1920–1924లలో ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు. – 18, 65.

మురానొవ్, ఎమ్. కె. (Muranov) (1873–1959) – రష్యన్ సోషల్ డెమోక్రట్, బోల్షెవిక్. నాల్గవ స్టేట్ దూమకు ప్రతినిధి. సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలు చేసినందుకు యితర బోల్షెవిక్ ప్రతినిధులతో సహా 1914 నవంబరులో అరెస్టు చేయబడి సైబీరియాకు ప్రవాసానికి పంపబడినాడు. – 55, 72.

మేరింగ్ (Mehring), ఫ్రాన్జ్ (1846–1919) – జర్మనీ కార్మికోద్యమంలో ప్రముఖ వ్యక్తి, జర్మన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ వామపక్షానికి ఒక అగ్ర నాయకుడూ, సిద్ధాంతవేత్తా. విప్లవ "స్పార్టకస్ బృందం" నాయకుల్లో ఒకడు, జర్మన్ కమ్యూనిస్టు పార్టీ స్థాపనలో ప్రముఖ పాత్ర వహించినాడు. – 7, 31, 36, 62.

మొనిటర్ (Monitor) – 1915 ఏప్రిల్‌లో *Preußische Jahrbücher* ['ప్రష్యన్ సాంవత్సరిక పత్రిక'] అనే యథాస్థితివాద పత్రికలో ఒక వ్యాసం ప్రకటించిన ఒక

అవకాశవాద జర్మన్ సోషల్ డెమో(క్రట్‌యొక్క కలం పేరు. యీ రచయిత సోషల్ డెమో(క్రసీయొక్క సెం(ట్రిస్టు స్వభావాన్ని బాహాటంగా పొగడి, దాన్ని నిలుపుకోవాలని సూచించినాడు. ఆ స్వభావం బూర్జువావర్గంతో చేసే వర్గ సహకార విధానాన్ని "వామపక్ష" నుడికారాల చాటున మరుగుపరచడానికి అవకాశవాదులకు వీలు కలిగించింది; యిది అవకాశవాదులకూ, బూర్జువావర్గానికీ లాభం కలిగించింది. – 48.

రాడెక్, కె. బి. (Radek) (1885–1939) – గెలీషియా, పోలండు, జర్మనీల సోషల్ డెమో(క్రటిక్ ఉద్యమంలో యితను చురుకుగా పాల్గొన్నాడు. (ప్రపంచ సా(మ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) యితను అంతర్జాతీయవాద స్థావరం స్వీకరించినాడు. జాతుల స్వయంనిర్ణయ హక్కు సమస్యమీద యితనికి తప్పు అభి(ప్రాయాలు వుండినాయి. 1917లో యితను బోల్షెవిక్ పార్టీలో చేరినాడు. 1923నుండి యితను (ట్రాట్స్కీయిస్టు (ప్రతిపక్షంలో చురుకైన సభ్యుడు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు గాను యితను పార్టీనుండి బహిష్కరింపబడినాడు. – 9.

రీట్జ్లెర్ (Riezler), కుర్ట్ (ర్యుడోర్ఫెర్) (Ruedorfer) (1882–1955) – జర్మన్ దౌత్యనిపుణుడూ, తత్వశా(స్త్రజ్ఞుడూ, వ్యాసరచయితా; జర్మన్ సా(మ్రాజ్యవాదపు బూర్జువా ఉదారవాద రాజరికవాద పక్షానికి (ప్రతినిధి. (ప్రపంచ రాజకీయాల మీద కొన్ని వ్యాసాలు రాసినాడు. – 42, 66.

రోప్షిన్, వి. చూ: సావిన్‌కొవ్, బి. వి.

రోబెస్‌ప్యేర్ (Robespierre), మాక్సిమీలియన్ మారీ ఇసిడోర్ (1758–1794) – 18 శతాబ్ది అంతపు (ఫ్రెంచి బూర్జువా మహా విప్లవంయొక్క నాయకులలో ఒకడు; జాకొబిన్ల నాయకుడూ, 1793–1794 విప్లవ (ప్రభుత్వ నాయకుడూ. – 18.

ర్యుడోర్ఫెర్ చూ: రీట్జ్లెర్, కుర్ట్.

లాయిడ్ జార్జ్ (Lloyd George), డేవిడ్ (1863–1945) – (బ్రిటిష్ రాజనీతిజ్ఞుడు, లిబరల్ పార్టీ నాయకుడు. 1916–1922లలో యితను (గేట్ (బ్రిటన్ (ప్రధానమం(త్రి. – 15, 24.

లాసాల్ (Lassalle), ఫెర్డినాండ్ (1825–1864) – జర్మన్ సోషలిస్టు, "అఖిల జర్మన్ కార్మిక సంఘం"యొక్క స్థాపకుడు. అనేక ముఖ్య రాజకీయ సమస్యల్లో యితను అనుసరించిన అవకాశవాద పంథాను మార్క్సు, ఎంగెల్సులు తీవ్రంగా విమర్శించినారు. – 29.

లీబ్‌క్నెఖ్ట్ (Liebknecht), కార్ల్ (1871–1919) – జర్మన్, అంతర్జాతీయ కార్మిక వర్గ ఉద్యమాలలో ప్రముఖ వ్యక్తి. 1914–1918 ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో యితను విప్లవాత్మక అంతర్జాతీయ స్థావరం స్వీకరించినాడు. విప్లవ "స్పార్టాకస్ లీగు" ఆర్గనైజర్లలో, నాయకులలో ఒకడు. జర్మన్ కమ్యూనిస్టు పార్టీ స్థాపకులలో, 1919 జనవరిలో జరిగిన బెర్లిన్ కార్మికుల తిరుగుబాటు నాయకులలో ఒకడు. ఆ తిరుగుబాటు నలిపివేయబడిన తర్వాత యితను విప్లవ ప్రతిఘాతుల చేత పాశవికంగా హత్య చేయబడినాడు. – 52, 71.

లుక్సెంబుర్గ్ (Luxemburg), రోజా (1871–1919) – జర్మన్, పోలిష్, అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమాలలో ప్రముఖ వ్యక్తి, రెండవ ఇంటర్నేషనల్‌లో వామపక్ష నాయకులలో ఒకరై; జర్మన్ కమ్యూనిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరు. 1919 జనవరిలో విప్లవ ప్రతిఘాతులచేత హత్య చేయబడింది. – 7, 31, 36, 62.

లూకస్, సి. పి. (Lucas) (1853–1931) – బ్రిటిష్ వలసవాద ఉద్యోగీ, చరిత్రకారుడూ. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని స్తుతించేవాడు. బ్రిటిష్ వలస సామ్రాజ్య చరిత్రమీద కొన్ని గ్రంధాలు రాసినాడు. – 42.

లెగీన్ (Legien), కార్ల్ (1861–1920) – జర్మన్ దక్షిణపక్ష సోషల్ డెమోక్రట్, జర్మన్ ట్రేడ్‌యూనియన్ల నాయకుల్లో ఒకడు, రివిజనిస్టు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారవాది. – 39, 47, 50, 51, 53, 54, 56.

లెనిన్, వి. ఐ. (Lenin) (1870–1924). – 11, 33, 59, 66, 69, 71, 72.

లెన్ష్ (Lensch), పౌల్ (1873–1926) – జర్మన్ సోషల్ డెమోక్రట్. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారవాది. – 10, 18, 38.

వల్యాన్ (Vaillant), ఎడువార్డ్ మారీ (1840–1915) – ఫ్రెంచి సోషలిస్టు, రెండవ ఇంటర్నేషనల్ నాయకులలో ఒకడు. 1905లో ఫ్రెంచి సోషలిస్టు పార్టీ ఫ్రెంచి సంస్కరణవాద సోషలిస్టు పార్టీతో లీనమైన తరువాత యితను ముఖ్యమైన సమస్యలమీద అవకాశవాద స్థావరం స్వీకరించినాడు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధ కాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. – 35, 37, 38 ,45.

వాండెర్‌వెల్డె (Vandervelde), ఏమిల్ (1866–1938) – బెల్జియన్ లేబర్ పార్టీ నాయకుడు, రెండవ ఇంటర్నేషనల్‌యొక్క అంతర్జాతీయ సోషలిస్టు బ్యూరో అధ్యక్షుడు, అవకాశవాది. ప్రథమ ప్రపంచ యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారవాది; బూర్జువా ప్రభుత్వంలో సభ్యుడు, వివిధ మంత్రి పదవులు స్వీకరించినాడు. – 7, 46, 47, 55.

విల్‌హెల్మ్ II (Wilhelm), (హోహెన్‌జోల్లర్న్) (Hohenzollern) (1859–1941)– జర్మన్ చక్రవర్తి, ప్రష్యా రాజు (1888–1918). – 16.

షుల్జె (Schultze), ఎర్నెస్ట్ (1874–1943) – జర్మన్ అర్థశాస్త్రజ్ఞుడు, జర్మన్ సామ్రాజ్యవాద స్తోత్ర పాఠకుడు. – 26.

షైడెమన్ (Scheidemann), ఫిలిప్ (1865–1939) – జర్మన్ సోషల్ డెమోక్రసీలోని తీవ్ర దక్షిణపక్ష అవకాశవాద పక్ష నాయకులలో ఒకడు. 1911నుండి యితను జర్మనీ సోషల్ డెమోక్రటిక్ పార్టీ నాయకులలో ఒకడు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారవాది. – 39, 47, 55, 56, 57.

స్త్రోబెల్ (Ströbel), హైన్రిఖ్ (1869–1945) – జర్మన్ సోషల్ డెమోక్రట్. ప్రథమ ప్రపంచ యుద్ధం ప్రారంభంలో సామ్రాజ్యవాద యుద్ధాన్ని ఖండించినాడు, "ఇంటర్నేషనల్" అనే బృందానికి అంటిపెట్టుకొన్నాడు. దానిలో కౌట్స్కీయిజంవైపు మొగ్గుతున్న ధోరణికి ప్రాతినిధ్యం వహించినాడు. 1916లో కౌట్స్కీయిజం స్థావరాన్ని పూర్తిగా స్వీకరించినాడు. 1917లో జర్మన్ ఇండిపెండెంటు సోషల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపించడానికి చురుకుగా కృషి చేసినాడు. – 48.

సలాంద్రా (Salandra) అంటోనియో (1853–1931) ఇటాలియన్ రాజనీతిజ్ఞుడు. ఇటాలియన్ పారిశ్రామిక గుత్తసంస్థల, బడా భూస్వాముల "ఉదారవాద బ్లాకు"లోని తీవ్ర దక్షిణపక్ష నాయకులలో ఒకడు. 1914నుండి 1916వరకు ఇటలీ ప్రధాన

మంత్రి. ఆంటాంట్ తరఫున ఇటలీ ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధంలో ప్రవేశించాలని ప్రోత్సహించినాడు. – 18.

సార్టోరియుస్ ఫన్ వాల్టెర్స్‌హౌసెన్ (Sartorius von Waltershausen), ఔగుస్ట్ (జననం 1852) – జర్మన్ బూర్జువా అర్థశాస్త్రజ్ఞుడు, జర్మన్ సామ్రాజ్యవాద స్తోత్ర పాఠకుడు. ప్రపంచ అర్థశాస్త్రంమీదా, రాజకీయాలమీదా కొన్ని పుస్తకాలు రాసినాడు. – 42, 66.

సావిన్‌కొవ్, బి. వి. (Savinkov) (1879–1925) – సోషలిస్టు రివల్యూషనరీ పార్టీలో ప్రముఖ వ్యక్తి. తదనంతరం సోవియట్ ప్రజలకు వ్యతిరేకంగా జరిగిన విప్లవ ప్రతీఘాత పోరాటానికి ఆర్గనైజరు. – 18.

సెంబా (Sembat), మార్సెల్ (1862–1922) – ఫ్రెంచి సోషలిస్టు పార్టీ నాయకులలో ఒకడు. ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో (1914–1918) సోషల్ జాతీయ దురహంకారవాది. 1914 ఆగస్టునుండి 1917 సెప్టెంబర్‌దాకా సామ్రాజ్యవాద "జాతీయ రక్షణ ప్రభుత్వం"లో పబ్లిక్ వర్క్సు మంత్రిగా చేరినాడు. – 46, 47, 55.

స్త్రూవె, పి. బి. (Struve) (1870–1944) – రష్యన్ బూర్జువా ఆర్థికవేత్తా, పత్రికారచయితా, కాన్‌స్టిట్యూషనల్ డెమోక్రటిక్ పార్టీ నాయకులలో ఒకడూ. 1890లలో "చట్టబద్ధ మార్క్సిజం"కు ప్రముఖ ప్రతినిధి. కార్ల్ మార్క్సు ఆర్థిక, తాత్విక సిద్ధాంతానికి "సవరణలు," "విమర్శలు" రాసి, మార్క్సిజాన్నీ, కార్మికోద్యమాన్నీ బూర్జువావర్గానికి అనుకూలంగా చేసేటట్లు ప్రయత్నించినాడు. – 9, 19, 62.

స్యూడెకుమ్ (Südekum), ఆల్బర్ట్ (1871–1944) – జర్మన్ సోషల్ డెమోక్రసీ యొక్క అవకాశవాద నాయకులలో ఒకడు, రివిజనిస్టు. 1914–1918 ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో సోషల్ సామ్రాజ్యవాది. – 11, 31, 35, 46, 47, 55, 57, 59.

హార్మ్స్ (Harms), బెర్న్‌హార్డ్ (1876–1939) – జర్మన్ అర్థశాస్త్రజ్ఞుడు, కథేడెర్ సోషలిజం ప్రతినిధి, జర్మన్ సామ్రాజ్యవాద స్తోత్ర పాఠకుడు. – 24.

హాసే (Haase), హ్యూగో (1863–1919) – జర్మన్ సోషల్ డెమోక్రసీ నాయకులలో ఒకడు, సెంట్రిస్టు. – 46, 47, 59.

హెండర్సన్ (Henderson), ఆర్థర్ (1863–1935) – ఇంగ్లీషు రాజకీయవాది, లేబర్ పార్టీయొక్క దక్షిణపక్ష నాయకులలోనూ, ట్రేడ్‌యూనియన్ సమితియొక్క నాయకులలోనూ ఒకడు, సోషల్ జాతీయ దురహంకారవాది. 1915నుండి 1931 దాకా కొన్ని సార్లు బ్రిటిష్ ప్రభుత్వ సభ్యుడు. – 55.

హేగెల్ (Hegel), గెయోర్గ్ విల్‌హెల్మ్ ఫ్రీడ్రిఖ్ (1770–1831) – జర్మన్ తత్వవేత్తలలోకెల్ల గొప్పవాడు, వస్తుగత భావవాది. పరస్పరవాద భౌతికవాదానికి సిద్ధాంత మూలంగా ఉపకరించిన పరస్పరవాదాన్ని ప్రగాఢంగా సర్వతోముఖంగా అభివృద్ధి చేసినవాడు. కానీ, హేగెల్ పరస్పరవాదం భావవాదాత్మకమైనది. – 14, 16.

హేనిష్ (Haenisch), కాన్రాడ్ (1876–1925) – జర్మన్ సోషల్ డెమోక్రట్. 1914–1918 ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో యితను సోషల్ జాతీయ దురహంకార స్థావరం స్వీకరించినాడు. – 38.

హైండ్‌మన్ (Hyndman), హెన్రీ మయర్స్ (1842–1921) – ఇంగ్లీషు సోషలిస్టు, సంస్కరణవాది. 1900–1910లలో అంతర్జాతీయ సోషలిస్టు బ్యూరో సభ్యుడు. బ్రిటిష్ సోషలిస్టు పార్టీ నాయకులలో ఒకడు. సోల్ఫోర్డ్‌లో జరిగిన పార్టీ కాన్ఫరెన్సులో సామ్రాజ్యవాద యుద్ధంపట్ల సోషల్ జాతీయ దురహంకారపు వైఖరి అవలంబించినందుకు యితను విమర్శించబడిన తరువాత 1916లో పార్టీని వదలిపెట్టినాడు. – 4, 5, 7, 13, 35, 37, 38, 67.

హైనె (Heine), వోల్ఫ్‌గంగ్ (1861–1944) – జర్మన్ రాజకీయవాది, దక్షిణపక్ష సోషల్ డెమోక్రట్. – 38.

హోగ్లుండ్, కె. జెథ్. (Höglund) (1884–1956) – స్వీడెన్‌లో సోషల్ డెమోక్రట్లలోనూ, సోషలిస్టు యువజనోద్యమంలోనూ వామపక్షానికి నాయకుడు. 1914–1918 ప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధకాలంలో యితను అంతర్జాతీయవాద స్థావరం స్వీకరించినాడు. 1917–1924లలో స్వీడెన్ కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకడు. 1924లో అవకాశవాదానికి గాను యితను కమ్యూనిస్టు పార్టీనుండి బహిష్కరింపబడినాడు. – 45.

పాఠకులకు మనవి

యీ పుస్తకం అనువాదాన్ని గూర్చి, కూర్పును గూర్చి మీ అభిప్రాయాలను "ప్రగతి" ప్రచురణాలయానికి దయచేసి తెలుపండి. మీ అభిప్రాయాలను యీ కింది చిరునామాకు పంపండి:


Progress Publishers
21, Zubovsky Boulevard,
Moscow, USSR.

మా ప్రచురణలు దొరికే చోట్లు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్
విజయవాడ – 2.

విశాలాంధ్ర బుక్‌హౌస్
సుల్తాన్ బజార్
హైదరాబాద్.

В. И. ЛЕНИН

# КРАХ II ИНТЕРНАЦИОНАЛА

*на языке телугу*